Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 04 | సంచిక : 51 | ఆదివారం | ఆగస్టు 30, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 04 | Issue No : 51 | Sunday | 30 AUGUST 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## గత పాలనలో బలవంతపు మత మార్పిడులు

ప్రజాభూమి ప్రతినిధి,అరకు: మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్యం కోసం కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా వైద్యం వారి దగ్గరకు రావాలన్న దే ప్రజా ప్రభుత్వం సంకల్పం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికీ నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను రూపోందించేలా చేపట్టిన సంజీవని తో ప్రతీ ఒక్కరి ఆరోగ్యాన్ని సంరక్షిస్తామని సీఎం వివరించారు.



### జే బ్రాండ్ల మద్యంతో ఆరోగ్యం నాశనం చేశారు

- సంజీవని ప్రాజెక్టు తదుపరి స్థాయి ఆరోగ్య విప్లవం
- మారుమూల ప్రాంతాల్లోనూ చెంతకే వైద్యం
- రూ.250 కోట్లతో గిరిజన ఆరోగ్య మిషన్
- ఆదివాసీల అభివృద్ధికి ఐదు సూత్రాలు అమలు
- గ్రూప్-1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారు
- ఏకగ్రీవాలపై అధికారంలో ఒక మాట...ఇప్పుడొక మాట
- 31న వెలిగొండకు కృష్ణాజలాలు...సెప్టెంబర్ 2న అనకాపల్లికి గోదావరి జలాలు
- అరకు నియోజకర్గం గన్నెలలో సంజీవని కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

ఈ ప్రాజెక్టును త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అరకు లోయ నియోజకవర్గం గన్నెలిలో సంజీవని ప్రాజెక్టు అమలు తీరును ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద ముఖ్యమంత్రి ప్రసంగించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని, అదే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాలకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీషన్ మిషన్ తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు

- మిగతా 2లో..



## దేశ క్రీడాకారులకు ప్రధాని మోడి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా . దేశ క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోడి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారుల అంకితభావం, పట్టుదలను ప్రశంసిస్తూ.. యువతను ప్రేరేపించడంలో క్రీడల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు.

- మిగతా 2లో..



## ఖర్గేకు న్యాయం చేయాలి

రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్ష్‌డు మల్లికార్జున్‌ఖర్గేకు న్యాయం చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష? నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో చేపట్టిన 'శుద్ధి' కార్యక్రమం'పై ఎస్‌సి/ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. న్యూఢిల్లీలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ చర్యను 'నేరం'గా ఆయన అభివర్ణించారు.

- మిగతా 2లో..



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

### తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

- మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమ్తంగా ఉండాలని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు

2 - పేజీలో..

## బొప్పరాజు తీరు అనుమానం కలిగిస్తోంది

- మంత్రి అనగాని
- ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు తీరుపై మంత్రి అనగాని ఆగ్రహం
- ఉద్యోగుల ముసుగులో బొప్పరాజు రాజకీయ అజెండాతో పనిచేస్తున్నారని ఆరోపణ
- వైసీపీ బకాయిలను కూటమి ప్రభుత్వంపై నెట్టేలా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం




వివరాలు 2లో..

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

- గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి
- తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి
- అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం
- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం

2 లో..



## పల్లె ఉమా వర్ధంతికి టీడీపీ కుటుంబ సభ్యులు హాజరుకావాలి

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం:

టీడీపీ కుటుంబ సభ్యులందరూ ఆగస్టు 30న నిర్వహించనున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఘన నివాళులు అర్పించాలని టీడీపీ నాయకులు కోరారు. అనంతపురం సమీపంలోని రాప్తాడు వద్ద ఉన్న పల్లె క్షేత్రంలో పల్లె ఉమా ఘాట్ వద్ద ఆదివారం ఉదయం 10 గంటలకు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు నియోజకవర్గంలోని టీడీపీ మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. టీడీపీతో పాటు బీజేపీ, జనసేన



కుటుంబ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు సైతం కార్యక్రమానికి తప్పక హాజరై పల్లె ఉమా గారికి నివాళులు అర్పించాలని కోరారు.

## అమృతమూర్తికి 8వ వర్ధంతి



కీ॥శే॥ శ్రీమతి పల్లె ఉమ గారు

మా ఇంటి దీపమై మాకు వెలుగై కడవరకు మా వెన్ను తట్టి మాకు మార్గదర్శకురాలిగా అన్ని వేళలా మమతాను రాగాలతో మా జీవితాలలో వెలుగునింపి, మా కోసం, శ్రీ బాలాజీ విద్యాసంస్థల అభ్యున్నతి కోసం మరియు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషిచేసి, మా నుండి భౌతికంగా కానరాని తీరాలకు చేరుకున్న నీ మరణము తీరనిలోటు, ఎన్ని జన్మలెత్తిన నీ ఋణం తీర్చుకోలేము.

మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

నోట్ : ఈ వర్ధంతి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

భర్త : డా॥ పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి వర్యులు
కుమారుడు : డా॥ పల్లె క్రిష్ణకిషోర్, Chairman, SBES
కోడలు : పల్లె సింధూర, M.L.A., Puttaparthi
మనుమడు : వియాన్ మనుమరాలు : వన్ష్య



## అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ

కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పీవీ సింధు, గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి వారి అకాడమీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించామన్న రవీంద్ర రాష్ట్రంలో 6 ప్రత్యేక అకాడమీలు ప్రారంభించామని వెల్లడిప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రిఆంధ్రప్రదేశ్‌ను క్రీడారంగంలో ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది.

- మిగతా 2లో..

## వారిది నరకడం మాది నాటడం

### భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత

- ప్రకృతి, ఆధ్యాత్మికతల అద్భుత సమ్మేళనం "అశ్వత్థ నారాయణ వివాహం"
- అరణ్యారామంలో రావి-వేప మొక్కలు నాటిన నాగబాబు దంపతులు
- ప్రకృతి సంరక్షణలో భారత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలి
- రావి, వేప మొక్కలు నాటిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు

ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి : హరిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపునకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేయాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరిలోని అరణ్యారామం నందవనంలో సాంప్రదాయ రావి-వేప మొక్కల నాటే కార్యక్రమంలో నాగబాబు , సతీమణి పద్మజ కలిసి పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగబాబు దంపతులు రావి-వేప మొక్కలను నాటారు.



# సంపాదకీయం

## నేపాల్‌లో సవాల్‌గా సహాయక చర్యలు !

నేపాల్‌ను అతలాకుతలం చేసిన భారీ ఆకస్మిక వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఇప్పుడా చిన్న దేశం కోలుకోవడానికి సవత్సరాలు పట్టవచ్చు. ఊళ్లకు ఊళ్లు ధ్వంసం కావడంతో మళ్లీ పునర్నిర్మాణం అతిపెద్ద సమస్యగా మారింది. కేవలం టూరిజం ప్రధాన వనరుగా ఉన్న నేపాల్ ఆర్థికంగా పెద్దగా బలపడడ్ దేశం కాదు. మౌళిక వసతులు అంతంత మాత్రమే. ఈ క్రమంలో తొలుతు బురద తొలగింపు, గల్లంతయిన వారి గుర్తింపు ప్రధాన సమస్యగా మారింది. వరదల కారణంగా మృతుల సంఖ్య 600 దాటగా, మరో 2,500 మందికి పైగా ఆచూకీ లేకుండా పోయారు. దీంతో సహాయక చర్యలకు మరో పెద్ద సమస్య ఎదురైంది. వరదల్లో మరణించిన వారి మృతదేహాలను భద్రపరిచేందుకు దేశంలోని మార్చురీల్లో సరిపడా స్థలం లేకపోవడంతో అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారు. భారత్, చైనా మధ్య ఉన్న భూపరివేష్టిత దేశమైన నేపాల్‌లోని మార్చురీలన్నింటి కలిపి సామర్థ్యం సుమారు 350 మృతదేహాలు మాత్రమే. అయితే మృతుల సంఖ్య ఇప్పటికే 600 దాటడంతో ఆసుపత్రులు, మార్చురీలు మృతదేహాలను భద్రపరచడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వరదల తర్వాత కూడా 2,500 మందికి పైగా గల్లంతైనవారు ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గల్లంతైన వారి కుటుంబ సభ్యులు వచ్చి తమ బంధువులను గుర్తించే వరకు మృతదేహాలను భద్రపరిచేందుకు ప్రభుత్వం తాత్కాలిక కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. నేపాల్ పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సహాయక బృందాలు మృతదేహాలను వెలికితీసిన వెంటనే వాటి క్లోజ్‌అప్ ఫొటోలను తీస్తున్నారు. మృతదేహం స్పష్టంగా కనిపించకపోతే ముందుగా శుభ్రం చేసి, అనంతరం బాడీ బ్యాగ్‌కు ప్రత్యేక గుర్తింపు ట్యాగ్‌ను అమర్చుతున్నారు. ఆ తర్వాత వాటిని తాత్కాలిక భద్రపరిచే కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ తాత్కాలిక కేంద్రాల్లో ఉష్ణోగ్రతను సుమారు 0 డిగ్రీల వద్ద ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గల్లంతైన వారి బంధువులు సమాచారం కోసం వచ్చినప్పుడు, ఇప్పటివరకు వెలికితీసిన మృతదేహాల ఫొటోలను వారికి చూపిస్తున్నారు. కుటుంబ సభ్యులు తమ బంధువును గుర్తిస్తే, అవసరమైన అధికారిక ప్రక్రియలను పూర్తి చేసిన అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగిస్తున్నారు. మృతదేహాల గుర్తింపులో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగానే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఫింగర్ ప్రింట్, డిఎన్ఎ నమూనాల సేకరణ ముఖం ద్వారా గుర్తింపు సాధ్యం కాని మృతదేహాల విషయంలో పోలీసులు ఇప్పుడు వేలిముద్రలు, ఇతర నమూనాలను సేకరిస్తున్నారు. బంధువులు వెంటనే గుర్తించలేని పరిస్థితుల్లో కూడా భవిష్యత్తులో శాస్త్రీయ పద్ధతుల ద్వారా మృతదేహాల ను గుర్తించేందుకు ఈ నమూనాలు ఉపయోగ పడతాయి. బంధువులు లభించకపోయినా లేదా మృతదేహాన్ని గుర్తించలేకపోయినా వాటిని నిరవధికంగా నిల్వ ఉంచడం సాధ్యం కాదు. అందుకే ముందుగానే వేలిముద్రలు, డిఎన్ఎ నమూనాలు సేకరించి, మార్గదర్శకాల ప్రకారం స్థానిక అధికారుల సహకారంతో మృతదేహాలను ట్యాగ్‌లతో నిర్దేశిత ప్రదేశాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాల నిర్వహణ కోసం నేపాల్‌లో 2021 ప్రత్యేక చట్టం అమల్లో ఉన్నాయి. జిల్లా పోలీస్ చీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీలు గుర్తు తెలియని, బంధువులు ఎవరూ కలెయిమ్ చేయని మృతదేహాలను నిర్వహిస్తాయి. అయితే ప్రస్తుతం వరుసగా మృతదేహాలు వస్తుండటంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని అధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లా స్థాయి కమిటీలు కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాయి. వరదల్లో గల్లంతైన 2,500 మందికి పైగా వ్యక్తుల కోసం సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రస్తుతం అధికారికంగా మృతుల సంఖ్య 616కి చేరినట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని మృతదేహాలు వెలికితీయడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పరిస్థితి తీవ్రంగా మారడంతో నేపాల్ విదేశీ సహాయాన్ని స్వీకరించేందుకు అంగీకరించింది. ముఖ్యంగా భారత్, చైనాకు చెందిన సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు స్థానిక అధికారులకు సహాయం చేసేందుకు అనుమతిస్తున్నారు. అంతర్జాతీయ సమాజం నుంచి వచ్చిన ఒత్తిడి, గల్లంతైన విదేశీ పౌరుల కుటుంబాల ఆందోళనల నేపథ్యంలో పరిమిత సంఖ్యలో నిపుణులను, సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలను నిర్దిష్ట ప్రాంతాల్లోకి అనుమతిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం తెలిపింది. భారీ వరదల కారణంగా ప్రాణనష్టం మాత్రమే కాకుండా, మృతదేహాల గుర్తింపు, భద్రపరచడం, కుటుంబ సభ్యులకు అప్పగించడం వంటి పక్రియలు కూడా అధికారులకు పెద్ద సవాలుగా మారాయి. 600కు పైగా మరణాలు, 2,500 మందికి పైగా గల్లంతు, మార్చురీల పరిమిత సామర్థ్యం నేపాల్‌లో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తున్నాయి. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతుల గుర్తింపు, కుటుంబాల పునరేకీకరణ ఇప్పుడు అధికారులకు అత్యంత కీలకమైన పనిగా మారింది.

## ఖర్గేకు న్యాయం చేయాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు న్యాయం చేయాలని, ఈ చర్యపై కేసు నమోదు చేయాల్సిందిగా ప్రధాని మోడీ అధికారులను ఆదేశించాలని పేర్కొన్నారు.

ఖర్గేకు న్యాయం జరిగేలా చూడటం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాద్యత అని అన్నారు. రాజ్యాంగంప్రకారం అంటరానితనం నిషేధమని, అది నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. అయినా బిజెపి/ఆర్ఎస్ఎస్‌లు ఆ చర్యను పాటిస్తున్నాయని మండిపడ్డారు.'ఆ ప్రదేశం నినాదాలతో కలుషితమైంది' అని ఉత్తరాఖండ్ బిజెపి అధ్యక్ష?్షడు మహేంద్ర భట్ ఈ చర్యను సమర్థిస్తూ వ్యాఖ్యానించిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. రాజ్యసభ ప్రతిపక్ష?నేత పట్ల ఇటువంటి చర్యలకు పాల్పడితే.. ఇక పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి పట్ల ఎలా వ్యవహరిస్తారో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ఘటన బిజెపి-ఆర్ ఎస్ఎస్ మనస్తత్వాన్ని బయటపెడుతోందని, దళితులు గౌరవంగా,విజయంతో జీవించడం వారికి ఇష్టంలేదని దుయ్యబట్టారు. ఈ నెల8వ తేదీన హల్ద్వానిలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన విజయ శంఖనాద్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్ష?్షడు ఖర్గే ప్రసంగించారు. రెండు రోజుల తర్వాత, ఆ ప్రదేశం అపవిత్రమైందంటూ శ్రీరామ్ సేన సభ్యులు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

**ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ :** తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు.

దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను (జు=ాలు) తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# గత పాలనలో బలవంతపు మత మార్పిడులు

నెలకు రూ.10 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు. అల్లూరి జిల్లాలో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు గిరిజనులకు ఆయుర్వేద వైద్యాన్ని అందించారని గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని చెప్పారు. థింసా నృత్యంతో గిరిజన బిడ్డలు గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడం అభినందనీయమన్నారు. యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంచేందుకు సెల్ టవర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**డ్రోన్లతో అత్యవసర ఔషధాలు, వ్యాక్సీన్లు తరలింపు**

ఏజెన్సీ ప్రాంతాల నుంచి రోగుల రక్త నమూనాలను డ్రోన్ల ద్వారా పెద్ద ఆసుపత్రులకు తరలించి పరీక్షలు నిర్వహించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టామని సీఎం తెలిపారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా గర్భిణులకు సేవలందిస్తున్నామని, 104 వాహనాల ద్వారా సంచార వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్దే 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గం, చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నామని, ఇది రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అల్లూరి జిల్లాలో 150 వాహనాలతో ఎమర్జెన్సీ లైఫ్‌లైన్ నెట్‌వర్క్ ఉందని చెప్పారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐదు సూత్రాలతో ప్రణాళికలు రూపొందించామని చంద్రబాబు తెలిపారు. 'అడవి తల్లి బాట' పేరుతో రూ.1,000 కోట్లతో 905 కిలోమీటర్ల రహదారులు నిర్మించామని చెప్పారు. 1.60 లక్షల ఇళ్లకు కుళాయి ద్వారా నీరు అందించడంతో పాటు సోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి పెంచేందుకు అరకు కాఫీని మరో లక్ష ఎకరాల్లో సాగు చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అరకు ప్రాంతానికి పర్యాటకుల సంఖ్య పెరిగిందని, హోమ్‌స్టేల ద్వారా ఆతిథ్యం అందిస్తే గిరిజన కుటుంబాలకు ఆదాయం వస్తుందని చెప్పారు. పరిశ్రమల్లో గిరిజన యువతకు ఉద్యోగాలు దక్కేలా నైపుణ్యాభివృద్ధి కల్పిస్తామని తెలిపారు. వచ్చే మూడేళ్లలో లక్ష మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు.

**జీఓ నెంబర్ 3కు ప్రత్యామ్నాయం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలన్నీ స్థానికులకే దక్కేలా జీఓ నంబర్ 3ను తమ ప్రభుత్వమే తీసుకొచ్చిందని సీఎం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సుప్రీంకోర్టు దాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. గిరిజన బిడ్డలు దేశంలోని అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదవాలన్న ఉద్దేశంతో ఐఐటీ మద్రాస్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఐఐటీ, నీట్ వంటి పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. గిరిజన రైతులు తమ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్ కు తరలించేలా చేయూత అందించటమే ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌లో గిరిజన ప్రాంతాల ప్రజలు ముందున్నారని, పిల్లలే మన సంపద అనే సిద్ధాంతాన్ని వారు ఆచరిస్తుండటం గర్వకారణమన్నారు. 2014లో విశాఖ జిల్లాలో ఏర్పాటు చేసిన మెడ్‌టెక్ జోన్ ఇప్పుడు ప్రపంచ స్థాయి వైద్య పరికరాలను తయారు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. కరోనా సమయంలో పెద్దఎత్తున వైద్య పరికరాలు అందించిందన్నారు. మెడ్‌టెక్ జోన్ ఉత్పత్తులు అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టు ద్వారా ప్రపంచానికి ఎగుమతి అవుతాయని చెప్పారు. సెప్టెంబరు 2న పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకొస్తున్నామని సీఎం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే డీఎస్సీ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. తొలి సంతకంతో 16 వేల ఉద్యోగాలు ఇస్తే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

**బలవంతపు మత మార్పిడులకు కేరాఫ్ అడ్రస్ గొడ్డలి పార్టీ**

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి వ్యవస్థలను అస్తవ్యస్తం చేశారని చంద్రబాబు విమర్శించారు. జే బ్రాండ్లు, కల్తీ మద్యం ద్వారా కొన్ని వేల మందిని పొట్టన పెట్టుకుని ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేశారని ఆరోపించారు. జే బ్రాండ్లను రద్దు చేసి మద్యం విధానాన్ని ప్రక్షాళన చేశామని చెప్పారు. గతంలో గంజాయి ద్వారా ఏజెన్సీ ప్రాంతానికి చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఇప్పుడు కాఫీ, మిరియాలు వంటి ప్రత్యామ్నాయ పంటలతో గిరిజనులకు ఆదాయ మార్గాలు చూపుతున్నామని తెలిపారు. గ్రూప్-1 పరీక్షల్లో గత పాలకులు అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్డీఓ స్థాయి అధికారులను ఎంపిక చేసే పరీక్షా పత్రాలను ఓ ఎలక్ట్రీషియన్, ఓ అటెండర్ చేత దిద్దించారని అన్నారు. గ్రూప్-1 పరీక్షలు రాసిన అభ్యర్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. గత పాలనలో దేవాలయాల ప్రతిష్ఠను దెబ్బతీశారని, బలవంతపు మత మార్పిడులు చేశారని చంద్రబాబు ఆరోపించారు. ఓ మాజీ మంత్రి కోడలు బయటకు వచ్చి ఇంట్లో జరిగిన ఘటనలను వెల్లడించిందన్నారు. బలవంతంగా మత మార్పిడి చేయించే ప్రయత్నం చేశారని ఆమె చెప్పినట్లు తెలిపారు. బయట హిందువులుగా చెలామణి అవుతూ మతం మార్చే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. మత విశ్వాసాలను ఎవరూ తప్పుపట్టరని, కానీ బలవంతంగా మత మార్పిడి చేయడం సరికాదన్నారు. గత పాలకుల ఐదేళ్లలో దేవాలయాలపై దాడులు జరిగాయని, వాటి పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. వారి పార్టీలో ఉండాలంటే మత మార్పిడి చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారని ఆరోపించారు. ఆ పార్టీతో చేతులు కలిపిన ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు జైలు పాలయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపైనా పూటకో మాట ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని సీఎం ఎద్దేవా చేశారు. గతంలో ఏకగ్రీవమని ఇప్పుడు ఎక్కడా కాకూడదనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

# వారిది నరకడం మాది నాటడం

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ "భూమాత మనకు పరోక్షంగా జన్మనిచ్చిన తల్లి. మనం పుట్టినప్పటి నుంచి చివరి శ్వాస వరకు అవసరమైన ఆహారం, నీరు, గాలి, నివాసం వంటి ఎన్నో వనరులను భూమాత నుంచే పొందుతున్నాం. మన తల్లిదండ్రులు మనకు పెట్టే ప్రతి ఆహారపు ముద్ద కూడా భూమాత ప్రసాదించినదే. అలాంటి భూమాతకు తిరిగి మనం ఏమి చేస్తున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. అడవులను నరికి వేయడం, విచక్షణారహితంగా మైనింగ్ చేయడం, ప్రకృతిని కాలుష్యం చేయడం ద్వారా మనమే భూమాతను గాయపరుస్తున్నాం. భూమాతను కాపాడటం మన బాధ్యత మాత్రమే కాదు, మన కర్తవ్యం.

**ప్రకృతి పరిరక్షణకు... అశ్వత్థ నారాయణ వివాహం**

భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన అశ్వత్థ నారాయణ వివాహం సంప్రదాయం ప్రకృతి, ఆధ్యాత్మికత, సామరస్యానికి ప్రతీక. రావి, వేప చెట్లను ఒకే గుంతలో నాటే ఈ సంప్రదాయంలో రావి చెట్టును విష్ణుమూర్తికి, వేప చెట్టును లక్ష్మీదేవికి ప్రతీకలుగా భావించడం మన సంస్కృతిలో ప్రకృతికి ఇచ్చిన విశిష్ట స్థానం. రావి, వేప చెట్లు కలిసి పెరగడం ద్వారా పచ్చని పరిసరాల ఏర్పాటుకు, స్వచ్ఛమైన వాతావరణానికి, జీవ వైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుంది. ఈ చెట్లు దాదాపు 250 జీవరాశులకు ఆవాసంగా మారి, ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**ఆ ఆలోచనే మమ్మల్ని కలిపింది**

ఏదైనా మంచి పని మొదలుపెట్టే ముందు మొక్క నాటడం నా అలవాటు. ప్రకృతిని ప్రేమించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, నాకూ ఒకే రకమైన ఆలోచనలు ఉన్నాయి. నిన్న ముఖ్యమంత్రి ని కలిసినప్పుడు పర్యావరణంపై ఆయనకున్న నిబద్ధత నాకు స్పష్టంగా తెలిసింది. రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే ఉమ్మడి సంకల్పమే మమ్మల్ని ఇలా ఒకే వేదికపైకి తెచ్చింది. గత ప్రభుత్వంలోని వారికి చెట్లను నరకడమే తప్ప, నాటాలనే ఆలోచనే వాళ్లకు రాలేదు. ఏ కార్యక్రమం చేసినా అడ్డువచ్చిన చెట్లను నరుక్కుంటూ పోయారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం కెన్యా వంటి దేశాలే అడవులకు, వన్యప్రాణులకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నాయి. మరి జ్ఞానానికి పురిటిగడ్డ అయిన మన భారతదేశం, పర్యావరణ పరిరక్షణలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అరణ్యారామం డిజైన్లు పరిశీలించిన నాగబాబు**

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం ?24 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'అరణ్యారామం' భవన డిజైన్లను నాగబాబు పరిశీలించారు. ఈ భవన నిర్మాణాన్ని 10 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పీసీసీఎఫ్ చీఫ్ పి.వి. చలపతిరావు నాగబాబు కి వివరించారు. అలాగే తాడేపల్లి పరిధిలోని అటవీ ప్రాంత వివరాలను తెలియజేశారు. ఈ భవన నిర్మాణ ప్రక్రియలో భాగంగా తొలగించాల్సి వచ్చిన 73 చెట్లను వృథాగా నరికేయకుండా, వేరే చోట విజయవంతంగా పునఃప్రతిష్ఠాపన చేశారు. ఈ విధంగా వేరే చోట నాటిన చెట్లను నాగబాబు స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ శ్రీ ఎన్. నాగేశ్వరరావు, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మూర్తి, డిఎఫ్ఓ గుంటూరు హిమశైలజ పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

హెచ్చరికలు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు.వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.



# బొప్పరాజు తీరు అనుమానం కలిగిస్తోంది

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వ్యవహారశైలిపై రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన ఉద్యోగుల సమస్యల అజెండాతో కాకుండా, ఒక స్పష్టమైన రాజకీయ అజెండాతో పనిచేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలను చెడగొట్టేలా బొప్పరాజు అతిపోకడలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు.శనివారం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ, "ఉద్యోగుల సమస్యల అజెండాగా బొప్పరాజు పనిచేస్తున్నారా? లేక పొలిటికల్ అజెండాతో పనిచేస్తున్నారా?" అని సూటిగా ప్రశ్నించారు. చర్చల సమయంలో ఉద్యోగులను రెచ్చగొట్టేలా ఆయన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలను కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెట్టిందనే రీతిలో బొప్పరాజు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు."కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుదల చేసిన నిధుల గురించి బొప్పరాజు ప్రస్తావించకపోవడం చూస్తుంటే ఆయన ధోరణి ఏంటో అర్థమవుతోంది. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై పూర్తి చిత్తశుద్ధితో ఉంది. తీవ్రమైన ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలోని పెండింగ్ బిల్లులను కూడా ఇప్పటికే చాలా వరకు చెల్లించాం" అని మంత్రి అనగాని వివరించారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడం వెనుక ఆయన ఉద్దేశాలు వేరే ఉన్నాయని మంత్రి అనుమానం వ్యక్తం చేశారు.




## దేశ క్రీడాకారులకు ప్రధాని మోడి శుభాకాంక్షలు

క్రీడాభిమానుల అభిరుచి దేశం గర్వించేలా చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్‌కు నివాళు లర్పించారు. ధ్యాన్‌చంద్ ప్రతిభ తరతరాలకు స్ఫూర్తినిస్తోందని తెలిపారు.




కాగా, ప్రతి ఏడాది ఆగస్టు 29న మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్న సంగతి తెలిసిందే. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధవన్ కూడా దేశ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాదని ఆయన అన్నారు. కలలు కనడం, కష్టపడి పనిచేయడం, వైఫల్యాలను ఎదుర్కోవడం, వాటిని అధిగమించి ముందుకు సాగడం వంటి జీవిత పాఠాలను క్రీడలు నేర్పుతాయని చెప్పారు. ఎక్కువ మంది యువత క్రీడల్లో పాల్గొనాలని ధవన్ పిలుపునిచ్చారు.

# అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ

తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో పాల్గొన్న మంత్రులు కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు.

భారతదేశానికే ఆదర్శంగా రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ 'స్పోర్ట్స్ సిటీ'తో పాటు 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. క్రీడలను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించడానికి పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖ క్రీడాకారుల అకాడమీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ప్రారంభించామని, ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని రికార్డు సృష్టించారని గుర్తు చేస్తూ, రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రాన్ని వైజాగ్, అమరావతి, తిరుపతిగా 3 జోన్లుగా విభజించినట్లు తెలిపారు. క్రీడా పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు సీఎస్ఆర్ నిధులతో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానాలను అభివృద్ధి చేసి గ్రామీణ యువతకు క్రీడా సదుపాయాలు మెరుగుపరచనున్నట్లు వివరించారు.



# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినప్పటికీ, భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎలాంటి లోపాలకు తావులేకుండా అధికారులు అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెల వారీ తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శనివారం కలెక్టర్ లక్ష్మీశ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీ రుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీ లించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లా డుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదాము ను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను సమర్పించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులు, సిబ్బందిని సూచించారు.ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు ఏదుపాటి రామయ్య (టీడీపీ), పి.గోవింద (బీజేపీ), బి.మురళీకృష్ణ (ఐఎన్సీ), జిడగం శ్రీనివాస్ (జేఎస్పీ) పాల్గొన్నారు.



# దివ్యాంగుల స్వావలంబనకు ప్రగతి చక్రాలు!



**- 58 మందికి ఉచితంగా రూ. 66.70 లక్షల విలువైన వాహనాలు**

**- ఉద్యోగాలు, జీవనోపాధికి ఊతంగా ప్రభుత్వం అండ**

**- గౌరవప్రదమైన జీవనానికి వీలుకల్పించేలా కార్యక్రమం**

**- విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్మన్ గడుపూటి నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: విభిన్న ప్రతిభావంతులు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా తమ పనులు చేసుకునేందుకు, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మోటరైజ్డ్ త్రిచక్ర వాహనాలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్మన్ గడుపూటి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్మన్ గడుపూటి నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు పాల్గొని 58 మందికి రూ. 66.70 లక్షలు విలువైన స్కూటర్లను అందించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాం గులకు ఈ వాహనాలు ఉద్యోగాలు, వ్యాపా రాలు, స్వయం ఉపాధి, ఇతర జీవనోపాధి కార్యకలాపాలకు సులభంగా వెళ్లేందుకు ఉపయో గపడతాయని అన్నారు. రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సాహాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. వాహనం కేవలం రాకపోకలకు మాత్రమే కాకుండా దివ్యాం గుల స్వావలంబనకు, ఆత్మవిశ్వాసానికి, జీవనోపాధికి ఒక సాధనంగా నిలుస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శారీరక వైకల్యం కలిగిన అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా రీట్రోఫిట్ చేసిన మోటరైజ్డ్ వాహనాలను అందించే కార్యక్ర మా న్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాం గుల కు సులభమైన రాకపోకలు, స్వయం సమృ ద్ధి, గౌరవ ప్రదమైన జీవనం, స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ మని పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 113 దరఖాస్తులు అందగా జిల్లా ఎంపిక కమిటీ ప్రభుత్వ మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాల మేరకు దరఖాస్తులను పరిశీ లించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అనంతరం ఎంపికైన 58 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కటి రూ. 1.15 లక్షల విలువై న మోటరైజ్డ్ త్రీ వీలర్ వాహనాలను సమకూర్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో విభిన్న ప్రతి భావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి వాడ్రేవు కామరాజు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

**మచిలీపట్నం నుంచి కాకినాడ, అమలాపురం**

**- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు బీసీ సంక్షేమ సంఘం వినతి**

**- సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ చైర్మన్**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా మచిలీపట్నం నుండి కాకినాడ మరియు అమలాపురం ప్రాంతాలకు నిలిపివేసిన బస్సు సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఆర్టీసీ చైర్మన్, టీడీపీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావుకు బీసీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సంద ర్భం గా ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లా డుతూ, ఆర్టీసీలో పలు ప్రాంతాల్లో నెలకొన్న రవా ణా సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపా రు. గతంలో సుదీర్ఘకాలం నడిచిన మచిలీ ప ట్నం- కాకినాడ బస్సు సర్వీసును పునరుద్ధరించేం దుకు గట్టిగా కృషి చేస్తామని, ప్రయాణికులకు ఎదురవుతున్న అసౌకర్యాన్ని త్వరలోనే తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకు బోయిన సుబ్ర హ్మ ణ్యం మాట్లాడుతూ.. గతంలో బంటు మిల్లి, నరసాపురం మీదుగా అమలాపురం వెళ్లే బస్సు సర్వీస్ ప్రజలకు, ఉద్యోగుల రాకపోకలకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేదని గుర్తు చేశారు. అటు వంటి కీలకమైన సర్వీసులను నిలిపి వేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తమ వినతిపై వెం టనే సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు జోగి శివ, నరిశెట్టి రత్తయ్య, నిక్కు రాధాకృష్ణ, మోకా నాగరాజు, కొండేటి మోహన్, భోగిరెడ్డి సుభాని, బి.ప్రసాద్, బెల్లంకొండ రవి, పెద్ది సాంబశివ, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిజ్ఞానంతో మహిళా సాధికారతకు కొత్త దిశ!

**- వ్యాపార విజయానికి ఆర్థిక నిర్వహణ అత్యంత కీలకం**

**- అవగాహనతో అడుగులు వేస్తూ విజయాలను అందుకోండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమిప్రతినిధి విజయవాడ: స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త లక్ష్యం దిశగా ముందుకు సాగుతున్నారని... అయితే మహిళలు వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాకుండా, వాటిని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి రైజ్ కేంద్రంలో ఫిక్కీ ఎఫ్ఎల్వో విజయవాడ చాప్టర్ సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారతలో ఆర్థిక అక్షరాస్యత పోషించే కీలక పాత్రను ఫిక్కీ ఎఫ్ఎల్వో విజయవాడ చాప్టర్ ఛైర్పర్సన్ సుప్రియా మల్లినేని సమక్షంలో సంస్థ ట్రెజరర్, సీఏ తుల్జా భవానీ వివరించారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్, ఆదాయపు పన్ను, జీఎస్టీ, వ్యాపారానికి సంబంధించిన ఇతర చట్టపరమైన అంశాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ముఖ్యమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు, రుణ సదుపాయాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థిక అంశాలపై పట్టుద్వారా వ్యాపారాలను మరింత విజయవంతంగా విస్తరించుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడం, ఆదాయాన్ని పెంచుకోవడం ఎంత ముఖ్యమో, వచ్చిన ఆదాయాన్ని సమర్థంగా నిర్వహించడం, ఖర్చులను నియంత్రించడం, పొదుపు చేయడం, భవిష్యత్ అవసరాలకు ప్రణాళిక రూపొందించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఆర్థిక అక్షరాస్యత కలిగిన మహిళలు తమ వ్యాపారంలో లాభనష్టాలను అంచనా వేసుకోవడంతో పాటు, సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఆర్థికంగా అవగాహన కలిగిన మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవహారాల్లోనూ, వ్యాపార నిర్ణయాల్లోనూ మరింత ఆత్మవిశ్వాసంతో వ్యవహరించగలుగుతారని తెలిపారు. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు కుటుంబ స్థిరత్వానికి, పిల్లల భవిష్యత్కు, వ్యాపార అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళా వ్యాపారవేత్తలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.

# నకిలీ నోట్లు చలామణి ముఠాను గుట్టురట్టు చేసిన పోలీసులు




పెడన ప్రజాభూమి ప్రతినిధి కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం బంటుమిల్లి ఈనెల 26న కిరాణా షాపులో వాటర్ బాటిల్ సిగరెట్ ప్యాకెట్ కొనుగోలు చేసి 500 రూపాయల నోటు ఇచ్చారు. అది నకిలీ నోటు గా గుర్తించి పోలీసులకి ఫిర్యాదు చేసిన వ్యాపారి రంగం లోకి దిగిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో మిలేష్ రొయ్యల కంపెనీ సమీపంలో ఐదుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.82. 500 నకిలీ 500 రూపాయల నోట్ల ను కలర్ ప్రింటర్ 197 ఏ4 షీట్లు పేపర్ కట్టర్ ను స్వాధీనం చేసుకున్నారు నిందితులు షేక్ జానీ .చిట్టి బొమ్మ చినపాము. వీళ్ళ రామకృష్ణ. దాసరి రామకృష్ణ గుడిసె అజయ్ కుమార్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# కృష్ణా యూనివర్సిటీ వేదికగా జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వెటరన్ భారతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని జాతీయ క్రీడా దినోత్సవం గా, అలాగే గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని తెలుగు భాషా దినోత్స



వంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో కృష్ణా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నాడు ఈ రెండు కార్యక్రమాలను ఒకే వేదికపై ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ భారతీయ హాకీ క్రీడా ప్రపంచంలో ధ్యాన్ చంద్ చరిత్ర ఒక సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు, ఆయన జీవితంలో అన్ని స్థాయిల్లో కలిపి దాదాపు 1,000 గోల్స్ సాధించి హాకీ ప్రపంచాన్ని నివ్వెర పరిచారన్నారు, అలాగే గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు వచనాన్ని సరళీక రించి వ్యావహారిక భాషగా, ఇంకా చెప్పాలంటే వాడుక భాషగా మార్చి తెలుగు నాట కీర్తి గడించారన్నారు...వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.వి బసవేశ్వర రావు మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జీవిత చరిత్ర ను నిశితంగా పరిశీలిస్తే శిఖర స్థాయిలో ఉంటుందనీ, అలాగే గిడుగు అంటేనే తెలుగు చిచ్చర పిడుగు అని, రామ్మూర్తి పంతులు తెలుగు పాండిత్యాన్ని పామరులకు సైతం అర్థమయ్యేలా మార్చిన ధీశాలి అన్నారు... జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గత నాలుగైదు రోజుల నుండి వర్సిటీలో జరిగిన క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు... డా. పి.గోపి, ఆర్.దుర్గాప్రసాద్ సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్సిటీలోని వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ ఆచార్య ఎం కోటేశ్వరరావు డాక్టర్ ఎం బాబు రెడ్డి డాక్టర్ పి రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళికా అమ్మవారి ఆలయంలో వైభవంగా అన్న సమారాధన

**పాల్గొన్న జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నంలోని చిలకలపూడి సర్కార్ తోట ప్రాం తంలో వేంచేసి యున్న ప్రసిద్ధ శ్రీ కాళికా అ మ్మ వారి ఆలయంలో శనివారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు పాల్గొన్నారు.గడ్డం రాజు మాట్లాడుతూ... చిలక లపూ డి సర్కార్ తోట కాళికా అమ్మవారి ఆలయం అత్యంత మహిమాన్వితమైన, విశిష్టమైన శక్తిపీ ఠంగా భక్తుల నీరాజనాలు అందుకుంటోందని అన్నారు. ఈ ఆలయానికి, ఇక్కడ ఎంతో వైభవంగా జరిగే దసరా ఉత్సవాలకు వందల సంవత్సరాల ఆధ్యాత్మిక చరిత్ర మరియు విశిష్టమైన సంస్కృతి ఉన్నాయని గుర్తుచేశారు.ఆంజనేయ స్వామి జన్మ నక్షత్రమైన 'పూర్వభాద్ర నక్షత్రాన్ని' పురస్కరించుకుని ఆలయంలో ఆంజనేయ స్వామివారికి వేద పండితులచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో భక్తులకు విస్తృతంగా అన్నప్రసాద వితరణ చేపట్టారని పేర్కొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతోందని, అలాగే సనాతన ధర్మ పరిరక్షణ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించబడుతున్నాయని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో జోడిగుడుల దేవస్థాన చైర్మన్ దేవనూరి వీరబాబు, డైరెక్టర్లు తోట పవన్ కుమార్, రామాచారిలతో పాటు కాళికా అమ్మవారి దేవాలయ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కృష్ణా యూనివర్సిటీలో ఎన్సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సందర్శన

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా




కృష్ణా విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ నార్సింగ్ శైలాని శనివారం నాడు ప్రత్యేకంగా సందర్శించారు,ఆయనతో పాటుగా ఈ సందర్శనలో కాకినాడ బెటాలియన్ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, 16 ఏపీ కమాండర్ కల్నల్ చందన్ ఠాకూర్, కల్నల్ అనిల్ యాదవ్ కూడా పాల్గొన్నారు... ఈ సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్యకే రాంజీ మాట్లాడుతూ నాయకత్వం మాటల ద్వా రా మాత్రమే కాదు, స్వయంగా ఆచరించడం ద్వారా యువతను ప్రేరేపించాలి అనే ప్రధాన ఉద్దే శంతో ఆయన రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటిస్తూ క్యాడెట్లతో ఆయన నేరుగా నిర్వ హించే సమావేశాలు, శిక్షణా శిబిరాల సందర్శనలు యువతకు మార్గనిర్దేశం చేయడంలో ఆయన కున్న ప్రత్యేక ఆసక్తిని తెలియజేస్తున్నాయని చెప్పి అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది ...సత్కారం అనంతరం నార్సింగ్ శైలానీ మాట్లాడుతూ ఈ రోజు కృష్ణా యూనివర్సిటీలో ఎన్ సి సి క్యాడెట్లను ప్రత్యక్షంగా కలవడం ఎంతో గౌరవంగా,ఆనందంగా ఉందనీ మీ ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు... ఇంకా ఈ కార్యక్రమంలో వర్సిటీ ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ డా. డి రామశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం బాబురెడ్డి, ఎన్ సి సి క్యాడెట్లు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# చేతి వృత్తి దారుల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా.






**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దుష్ట విధానాల నుండి చేతి వృత్తి దారుల జీవితాలలో మార్పు రావాలని, సామాజిక ఆర్థిక సంక్షేమము, ఆత్మగౌరవం కల్పించాలని కోరుతూ శనివారం నాడు చేతి వృత్తి దారులు ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర పిలుపుమేరకు ఏలూరు జిల్లా చేతి వృత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా చేసి, తహాసిల్దార్ జి విజయ కుమార్ రాజు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చేతి వృత్తి దారుల సమాఖ్య ఏలూరు జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య, కో కన్వీనర్ పొటేలు పెంటయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చేతి వృత్తిదారుల సంక్షేమానికి స్వతంత్రంగా మంత్రిత్వ శాఖ ను ఏర్పాటు చేయాలని, చేతి వృత్తి దారులకు ఉప ప్రణాళికను ఏర్పాటు చేసి చట్ట బద్ధతను కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి చేతి వృత్తి దారునికి వయసుతో నిమిత్తం లేకుండా 50శాతం సబ్సిడీతో 5 లక్షల రూపాయలు వరకు సొంత పూసి కత్తితో కార్పొరేషన్ ల ద్వారా రుణాలు అందజేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాల నిండిన ప్రతి చేతి వృత్తిదారునికి 6000 రూపాయలు సామాజిక పెన్షన్లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేతి వృత్తిదారుల పిల్లలకు ఆశ్రమ పాఠశాలలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని, వృత్తుల నిర్వహణకు అవసరమైన ముడి సరుకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రజక, మత్స్య వృత్తిదారులకు చెరువులు మంజూరు చేయాలని, క్షౌర, రజక వృత్తిదారులకు 300 యూనిట్లు వరకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని, 11 రకాల చేనేత వస్త్రాలకు చేనేత రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని , గీత, వడ్డెర, ఎరుకుల, మేదర , కుమ్మరి వృత్తిదారులకు ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమాలను, ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. గొర్రెల మేకల పెంపకం దారుల సొసైటీలకు ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, అటవీ శాఖ అధికారుల వేధింపుల నుండి గొర్రెలు, మేకలు పెంపకం దారులకు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తదితర చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 30 రకాల చేతి వృత్తి దారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కన్నయ్య, పెంటయ్య, వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ వృత్తులలో పనిచేస్తున్న వృత్తిదారులు కోరాడ నాగేశ్వరరావు, దాసరి రాము, గంటా వెంకట్రావు, నక్క అప్పయ్యమ్మ, కొమరపురి మంగ, అంబటి చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైఎంహెచ్‌ఏ ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



స్థానిక హిందూ యువజన సంఘం (వైఎంహెచ్‌ఏ) ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడు కలు శనివారం వైఎంహెచ్‌ఏ హాల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 163వ జయంతిని పురస్కరిం చుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా తెలుగు తల్లి విగ్రహానికి, గిడుగు రామమూ ర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైఎంహెచ్‌ఏ ప్రధాన కార్యదర్శి కె.వి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ వేదికలపై తెలుగు భాష వెలుగొందేలా ప్రతి ఒక్కరూ మాతృభాషను గౌరవించాలని కోరారు.అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్లో తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.కార్యనిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతరావు, ఉపా ధ్యక్షులు ఎల్. వెంకటేశ్వరరావు (ఎల్విఆర్), సభ్యులు మారం హనుమంతరావు తదితరులు తెలుగు భాష పరిరక్షణ, ప్రాధాన్యతపై మాట్లాడారు. అనంతరం “మా తెలుగు తల్లికి మల్లెపూ దండ” గీతాన్ని ఎం. సూర్యనారాయణ యాదవ్, సభ్యులు ఆలపించారు.కార్యక్రమంలో సిహెచ్. సాయి తేజ,కే.బి. రావు, పెదపాటి రామకృష్ణ,శలా మాణిక్యాల రావు (రాజాబాబు), కొమ్మన కొండబాబు,ఎం.వి. రవీంద్ర, రేవూరి శివశంకర వరప్రసాద్,దువ్వి హేమసుందర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో యువతకు బ్రేకియల్ ప్లెక్సస్ ముప్పు




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ద్విచక్ర వాహన ప్రమాదాల్లో యువత ప్రాణాలతో బయటపడినా, భుజం నుంచి చేతి వేళ్ల వరకు ఉండే నరాల వ్యవస్థ దెబ్బతిని శాశ్వత వైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు తెలిపారు.దీనిని వైద్య పరిభాషలో ‘బ్రేకియల్ ప్లెక్సస్’ నరాల గాయంగా పేర్కొంటారని వివరించారు.ప్రమాదం జరిగిన వెంటనే నిపుణులను సంప్రదించకుండా నాటు వైద్యం, కాలయాపన చేయడం వల్ల కండరాలు క్షీణించి చికిత్స ఫలితాలు తగ్గే అవకాశం ఉందన్నారు. నరాల గాయాలకు సకాలంలో చికిత్స ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆధునిక మైక్రో సర్జరీలు, నరాలు-స్నాయువుల మార్పిడి వంటి అత్యాధునిక చికిత్సలతో చేతి కదలికలను తిరిగి పునరుద్ధరించే అవకాశం ఉందని తెలిపారు.యశోద ఆసుపత్రి హైటెక్ సిటీ ఆధ్వర్యంలో నరాల గాయాలపై నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ప్రముఖ బ్రేకియల్ ప్లెక్సస్, ప్లాస్టిక్ సర్జరీ నిపుణులు డాక్టర్ ఆర్.వి. కోటేశ్వరరావు మాట్లాడారు. సకాలంలో సరైన వైద్యం అందిస్తే బాధితులు సాధారణ జీవితం కొనసాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రి ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ టీం లీడర్ కె. చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఆర్. శ్యామ్ కృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు

## కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా టీడీపీ అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.ఏలూరు 13వ డివిజన్ గాయత్రీనగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.19.40 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.స్థానిక ఎన్నికలు జరిగితేనే 16వ ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యేందుకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.ఎన్నికలను ఆలస్యం చేసేందుకు వైసీపీ నాయకులు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆరోపించారు.బీసీలపై నిజమైన ప్రేమ కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.స్తానిక ఉల్లంపర్రు మాంటిసోరీ స్కూల్ నందు పాలకొల్లు పట్టణ వివిధ స్కూల్ విద్యార్థులకు యూ కె ఎస్ క్లబ్ సభ్యులు చెస్,స్కిప్పింగ్,మైండ్ గేమ్, టెన్నికాయిట్ పోటీలు నిర్వ హించారు.విజేతలకు క్లబ్ గవర్నర్ పెనుమాక రామ్మోహనరావు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు సంగినీడి రంగారావు, గంధం యేసుపాదం, సిరిగినీడీ రాంబాబు,మద్దాల రాంప్రసాద్,కానూరు ప్రభాకర్, పశ్యవుల రవి,వేరుకొండ దుర్గాప్రసాద్, కొండ్రెడ్డి సూరిబాబు,కర్రా నరసింహారావు,కంచుస్తంభం సుబ్రమణ్యం, చేగొండి ప్రభాకర్, మంగి న సాయి, లంకలపల్లి ఖగరాజు,గాదె సతీష్ మరియు వివిధ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



అగ్రహారంలోని శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త, రచయిత డా. కొండ రవి హాజరై గ్రాంథిక, వ్యావహారిక భాషల విశిష్టతలను వివరించారు. తెలుగు భాషను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో గిడుగు రామమూర్తి పంతులు చేసిన విశేష కృషిని కొనియాడారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే మాతృభాషపై పట్టు ఎంతో అవసరమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. చందర్రావు పద్య మాధుర్యంతో తెలుగు భాష గొప్పతనాన్ని, తెలుగు సాహిత్య వైభవాన్ని వివరించారు.వైస్ ప్రిన్సిపాల్ వి.సుభాష్ రావు,తెలుగు విభాగాధిపతి కె.అనిల్ బాబు పాల్గొన్నారు.తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పద్య పఠనం, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథులు,కళాశాల యాజమాన్య ప్రతినిధులు బహుమతులు అందజేసి అభినందించారు.బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మాతృభాషపై మరింత అభిమానం,ఆసక్తిని పెంపొందించింది.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహులు, సంఘ సంస్కర్త, బహుభాషా శాస్త్రవేత్త, అయిన గిడుగు వెంకట రామమూర్తి 163 వ జయంతి సందర్భంగా ముందుగా డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణ రావు గిడుగు రామమూర్తి చిత్ర పటశీ నకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిప్యూటీ లైబ్రేరియన్ మాట్లాడుతూ తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహులు. గ్రాంథికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజ ల వాడుకభాషలోకి తీసుకువచ్చి, నిత్యవ్యవ హారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియచెప్పిన మహనీయులుగా అభివర్ణించారు. ఆంధ్రదేశంలో వ్యావహారిక భాషోద్యమా నికి మూలపురుషులు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారులు. సంఘసంస్కర్త, హేతువాది. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన వ్యక్తి గిడుగు రామ్మూర్తిగా కొనగలరు.ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి జయంతి ను తెలుగు భాషా దినోత్సవంగా రాష్ట్ర మంతటా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది, పాఠకులు, తదితరులు, పాల్గొన్నారు.

## పంటల రక్షణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

అమ్మవారిగూడెం గ్రామంలో శనివారం మండల వ్యవసాయాధికారి జె. భవాని ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పొలం పరిసరాల విశ్లేషణ, మిత్ర పురుగులు--శత్రు పురుగుల గుర్తింపు, పంటకు కలిగే నష్టాన్ని అంచనా వేసి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టే విధానాలపై అవగాహన కల్పించారు. వరి పంట ఎదుగుదల దశలో ఆకులు, పిలకలకు కలిగే నష్టాన్ని సహజంగా పూడ్చుకునే విధానాలను రైతుల భాగస్వామ్యంతో పరిశీలించారు. పంటకు అవసరమైన నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలను సమతుల్యంగా పాటించాలని సూచించారు. పొలంలో వివిధ చీడపీడల ఉనికి, ఉధృతిని పరిశీలించి రైతులకు వివరించారు. వరి పంట పూర్తయ్యే వరకు ప్రతి వారం పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తామని, రైతులందరూ క్రమం తప్పకుండా పాల్గొనాలని జె. భవాని తెలిపారు. కార్యక్రమంలో ధనబాబు, అల్ఫాన్సారాణి, ఆర్ఎస్‌కే సిబ్బంది కౌశిక్, వడ్డీకాసులు, సాయి, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రాజెక్టులతో విద్యార్థుల ప్రతిభకు వేదిక

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆర్‌వీఆర్-ఎన్ఆర్ఐ విశ్వవిద్యాలయంలో బీటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రాజెక్టుల ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, డేటా సైన్స్ తదితర విభాగాల్లో పరిశ్రమల సహకారంతో 30 రోజులపాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సాంబశివరావు ప్రారంభించారు. ప్రాజెక్టుల మూల్యాంకనానికి ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ మధు ముత్యం, ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ సురేష్‌బాబు, ఐఐఐటీడీఎం కర్నూలు ప్రొఫెసర్ చంద్రమోహన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, గ్రాడ్‌స్ట్రీట్ టెక్నాలజీ హెడ్ చైతన్య పాల్గొన్నారు. సమాపన సభలో డీన్ అకాడెమిక్స్ ఆచార్య సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి అవకాశాలు కల్పించడం ద్వారా వారి నైపుణ్యాలను మరింత పెంపొందించవచ్చన్నారు. ప్రొఫెసర్ మధు ముత్యం మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుని విద్యార్థులు నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగభాస్కర్, రిజిస్ట్రార్ ఆచార్య రాఘవరావు, సీఈఓ సాయితేజ, వివిధ విభాగాల డీన్లు, హెచ్ఓడీలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## జిల్లాలో నెట్ జీరో కార్యక్రమం ప్రభుత్వ విద్యా సంస్థలలో మొక్కలు నాటాలి

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**



పర్యావరణ పరిరక్షణ భాగంగా జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో “నెట్ జీరో” కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం “నెట్ జీరో” కార్యక్రమంలో కింద మొక్కలు నాటే కార్యక్రమంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నెట్ జీరో కార్యక్రమం కింద జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఒక సమీకృత పర్యావరణ ప్రాంగణాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా మొక్కలు నాటేందుకు జిల్లాలోని 51 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో గుర్తించడం జరిగిందని, 38 వేల 560 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. జిల్లాలో హరిత వృద్ధిని వేగవంతం చేసేందుకు జిల్లాలో మరింత పచ్చని, వాతావరణాన్ని రూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో నిర్దేశించిన ప్రభుత్వ విద్యా సంస్థల ప్రాంగణంలో మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ రాములు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, డ్వామా పీడీ కె. వి. సుబ్బారావు, డిపిఓ మల్లికార్జునరావు, పంచాయత్ రాజ్ ఎస్ఈ జెడ్. రమేష్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రామ్మోహన్, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

### భూ సమస్యల పరిష్కరించాలి.

## ఆర్ అండ్ ఆర్ కాలనీలో అన్ని వసతులు కల్పించాకే తరలించాలి : జీఎస్‌పి

**ప్రజాభూమి, ప్రతినిధి-వేలేరుపాడు**



పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురయ్యే వేలేరుపాడు, కుక్కునూరు మండలాలలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని, ఆర్ అండ్ ఆర్ కాలనీలో అన్ని వసతులు కల్పించాలని గిరిజన సంక్షేమ పరిషత్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జి.ఎస్.పి కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ఇక్కడ నుంచి నిర్వాసితులను తరలించే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు వ్యక్తిగత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టులో ఏ విధంగా అయితే ఇచ్చారో అదే ప్యాకేజీ పోలవరం లోను వర్తింపు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మిరియాల శ్రీనివాసరావు, నాయకులు బంధం ప్రసాద్, కుడియం శివరాజ్, అరుణ్ కుమార్, వెంకన్న బాబు, సిద్ధూ, వెంకటకృష్ణ, ఎల్లారెడ్డి, మడివి ప్రశాంత్, మురళి తదితరులంతా ఉన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి

ఆదివారం 30 ఆగస్టు 2026

# ఎమ్మారై, సిటీ స్కాన్ ఆరోగ్య శ్రీ కి అనుసంధానం చేయాలి

- అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో మిషన్లు ఏర్పాటు చేయాలి
- లేదంటే ప్రభుత్వమే సీఎంఆర్ఎఫ్ నుంచి చెల్లించాలి

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఏపీలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేద వర్గానికి చెందిన రోగులు కు అవసరమైన సిటీ స్కాన్, ఎమ్ ఆర్ ఐ, స్కానర్ల వ్యయాన్ని ఆరోగ్యశ్రీకి అనుసంధానం చేసి ఉచితంగా ఈ సౌకర్యం కల్పించాలని పేద ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పేద ప్రజలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు రోగాల చికిత్స కోసం వెళ్ళినప్పుడు కొందరికి క్లిష్ట పరిస్థితుల్లో సిటీ స్కాన్, ఎమ్మారై స్కాన్లు వైద్యులు సిఫోర్స్ చేస్తుంటారు. అయితే ఈ స్కానర్ల కోసం పేద రోగులు రూ. 5000 నుంచి రూ.10000 పైబడి ఖర్చు చేయాల్సి వస్తుంది. దీంతో ఇంత సొమ్ము ఖర్చు చేయాలని పేద రోగులు కొంద రు తీయించుకోలేని పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటా రు. 20,000 కోట్లు నిధులు ను వైద్య,ఆరోగ్య శాఖకు బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ కేవలం రూ. కోటి నుండి ఐదు కోట్లు వరకు ఖర్చయ్యే సిటీ, ఎంఆర్ఐ స్కాన్లు మిషన్లను ఏర్పాటు చేయకపోవడంతో పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వెలివేత్తు తున్నాయి. ప్రభుత్వం పెట్టుబడి పెట్టలేని పెట్టుబడినే ప్రైవేట్ వ్యక్తులు పెడుతున్నారంటే దీన్ని ఎలా అర్థం చేసుకోవాలని పలువురు అంటున్నారు. ఇది కేవలం పెట్టుబడిదారుల కొమ్ము కాయ డం కాద అని ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు కు ఏకంగా రూ. 25 లక్షలు వరకు పరిధి ఉందని చెప్పి కనీసం సిటి,ఎమ్ఆర్ఐ స్కాన్లకు వర్తించదని చెప్పడం పాలకుల లోపమా లేదా అధికారుల లోపమా అని పేద ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆరోగ్యం కోసం ముందస్తు పరీక్షలకు స్కానర్ల కోసం కేటాయించలేని ఆరోగ్యశ్రీ కార్డు పరిధి రూ. 25 లక్షలు దేనిక ని మండిపడుతున్నారు.ఒక్కోసారి అయితే ప్రైవేట్ హాస్పిటల్ లో ఏ రోగం చెప్పినా ఆ రోగానికి ఆరోగ్యశ్రీ వర్తించదని చెప్పడం చూస్తుంటే ఆ కార్డు దేనికి ఇస్తున్నట్లు అర్థం



కాని పరిస్థితి నెలకొంది అని మరికొందరు దుమ్మెత్తి పోస్తున్నారు.అసలు రూ.25 లక్షలు ఆరోగ్యశ్రీ కార్డును రద్దుచేసి రూ.5000 నుంచి ఏ జబ్బుకైనా, స్కానర్లు ఖర్చు మొదలుకొని రూ. 5లక్షల వరకు నిక్కచ్చి అయిన కొత్త ఆరోగ్య కార్డును ఏ టు జెడ్ రోగాలకు వర్తించేలా సరికొత్త ఆరోగ్యశ్రీ కార్డు ప్రవేశపెట్టాలని మరికొందరు కోరుతున్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ కార్డు నైనా రూ.5 లక్షల వరకు స్కానర్ల, ఇతర రోగాలకు ఖర్చుకు అన్వయించిన పర్వాలేదు అని పోలుపూరు అంటున్నారు.

**సిటీ, ఎమ్మారై స్కాన్ల ఖర్చు ను సీఎంఆర్ ఫండ్ నుంచి చెల్లించాలి**

ఆంధ్రప్రదేశ్లోని పేద రోగులు ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందేటప్పుడు అవసరమైన సిటీ, ఎంఆర్ఐ స్కాన్లు ఖర్చును సీఎంఆర్ఎఫ్ పండు నుండి ప్రైవేట్ ఆసుపత్రులకు చెల్లించాలని పేద రోగులు కోరుతున్నారు. దీనికి ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భవ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని, ఆ కార్డులు బడ్జెట్ నుండి చెల్లించాలని, కోరుతున్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలోనూ సిటీ, ఎమ్మారై పెట్టాలి**

సిటీ, ఎంఆర్ఐ స్కాన్ ఖర్చులు పేదలకు ప్రభుత్వం చెల్లించలేని తరుణంలో ఆంధ్రప్రదేశ్లోని అన్ని ప్రభుత్వాసుపత్రిలోనూ సిటీ,ఎంఆర్ఐ స్కాన్ మిషన్లు ఏర్పాటు చేయాలని పేద ప్రజలు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవడానికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో కృషి చేయాలని పేద రోగులు కోరుతున్నారు.

## పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలి

-ప్రభుత్వ వైద్యుల నిరసన




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ప్రభుత్వ బోధనా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు 2016 నుంచి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ బకాయిలను తక్షణమే విడుదల చేసి,వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వైద్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.శనివారం గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్- జీఎంసీ జి జి హెచ్ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా యూనిట్ అధ్యక్షుడు డా. కె. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. డి ఏం ఎ పరిధిలోని ప్రభుత్వ వైద్యులకు 2016 నుంచి రావాల్సిన పి ఆర్ సి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.అలాగే పీ హెచ్ సి, సెకండరీ హెల్త్ వైద్యులకు టైమ్ బౌండ్ ప్రమోషన్లు, వైద్యాధికారులందరికీ సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నాన్ ప్రైవేట్ ప్రాక్టీస్ అలవెన్సులు మంజూరు చేయడంతో పాటు, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఇతర బకాయిలను కూడా త్వరితగతిన పూర్తిగా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.వైద్యుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జి డి ఎ - ఎ పి జీఎంసీ ఀ జి జి హెచ్ ఏలూరు యూనిట్ కార్యవర్గ సభ్యులు, వైద్యులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పీపుల్ వుడ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

పీపుల్ వుడ్ స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఐ.ఓ కార్యాలయంలో సూపర్డెంట్ డి.వి శ్రీనివాస్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు కాకి నాని మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు నుంచి ఎటువంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే పీపుల్ వుడ్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరు మీద పెద్ద ఎత్తున పాంప్లెట్ ముద్రించి ప్రచారం చేసి ఎంపీసీ -130 మందిని, బైపిసి-30 అడ్మిషన్లు చేసి శాంతినగర్ లో గల 7 వ రోడ్డు లో పీపుల్ వుడ్ స్కూల్ బిల్డింగ్ లో గల ఐదవ అంతస్తులు అనధికారికంగా క్లాసులు నిర్వహి




స్తున్నారని, ఇది ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధమని నాని తెలిపారు. రెండు నెలల నుంచి ఆ యొక్క బిల్డింగ్ లో ఇంటర్మీడియట్ క్లాసులు నడుపుతున్న ఆర్.ఐ.ఓ కనబడడం లేదా అని నాని ప్రశ్నించారు. అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు అయిందని ఇప్పుడు జిల్లా ఆర్. ఐ.ఓ 27తేదీన పాఠశాల బిల్డింగ్ ని ఏ విధంగా ఇన్స్పెక్షన్ చేస్తారని నాని ప్రశ్నించారు. ఈ రెండు నెలల నుంచి ఆ యొక్క బిల్డింగ్ లో పీపుల్ వుడ్ స్కూల్ యాజమాన్యం ఆనదికారికంగా ఇంటర్మీడియట్ క్లాసులు నిర్వహిస్తున్న ఆర్. ఐ ఓ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అందుకే గతంలో విధులలో అలసత్వం వహిస్తున్నాడని ఆర్.ఐ.ఓ కే యోహానుని సస్పెండ్ చేయాలని కూడా పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్దగతం లో ఆందోళన కార్యక్రమం చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా నాని గుర్తు చేశారు.

అనధికార క్లాసులు పైన సమగ్ర విచా రణ జరిపి విద్యార్థుల భవిష్యత్తుతో కావాలని ఆటలాడుతున్న పీపుల్ వుడ్ స్కూల్ యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకొని ఇంటర్మీడియట్ బోర్డుకి యాజమాన్యం ఫైన్ విధించే విధంగా చర్యలు తీసుకోవాలని నాని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి మహేష్, సిహెచ్ కరణ్, ఎం.సాయి ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపీఠం యాగశాల ప్రారంభం

**చినభద్రాద్రి రామునిగట్టు వద్ద వైదిక ప్రక్రియతో వైశ్వకర్మణ హోమం.**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఆంధ్ర-తెలంగాణ సరిహద్దుల్లోని యర్రగుంటపల్లి , మక్కిన వారి గూడెం సమీపంలో చినభద్రాద్రిగా పేరుగాంచిన రామునిగట్టు వద్ద నిర్మించిన శ్రీ విశ్వకర్మ పరమాత్మ దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన యాగశాల ను శ్రావణ పౌర్ణమి సందర్భంగా ఘనంగా ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం అధిష్ఠిత వర్గం మరియు ఆలయ ధర్మకర్త బ్రహ్మశ్రీ పుల్లూరి సోమశేఖరాచార్యుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన ఈ యాగశాల ప్రారంభోత్సవం వైదిక మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా తొలి వైశ్వకర్మణ హోమాన్ని ఐదుగురు పుణ్య దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హోమ కార్యక్రమాన్ని ధర్మపీఠం కోశాధిపతి బ్రహ్మశ్రీ పెంటా శివప్రసాద్ పర్యవేక్షించారు.ధర్మపీఠం సభాపతి ఆచార్య చంద్రపాటి వారు, ఉపసభాపతి బ్రహ్మశ్రీ తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు సంయుక్తంగా రూపొందించిన వైశ్వకర్మణ హోమ ప్రక్రియను ఉపసభాపతి బ్రహ్మశ్రీ కౌలూరి కృష్ణప్రసాద్ శర్మ ఆచార్యులు, బ్రహ్మశ్రీ కమ్మరి బ్రహ్మాజీలు ఋత్విక్కులుగా వ్యవహరించి నిర్వహించారు. హోమంలో పుణ్య దంపతులు ఉపసభాపతి బ్రహ్మశ్రీ తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు దంపతులు ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) దంపతులు

ఆలయ ధర్మకర్త బ్రహ్మశ్రీ పుల్లూరి సోమశేఖరాచార్యులు దంపతులు డా. ఓలేటి ఉమాసరస్వతి రమణ దంపతులు చోడా విజయభాస్కర్ దంపతులు పాల్గొన్నారు. యాగశాల శిలాఫలకం ఆవిష్కరణ యాగశాల శిలాఫలకాన్ని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మోడేపల్లి నాగు ఆవిష్కరించారు. విశ్వకర్మ హోమం విశిష్టతను ధర్మపీఠం ఉపసభాపతి బ్రహ్మశ్రీ తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు వివరించారు. అమావాస్య, పౌర్ణమి, ఇతర పర్వదినాల్లో ఈ యాగశాలలో హోమ కార్యక్రమాలు నిర్వహించుకోవడం ద్వారా శ్రీ విశ్వకర్మ పరమాత్మ అనుగ్రహాన్ని పొందాలని నిర్వాహకులు భక్తులకు పిలుపునిచ్చారు.హోమక్రతువులో పాల్గొన్న పుణ్య దంపతులు, నిర్వాహకులు, ముఖ్య అతిథులను ధర్మపీఠం సంచాలకులు డా. ఓలేటి ఉమాసరస్వతి రమణ దంపతులు దుశ్శాలువాలతో సత్కరించారు.ధర్మపీఠం విస్తరణలో భాగంగా బాధ్యతల అప్పగింత రాష్ట్రవ్యాప్తంగా ధర్మపీఠం కార్యక్రమాల విస్తరణలో భాగంగా పలు ప్రాంతాలకు కన్వీనర్లను ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివకేశవరావు (శివశ్రీ) ప్రకటించారు.తెనాలి పట్టణ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం కన్వీనర్‌గా బ్రహ్మశ్రీ కమ్మరి బ్రహ్మాజీ నియమితులయ్యారు. మచిలీపట్నం కన్వీనర్‌గా బ్రహ్మశ్రీ సుతారి వెంకటాచార్యులను ప్రకటించారు.ఏలూరు జిల్లా



అర్చక పురోహిత సంఘ కన్వీనర్‌గా బ్రహ్మశ్రీ నాగ పాపాచార్యులను నియమించారు.ఈ కార్యక్రమంలో జ్యోతిష్య-వాస్తు సిద్ధాంతి గొల్లపల్లి కామేశ్వరరావు, ధర్మపీఠం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టేకి అమరశీతారామాచార్యులు, పరిసర గ్రామాల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణను ఆలయ ధర్మకర్త బ్రహ్మశ్రీ పుల్లూరి సోమశేఖరాచార్యులు వారి కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించారు.

## విఆర్ పురంలో వైస్సార్సీపీ మండల కమిటీ కమిటీ సమావేశం

-స్థానిక ఎన్నికలలో వైసీపీ సత్తా చాటాలి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

రంపచోడవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యురాలు నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశానుసారం రేఖపల్లి గ్రామంలో మాజీ మండల కన్వీనర్ పోడియం గోపాల్ అధ్యక్షతన వైస్సార్సీపీ మండల కమిటీ కమిటీ సమావేశంను శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మాజీ సర్పంచ్ పిట్టా రామారావు, మాచర్ల గంగయ్యలు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులు అన్ని స్థానాల్లో గెలుపొంది, ఎంపీపీ జడ్పీటీసీలను కైవసం చేసుకునే దిశగా కార్యకర్తలు అందరు సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని, నేటికీ ఒక్క కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి లేదని, మహిళలకు ఇస్తానన్న 1500 ఏమయ్యాయని, ఫ్రీ గ్యాస్ లేదని 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు కానీ ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత పోలవరం నిర్వాసితుల పట్ల ఈ మండలంలో కొంతమంది పాలక పక్ష నాయకులు వ్యవహరిస్తున్న విధానాల పట్ల ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని, రానున్న స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, అధికార ప్రతినిది మండల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శోభనాద్రి వేదశాస్త్ర పాఠశాల నూతన కార్యదర్శిగా సూరి హాసిని

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి శ్రీ శోభనాద్రి లక్ష్మీ నృసింహ స్వామి వేదశాస్త్ర పాఠశాల, మార్కండేయ సంస్కృత కళాశాల పునరుద్ధరణ సమితి కార్యదర్శి సూరి వెంకట సుబ్రహ్మణ్య లక్ష్మీనారాయణ శర్మ అకాల మరణం పట్ల పాఠశాల కార్యవర్గం సంతాపం తెలిపింది. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసింది. అనంతరం పాఠశాల నూతన కార్యదర్శిగా ఆయన జ్యేష్ఠ కుమార్తె సూరి హాసినిని కార్యవర్గం ఏకగ్రీవంగా నియమించింది.ఈ సందర్భంగా సూరి హాసిని మాట్లా డుతూ వేదశాస్త్ర పాఠశాలను క్రమపద్ధతిలో నిర్వహిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేం దుకు కార్యవర్గ సభ్యుల సూచనలు, సహకారంతో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తానని తెలిపారు.ఈ సమావేశంలో అధ్యక్షులు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ ఆచార్య శలాక రఘునాథ శర్మ, ఉపాధ్యక్షులు మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ దోర్బల ప్రభాకర శర్మ, పేర్వేల రఘు, ఉప కార్యదర్శి యల్లాజోస్యుల సుబ్రహ్మణ్య దొరై, సభ్యులు దేవులపల్లి మధుసూదన శర్మ, సురానేని పార్థసారథి పాల్గొన్నారు.



# నారాయణ ఎంబీఏ విద్యార్థులకు మెగా ఉద్యోగ ఎంపికలు

- ప్రముఖ విద్యా సాంకేతిక సంస్థల భాగస్వామ్యంతో నిర్వహణ..
- రూ.4 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు వార్షిక వేతన ప్యాకేజీలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

నారాయణ ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా ఉద్యోగ ఎంపిక కార్యక్రమంలో ప్రముఖ విద్యా సాంకేతిక సంస్థలు పాల్గొని విద్యార్థులకు ఉద్యోగ, శిక్షణ అవకాశాలను కల్పించాయి. వివిధ దశల్లో నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరి




చిన వారికి సంస్థల ఆధారంగా రూ.4 లక్షల నుంచి రూ.9 లక్షల వరకు వార్షిక వేతన ప్యాకేజీలు, శిక్షణ సమయంలో నెలకు రూ.18 వేల నుంచి రూ.35 వేల వరకు ప్రోత్సాహకాలు, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా ఎంబీఏ డీన్ డా. ధనంజయ్ గంగినేని మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉద్యోగానికి సిద్ధం చేయడమే లక్ష్యంగా ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ ఆధారిత శిక్షణ, శిక్షణా అవకాశాలను అందిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రధానాచార్యుడు డా. వి. రవి ప్రసాద్, డైరెక్టర్ డా. బి. దత్తాత్రేయ శర్మ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి పరిశ్రమలతో అనుసంధాన కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

నారాయణ కేంద్ర బృందం నిర్వహించిన ప్రత్యేక ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు రూ.8 లక్షల వార్షిక వేతన ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు లభించాయి. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎంబీఏ విభాగాన్ని యాజమాన్య ప్రతినిధి వై.వి. వినయ్ కుమార్ అభినందించారు.

# స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

చింతూరుస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ విభాగం ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మణిమాల గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాషకు,సరళత, సమానత్వం, ప్రజల నాడీకి దగ్గరగా ఉండేలా చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని, పండితులకే పరిమితమైన గ్రాంధిక భాషను కాదని, సామాన్యులు మాట్లాడే వాడుక భాషను ( వ్యవహారిక భాష ) సాహిత్యానికి, చదువుకు అనుకూలంగా మార్చాలని ఆయన




పోరాడారన్నారు. గిడుగు రామ్మూర్తి చేసిన కృషి వల్ల చదువు అందరికీ సులభంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రదేశంలో వ్యవహారకభాషా ఉద్యమానికి మూల పురుషుడు గిడుగు రామ్మూర్తి అని, పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి, సృజనాత్మకత శక్తి ఉన్న ప్రతి ఒక్కరికి విద్యను అందేలా చేశారని, శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు మన గిడుగు రామ్మూర్తి అనీ కొనియాడారు. తెలుగు విభాగధిపతి కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఆధునిక తెలుగు భాషానిర్మాతల్లో ముఖ్యుడని,ఉపాధ్యాయుడు, చరిత్ర, శాసన పరిశోధకుడు, వక్త, విద్యావేత్తని తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ జి.ఝాన్సీ, ఆర్ మౌనిక, జి.సాయికుమార్ బి. శ్రీనివాసరావు, కె.కీర్తి, ఆర్.కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా సంస్కృతులను కాపాడుకోవాలి

**ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ**

ప్రవాస భారతీయులు తమ పిల్లలకు తెలుగుతో పాటు మన సంస్కృతిని నేర్పిస్తున్నారని, మన దగ్గర మాత్రం ఆంగ్ల వ్యామోహం పెరుగుతోందని వి.కె.ఆర్. కళాశాల విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. అవస రాల కోసం ఇతర భాషలు నేర్చుకోవడం మంచిదేనని, అందుకోసం తెలుగు మూలాలను విస్మరించరాదన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గన్నవరం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన సభలో గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు సాహితీ సంగమం అధ్యక్షురాలు కోడే యామినీ దేవి అధ్యక్షత వహించగా, గ్రంథాలయ అధికారి కంచల నాగరాజు స్వాగతం పలికారు. తెలుగు భాషపై పిల్లల్లో తల్లిదండ్రులు ఆసక్తి పెంచాలని యామినీ దేవి సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కొల్లి సత్య జగదీశ్వరరావు, ఉడతా రామకృష్ణ, ధనియాల అప్పారావు మాట్లాడారు. ప్రజానాట్యమండలి గాయకులు రామినేని రవిబాబు, మల్లంపల్లి ఆంజనేయులు తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రతిబింబించే పాటలు ఆలపించారు. యడవల్లి శ్రీనివాసరావు, పి.ప్రసాద్, దొండపాటి ఉదయ్‌కుమార్, పిల్లి మహేష్, ఉపాధ్యాయులు, సాహితీ ప్రముఖులు, పాఠకులు పాల్గొన్నారు.ఇలా ఒకే పేరాగ్రాఫ్‌లో వార్తా శైలిని ఉంచి, అవసరం లేని వివరాలు తొలగించాను.



# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి

## -జిల్లా అభివృద్ధికి నూతన పరిశ్రమలు స్థాపించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 71,వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రవెూషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి గత సమావేశం నుంచి ఇప్పటి వరకు29 దరఖాస్తులు వచ్చాయని ఇందులో 18 ఆమోదించడం జరిగింది. వివిధ కారణాల వల్ల ఒక దరఖాస్తు రిజెక్ట్ చేయడం జరిగింది. గడువు లోపల పరిష్కరించాల్సిన 10 అర్జీలు వెంటనే క్లియర్ చేయాలన్నారు. జిల్లాలోని తిమ్మసముద్రం కళ్యాణదుర్గం తాడిపత్రి బుగ్గ



నందు నిర్మాణ దశలో ఉన్న భారీ అతి భారీ పరిశ్రమలను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యానవన శాఖకు సంబంధించి స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించాలన్నారు. నెడ్ క్యాప్ కు సంబంధించి నిర్మాణ దశలో ఉన్న 29 ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు ఈ ప్రాజెక్టులకు భూ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. బళ్లారి రోడ్డులో ఏపీఐఐసీకి సంబంధించి నిర్మాణ దశలో ఉన్న వివిధ పార్కులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాయదుర్గం నందు నిర్మించే హరి ఓం పైప్స్ ఇండస్ట్రీస్ కు సంబంధించిన పరిశ్రమకు వెంటనే భూ సమస్య పరిష్కరించాలని సంబంధిత తాసిల్దార్ కు సూచించారు. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులందరికీ త్వరగా రుణాలు మంజూరు చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. జిల్లాలో అరటి పళ్ళు, వేరుశనగ లు ఎక్స్పోర్ట్ చేయడానికి అనుకూలమైన వసతులు ఉన్నాయని ఇందుకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, ఎల్ డి ఎం మారుతి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జెడి, ఉద్యానవన శాఖ ఏడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నగర అభివృద్ధికి మరో ముందడుగు

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం నగరంలోని వివిధ వార్డుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు రూ.6.84 కోట్ల నిధులతో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి శనివారం భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించాము. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు



తెలుసుకుంటూ, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకువచ్చి నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నాము. బళ్లారి చౌరస్తాలో రైల్వే హైవే ఫ్లైఓవర్ కింద మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడే స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌కు భూమిపూజ నిర్వహించాము. లక్ష్మీనగర్, రాణినగర్, ఎస్‌బీఐ కాలనీ, హమాలి కాలనీ, హౌసింగ్ బోర్డు, చిల్డ్రన్స్ పార్క్ కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ, సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాము. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు, జేఎన్టీయూ మార్గంలోని బర్రెల గ్రౌండ్ అభివృద్ధి వంటి పనులను కూడా చేపడుతున్నాము అన్నారు. అనంతపురం నగరాన్ని సుందరంగా, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, కాంట్రాక్టర్ బుక్కరాయసముద్రం వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం

## -అదనపు జిల్లా జడ్జి వి.వెంకటేశ్వరరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అవసరం, అర్హత ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి వి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉపకారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీలు, ఏ ఏ నేరాలు చేసి కారాగారానికి వచ్చారు, న్యాయవాదులు ఉన్నారా, బెయిల్ మంజూర అయిందా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపకారాగారంలో అందుతున్న వైద్య సదుపాయాలు, భోజన సౌకర్యం, సిబ్బంది వైఖరి తదితర విషయాలపై ఆరా తీశారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు తెల్లకాగితంపై రాసి దరఖాస్తు చేసుకుంటే ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత, అవసరం ఉన్నవారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తప్పులు చేసి కారాగారాలకు రావడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడడంతో పాటు కుటుంబ గౌరవ మర్యాదలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. కారాగారం నుండి బయటకు వెళ్లిన తర్వాత తప్పులు చేయకుండా మార్పుతో కొత్త జీవితాన్ని ప్రారంభించి కుటుంబాలతో సంతోషంగా ఉండాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారధికారి హనుమప్ప, న్యాయవాది ఆశ, లోక్ అదాలత్ సిబ్బంది రాజు, నాయక్, పారా లీగల్ వాలంటీర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నిత్యం అప్‌డేట్ కావాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచేందుకు కృషి చేయాలి: డీఈఓ అయుబ్ హుస్సేన్

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండల పరిధి లో పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెరవలి లో నిర్వహిస్తున్న స్కూల్ కాంప్లెక్స్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై విద్యాబోధన,



విద్యార్థుల చేరికలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రతిరోజూ కొత్త విషయాలను నేర్చుకుంటూ, మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని. సూచించరూ.ఈ విద్యా సంవత్సరం నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఒకరోజు పాటు నిర్వహించడం వల్ల ఉపాధ్యాయులు తమ అనుభవాలను, బోధనా పద్ధతులను పరస్పరం పంచుకునేందుకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా టీచింగ్ ఎయిడ్స్‌ను వినియోగించి బోధనను మరింత ప్రభావవంతంగా చేయాలని డీఈఓ పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా వినూత్న బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముక్కర హరినాథ్, ఎంఈఓలు నరసింహరాజు, శివకుమార్, పెరవలి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగు బాషా దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణం లోని మునిసిపల్ ఓరియంటల్ పాఠశాలలో తెలుగు బాషా, క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. తెలుగు బాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ప్రముఖ మాండాలిక కవి సడ్లపల్లె చిదంబరరెడ్డి, కవి ఎం.సి. గంగాధర్, ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి హాజరై తెలుగు బాషా పుట్టు పూర్వోత్తరాలు , వ్యవహార బాషా ఉద్యమానికి గిడుగు రామముర్తి పోరాటం, వారి సేవలు స్మరించుకుని కొనియాడారు . తపన సాహిత్య వేదిక నిర్వహించిన కవితల పోటిల్లో విజేతలకు జ్ఞాపిక, నగదు బహుమతులను ఈ వేదిక నుండి బహుకరించారు. తెలుగు బాషా గొప్పదనాన్ని కీర్తిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాటలు పాడారు. రచయిత, ఉపాధ్యాయులు సిద్దగిరి శ్రీనివాస్అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో యువకవి గంగాధర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామాంజినేయులు, తెలుగు ఉపాధ్యాయులు నాగప్ప, మంజుల, వ్యాయామ ఉపాధ్యాయురాలు హేమలత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 60 లక్షల విలువ చేసే 40 తులాల బంగారు, 10 తులాల వెండి ఆభరణాలు, రూ. 1,49,500/- లక్షల నగదు స్వాధీనం ఆరుగురు అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**ధ్యాన మళ్లించి బస్సులలో ప్రయాణీకులు, మహిళలను లక్ష్యంగా చేసుకోవడం గుజిరీ ఏరుకొనే ముసుగులో తాళం వేసిన ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడం ఈ ముఠా వైనం ఇదివరకు గుత్తి, అనంతపురం, ఉరవకొండ ప్రాంతాలలో జరిగిన 13 దొంగతనం కేసులు ఛేదించిన గుత్తి అనంతపురం సిసిఎస్ పోలీసులు**

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురంలో మీడియా సమావేశం నిర్వహించి ఈ ముఠా అరెస్టు, కేసుల ఛేదన, రికవరీలపై వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ అరెస్ట్ అయిన నిందితుల వివరాలను శనివారం వెల్లడించారు. ఎరుకల రమణమ్మ, వయస్సు 46 సం., మారెమ్మ గుడి వీధి, రాయదుర్గం (గతంలో తిలక్ నగర్, గుంతకల్లు), ఎరుకల గంగమ్మ, వయస్సు 31 సం., మారెమ్మ గుడి వీధి, రాయదుర్గం, ఎరుకల సుంకమ్మ, వయస్సు 36 సం., మారెమ్మ గుడి వీధి, రాయదుర్గం, ఆనంద్, వయస్సు 27 సం., బి సి కాలనీ, మురడి గ్రామం, డి.హీరేహాళ్ మండలం, ఎరుకల సుంకమ్మ, వయస్సు 36 సం., ఆంజనేయస్వామి గుడి దగ్గర, కనేకల్ రోడ్డు, రాయదుర్గం, వనార్చి చిట్టెమ్మ, వయస్సు 43 సం., వీరారెడ్డి కాలనీ, గుత్తి (గతంలో: మారుతీ స్ట్రీట్, గుత్తి) రికవరీ చేసిన సొత్తు బంగారు ఆభరణాలు: 393 గ్రాములు (సుమారు 40 తులాలు) ?వెండి ఆభరణాలు: 100 గ్రాములు నగదు: 1,49,500/- మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ: సుమారు 60 లక్షలు ముఠా నేర శైలి ఇలా దృష్టి మళ్లించి చేసిన చోరీలు ఈ ఆరుగురి






ముఠాలో వనార్చి చిట్టెమ్మ బ్యాగ్ లిఫ్టింగు నేరాలలో దిట్ట. పాత నేరస్తురాలు. ఇటీవల అనంతపురం టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన ముఠా పాల్గొన్న నేరాలలో ఈమె కూడా ప్రధాన నిందితురాలు. ఆర్టీసీ బస్ స్టాండ్లు, రద్దీ ప్రాంతాలు, ఆటోల్లో ప్రయాణించే మహిళలు, వృద్ధులనే వనార్చి చిట్టెమ్మ ముఠా ప్రధానంగా లక్ష్యంగా చేసుకునేది. తన ముఠా సభ్యులతో కలిసి బస్సుల్లో, ఆటోలలో ప్రయాణికుల్లా నటిస్తూ గుట్టుచప్పుడు కాకుండా పర్సులు, బ్యాగులు కాజేసేవారు. తోటి ప్రయాణికులను కాళ్లతో తొక్కుతూ ఆటంకం కలిగిస్తూ వారి ధ్యాస మళ్లించి బ్యాగులు హ్యాండ్ బ్యాగుల్లోని విలువైన ఆభరణాలను దోచుకునేవారు. ప్రస్తుతం అరెస్టయిన ఆరుగురిలో మిగితా ఐదుగురైన ఎరుకల రమణమ్మ, ఎరుకల సుంకమ్మ, ఎరుకల గంగమ్మ, ఇంకో ఎరుకల సుంకమ్మ, ఆనంద్ లు సమీప బంధువులు, పరిచయస్తులు. ఈ ఐదుగురు సులువుగా డబ్బు సంపాదించాలని ముఠాగా ఏర్పడి ఇళ్ల దొంగతనాలు ఎంచుకున్నారు. గుజరీ (పాత వస్తువులు) ఏరుకునే ముసుగులో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి ఆ ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. గుత్తి, అనంతపురం, ఉరవకొండ ప్రాంతాలలో జరిగిన 13 దొంగతనాల కేసులు ఛేదన ఈ ఆరుగురి ముఠా అరెస్ట్‌తో గుత్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని 11 కేసులు, అనంతపురం టౌన్, ఉరవకొండ పోలీస్ స్టేషన్లలో నమోదైన ఒక్కో కేసు చొప్పున మొత్తం 13 కేసుల్లో పోలీసులు పురోగతి సాధించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందనలు అదనపు ఎస్పీ ఎం.నాగభూషణం, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో కేసులను వేగంగా ఛేదించిన గుత్తి, రామారావు, సి సి లు ఇన్స్పెక్టర్లు శేషగిరి, ఇన్స్పెక్టర్ జయపాల్ రెడ్డి, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, తులశన్న మరియు సిబ్బంది హెచ్ సి లు విక్టర్ రాజ్ కుమార్, జయకర్, తిరుమలయ్య, పిసిలు రంజిత్ కుమార్, బాలక్రిష్ణ, వీరయ్య, డబ్ల్యూపిసి - లక్ష్మీ బాయి, గుత్తి పోలీస్ స్టేషన్ సురేష్, ఐ. అమీర్ ఖాన్, సిబ్బంది హెచ్ సి-కిషోర్, పి సి లు-సురేంద్ర కుమార్, భాషా, డబ్ల్యూ పి సిలు- మీనాక్షి, చంద్రకళ, మహాలక్ష్మి, రేవతిలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను ప్రతిఘటించాలి

## -యుటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని యుటియుసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో శనివారం జరిగిన యుటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లతోపాటు పారిశ్రామిక వివాదాలకు సంబంధించి సుప్రీంకోర్టులో కొనసాగుతున్న కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలిపారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ



భద్రత, వేతనాలు, సామాజిక భద్రతకు నష్టం కలిగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్మిక చట్టాలను సరళీకరణ పేరుతో యాజమాన్యాలకు అనుకూలంగా మార్చడం వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పారిశ్రామిక వివాదాల పరిష్కారంలో కార్మికులకు న్యాయం జరిగేలా న్యాయపరమైన పోరాటాలను కూడా కొనసాగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని సైతం కుదేలు చేసే విధంగా అమెరికాకు అనుకూలమైన స్వేచ్ఛా వాణిజ్య విధానాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోందని ఆయన విమర్శించారు. ఇటువంటి విధానాల వల్ల దేశీయ వ్యవసాయ రంగం, రైతులు, వ్యవసాయ ఆధారిత కార్మికులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కార్మిక, కర్షక వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు సంఘటితంగా, ఐక్యంగా పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటియుసి కేంద్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతోపాటు ఆర్ఎస్‌పి కేంద్ర కార్యదర్శి మనోజ్ పట్టా, కేరళలోని కొల్లం లోక్‌సభ సభ్యులు కె.ఎం. ప్రేమ్ చంద్రన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. దేశంలో కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను మరింత విస్తృతం చేయాలని సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు.

# అమ్మ వంటి తెలుగు భాషను మరవరాదు

## -కంప్యూటర్ యుగంలో ఇంగ్లీష్ విద్య అవసరమే..-కవి, రచయిత సడ్లపల్లి చిదంబరరెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అమ్మ వంటి తెలుగు భాషను ఎప్పటికీ మరవరాదని, మాతృభాషపై ప్రతి ఒక్కరికీ అభిమానం, అవగాహన ఉండాలని కవి, రచయిత సడ్లపల్లి చిదంబరరెడ్డి పేర్కొన్నారు. కంప్యూటర్ యుగంలో ఇంగ్లీష్ విద్య అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరించరాదని సూచించారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని శనివారం హిందూపురంలోని వివిధ విద్యాసంస్థల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనం, గిడుగు రామమూర్తి సేవలను వక్తలు గుర్తుచేశారు. పీకేఎస్ఆర్ మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సడ్లపల్లి చిదంబరరెడ్డి, కవి ఎంసీ గంగాధర్, ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి





పాల్గొన్నారు. తెలుగు భాష పుట్టుపూర్వోత్తరాలు, వ్యవహారిక భాషా ఉద్యమంలో గిడుగు రామమూర్తి చేసిన పోరాటాన్ని వివరించారు. తపన సాహిత్య వేదిక నిర్వహించిన కవితల పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుగు భాష గొప్పతనాన్ని కీర్తిస్తూ పాటలు ఆలపించారు. రచయిత, ఉపాధ్యాయుడు సిద్ధగిరి శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కాగా పాంచజన్య పాఠశాలలో అధ్యక్షులు డా. పి.ఎస్. శ్రీనివాసులు, కరస్పాండెంట్ డి.ఎస్. నందకుమార్ తెలుగు భాషా దినోత్సవాన్ని ప్రారంభించారు. మాతృభాషకు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యేక స్థానం ఉందని, విద్యార్థులు తెలుగును చక్కగా నేర్చుకుని భాషాభివృద్ధికి తోడ్పడాలని డా. శ్రీనివాసులు సూచించారు. యూకేజీ విద్యార్థినులు లైబా, అయేషా, షాలిని, సహస్ర, అక్షయ, వైష్ణవి ప్రదర్శించిన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, సహాయ ప్రధానోపాధ్యాయులు శశికళ, సతీష్‌కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేణు విద్యావిహార్‌లో కరస్పాండెంట్ వేణుగోపాల్ మాట్లాడుతూ, తెలుగు భాష పిల్లలకు అమ్మ వంటిదని, ప్రతి ఒక్కరూ మాతృభాషను నేర్చుకోవాలన్నారు. నన్నయ, ఎర్రన, ధూర్జటి, శ్రీకృష్ణదేవరాయలు, గిడుగు వెంకట రామమూర్తి వంటి కవులు, రచయితల గురించి తెలుసుకుని వారి రచనలను చదివి ఆస్వాదించాలని సూచించారు. విద్యార్థులు తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్నారు. ఇకపోతే ఎస్‌డీజీఎస్ కళాశాలలో ప్రిన్సిపాళ్లు డాక్టర్ పోలయ్య, డాక్టర్ ఎ. నాగేంద్రకుమార్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి వ్యవహారిక భాషను విద్య, రచనల్లోకి తీసుకురావడానికి జీవితాంతం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త, భాషాశాస్త్రవేత్త అని వక్తలు కొనియాడారు. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధతో తెలుగు భాషను అనుసంధానం చేస్తే ప్రపంచ భాషలతో సమానంగా తెలుగుకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి. రాజన్న, ఫిజికల్ డైరెక్టర్ హేమంత్‌కుమార్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఎం.ఆర్. ఫణీంద్ర, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న తెలుగుతల్లి వేషధారణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని హిందూపురం సమీపంలోని వెలిదడకల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిబాయి తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేశారు. అలాగే తెలుగు భాషాభివృద్ధి కోసం గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా చిన్నారి దేవాన్షిక తెలుగు తల్లి వేషధారణతో అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రం అంజన్న భక్తులకు భారీ అన్నదానం

### - శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు



ప్రజాభూమి, వేంపల్లె

రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం శ్రావణమాసం మూడో శనివారం వేంపల్లె పట్టణంలోని కడప రోడ్డు హనుమాన్ జంక్షన్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల సహకారంతో గండి క్షేత్రం మాజీ పాలకమండలి సభ్యుడు పసుపులేటి బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గండి క్షేత్రానికి వెళ్లే భక్తులకు నిర్వాహకులు భోజనం వడ్డించారు. శ్రావణమాసంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్తున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్నేళ్లుగా దాతల సహకారంతో ప్రతి శ్రావణమాసం మూడో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పసుపులేటి బాబు తెలిపారు. భక్తులకు సేవ చేయడం ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏటీఎం ప్రసాద్, కిషోర్, పసుపులేటి గంగులయ్య, రామగంగాధర్ (చిన్నా) , సుబ్బారెడ్డి, రామాంజనేయ రెడ్డి, మల్లికార్జున, చరణ్, కోనేటి నారాయణ, టి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### సీబీఆర్ కుడి కాలువకు చిత్రావతి నుంచి నీటి విడుదల: మారెడ్డి జోగిరెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిత్రావతి నుంచి సీబీఆర్ కుడి కాలువకు కూటమి ప్రభుత్వం నీటిని విడుదల చేసిందని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పది రోజుల పాటు నిరంతరంగా నీటిని విడుదల చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతుల పంటలకు సకాలంలో నీరు అందేలా చూడటమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రైతుల సాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా సద్వినియోగం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాగునీటి వ్యవస్థను కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తోందని తెలిపారు.రైతుల సంక్షేమం, సాగునీటి భద్రత, పంటలకు నీటి భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జోగిరెడ్డి గారు స్పష్టం చేశారు.సీబీఆర్ రైట్ కెనాల్ పరిధిలోని రైతులు ఈ నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సంచార జాతులు సంస్కృతికి వారధులు

### - సంచార జాతుల సమస్యల పరిష్కారానికి సభలు

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్




ప్రజాభూమి, వేంపల్లె

సంచార జాతులు దేశ సంస్కృతి, సంప్రదాయాలకు వారధులుగా నిలుస్తున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో తిరుపతి, రాజమండ్రి, విజయవాడ, అనంతపురం, అనకాపల్లిలో నిర్వహించనున్న సంచార, అర్ధసంచార, విముక్త జాతుల దినోత్సవ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. సంచార జాతులు దేశవ్యాప్తంగా పర్యటిస్తూ కళలు, ఆచార సంప్రదాయాలకు జీవం పోశారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో పాటలు, కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని చెప్పారు. జిల్లాలోని వివిధ సంచార జాతులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వారి సమస్యల పరిష్కారానికి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థిర నివాసం, విద్యావకాశాలు, కళలకు గుర్తింపు, వారసత్వానికి గౌరవం కల్పించాలనే వారి ఆకాంక్షల సాధనకు ఈ సభలు దోహదపడతాయని అన్నారు. సంచార జాతుల వారందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రవి యాదవ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు




ప్రజా భూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.వి. రామకృష్ణ తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా జరుపుకుంటారని తెలియజేశారు. అలాగే తెలుగు అజంత భాష అని అచ్చుతో అంతమయ్యే భాష మన తెలుగు భాష అని తెలియజేశారు. అంతేకాకుండా తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని అందులోని మాధుర్యాన్ని తెలియజేయడం జరిగింది. ఆధునిక కాలంలో ఆంగ్లభాషకి ఇస్తున్న ప్రాధాన్యం వల్ల చాలామంది తెలుగు మాట్లాడడానికి వెనకంజ వేస్తున్నారు. ఏ భాష నేర్చుకున్నా మన మాతృభాష అయిన తెలుగు భాషను మాత్రం ఎప్పుడూ మర్చిపోకూడదు. ఇంట్లో బడిలో తెలుగులో మాట్లాడడానికి గర్వపడదాం మన సంస్కృతిని భాషను కాపాడుకుందాం అని తెలియజేశారు.తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల చేత నృత్యాలు ,పాటలు, పద్యాలు మరియు నాటికల ద్వారా తెలుగు భాష గొప్పతనాన్ని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అందరూ పాల్గొని ఘనంగా నిర్వహించారు.

## కరెన్సీ నోట్లతో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి నేత్రపర్వ అలంకరణ

### - ధన సంపన్న శేషపర్యంక అలంకారంలో స్వామివారి దర్శనం



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న స్థానిక పట్టణంలోని కడప రోడ్డులో ఉన్న శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ధన సంపన్న శేషపర్యంక అలంకరణను వైభవంగా నిర్వహించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ పీవీ. రమణ, ఈఓ కె. సుభాష్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు తిరుమల వేణు ఆధ్వర్యంలో ఈ విశేష అలంకరణ చేపట్టారు. భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కరెన్సీ నోట్లతో (రూ.10, రూ.20, రూ.50, రూ.100, రూ.500) పట్టు పంచె కట్టు, సుందర హారాలు, మకర తోరణం, నేపథ్య అలంకరణలను కళాత్మకంగా తీర్చిదిద్దారు. కరెన్సీ నోట్లతో రూపొందించిన అలంకరణల మధ్య ధన సంపన్న శేషపర్యంక అలంకారంలో స్వామివారి దివ్యమంగళ స్వరూపం భక్తులకు కనువిందు చేసింది. ఈ విశేష అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస మూడో శనివారం ఘనంగా స్వామివారి కల్యాణోత్సవం

### - భక్తులతో కిటకిటలాడిన ఎద్దులకొండ ఆలయం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పాపాగ్ని నది తీరంలోని ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి (శ్రీ వెంకటేశ్వర స్వామి) దేవస్థానంలో శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా స్వామివారి, అమ్మవారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో, చైర్మన్ పి.వి. రమణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి), తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు. అన్నదాన కార్యక్రమానికి పులివెందుల పట్టణానికి చెందిన ఎద్దుల కొండయ్య, ఆయన ధర్మపత్ని రమాదేవి, కుటుంబ సభ్యులు రూ.50 వేల విరాళాన్ని అందజేశారని కార్యనిర్వహణాధికారి సుభాష్ తెలిపారు. కల్యాణోత్సవ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు నాగశెట్టి సునీల్, అద్దంకి రామయ్య, తప్పెట వరాలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామికి విశేష పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పార్నపల్లి రోడ్డులోని కోతి సమాధి అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మూడవ శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు సిద్ధ లింగస్వామి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, సింధూర పూజ, అష్టోత్తరం నిర్వహించి స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు.శ్రావణమాసంలో ప్రతి శనివారం, మంగళవారం విశేష పూజలు జరుగుతాయని నిర్వాహకులు శ్రీనివాసన్ రెడ్డి తెలిపారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## వైద్య సేవల్లో వైఎస్సార్ కడప జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి - డీఎంహెచ్‌వో డా. పి. యుగంధర్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మండలం ఎర్రబల్లి కొత్తపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్‌ను డీఎంహెచ్‌వో డా. యుగంధర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినిక్‌లో వైద్య సేవలు, వ్యాక్సినేషన్, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. టీకాలు వేయించుకుంటున్న గర్భిణులతో మాట్లాడి టీకాల ప్రాధాన్యతపై ఆరా తీశారు.అనంతరం మాతా-శిశు సంరక్షణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ప్రతి కేంద్రంలో నాణ్యమైన సేవలు, సిబ్బంది సమయపాలన, మందుల లభ్యత తప్పనిసరి అని ఆదేశించారు.గర్భిణుల నమోదు, పరీక్షలు, చిన్నారులకు వ్యాక్సినేషన్ లో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రభుత్వ లక్ష్యాలను 100% సాధించాలని సూచించారు. జిల్లాను వైద్య సేవల్లో అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని అంజన్నకు ప్రత్యేక పూజలు

### - శ్రావణ శనివారం సందర్భంగా ఆకుపూజ, పంచామృతాభిషేకం



ప్రజాభూమి, సిద్ధవటం: వానదేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సిద్ధవటం మండలం రామస్వామిపల్లె సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అంజన్నకు ఆకుపూజ, పంచామృతాభిషేకం నిర్వహించి, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. మహిళలు, భక్తులు కోలాటాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గండి క్షేత్రంలో భక్తుల రద్దీ

### - శ్రీ వీరాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు- పోలీసుల పటిష్ట బందోబస్తు



ప్రజాభూమి, చక్రయపేట

రాయలసీమలో ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు తరలివచ్చి గండి శ్రీ వీరాంజనేయ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారని ఆలయ సహాయ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. శ్రీ వీరాంజనేయ స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పాపాగ్ని నది తీరాన కొలువైన గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆర్కే వ్యాలీ సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సై శ్రీప్రియ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ల నిర్వహణను పోలీసులు పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తెలిపారు. త్వరితగతిన దర్శనం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దేవస్థానం తరఫున క్యూ లైన్లలో భక్తులకు తాగునీటి పంపిణీతోపాటు నిత్యాన్నదాన పథకం ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా దేవస్థానం సిబ్బంది సేవలందించారు.



## మాధవి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాధవరం-1 యువత, చేనేత కార్మికులు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి జన్మదినం సందర్భంగా మాధవరం-1 గ్రామానికి చెందిన యువత, చేనేత కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా మాధవి రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రావతి భావనారాయణ చేనేత సంఘం సొసైటీ చైర్మన్ జింకా శ్రీనివాసులు, మాజీ వార్డు సభ్యులు ఉక్కడాల శివ, టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, డా. లక్ష్మీనారాయణ, జొన్నాదుల శ్రీనివాసులు, జింకా ఓబులేసు, బిట్టా రాజేంద్ర, మాజీ డీలర్ గొట్టిముక్కల సుబ్బరాయుడు, జానపాటి సుబ్బరాయుడు, జానపాటి సాయి తేజ, కత్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున జ్ఞాపకార్థం నిరుపేద రోగులకు అల్పాహారం

### -పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం మాధవరం--1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు కీ.శే. పాలూరు నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆయన అన్నయ్య పాలూరు మల్లికార్జున ఆధ్వర్యంలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో శనివారం కడప నగరంలోని రిమ్స్ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేద రోగులు, యాచకులు, నిరాశ్రయులు 150 మందికి ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ.. నాగార్జున జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నాగార్జున ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పుట్టినరోజు, ఇతర ప్రత్యేక సందర్భాలను ఆడంబరాలకు దూరంగా సేవా కార్యక్రమాలకు వినియోగించి నిరుపేదలు, నిరాశ్రయులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగార్జున కుటుంబ సభ్యులు పాలూరు మల్లికార్జున, రేవంత్ కుమార్, సేవా సంస్థ సభ్యులు కానల ఈశ్వరయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల పరిరక్షణకు దళిత రైతుల నిరాహార దీక్ష

### -దీక్షలకు అనుమతివ్వాలని అధికారులకు వినతి



ప్రజాభూమి, సిద్ధవటం: తమ భూముల పరిరక్షణకు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మాధవరం--1 ఎస్‌కేఆర్ నగర్‌కు చెందిన దళిత రైతులు శనివారం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రైతుల వివరాల మేరకు.. 2013లో భూ అసైన్మెంట్ కమిటీ ద్వారా పెద్దపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 937లో 1147 నుంచి 1162 వరకు ఉన్న భూముల్లో 70 దళిత కుటుంబాలను హక్కుదారులుగా అధికారులు గుర్తించి ధ్రువీకరించారని తెలిపారు. అయితే ప్రస్తుతం కొంతమంది తమ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సమస్యను పరిష్కరించి తమ భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం నుంచి సిద్ధవటం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. దీక్షలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. తమ పోరాటానికి ప్రజలు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని దళిత రైతులు కోరారు.

## లిఖిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆహార పట్లాలు పంపిణీ

### -80 మంది పేదలు, నిరాశ్రయులకు అన్నదానం



ప్రజాభూమి, సిద్ధవటం: పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నూకల శ్రీనివాసులు కుమార్తె నూకల శాన్వి శ్రీ పుట్టినరోజు సందర్భంగా లిఖిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఒంటిమిట్టలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలోని యాచకులు, అనాథలు, నిరాశ్రయులు 80 మందికి మధ్యాహ్న భోజనాన్ని ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకను సామాజిక సేవకు ఉపయోగిస్తూ పేదలకు అన్నదానం చేయడం ద్వారా శాన్వి శ్రీ కుటుంబ సభ్యులు మానవతా విలువలను చాటారని పలువురు అభినందించారు. ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలకు వినియోగించడం ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తి పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లిఖిత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రాటాల రామయ్య, నూకల వెంకట మోక్షజ్ఞ, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కారు--ద్విచక్ర వాహనం ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు



ప్రజాభూమి, సిద్ధవటం: కడప--చెన్నై జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సిద్ధవటం మండలం కనుమలోపల్లి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కోడూరు నుంచి ఆరుగురు కారులో కడప సమీపంలోని పాలకొండ్రాయుడు స్వామి దర్శనానికి వెళ్తుండగా, డ్రైవర్ గిరిబాబు అతివేగంగా కారు నడుపుతూ ఎదురుగా ఎలక్ట్రిషన్ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కడపకు చెందిన వెంకట కార్తీక్, సయ్యద్ వల్లి అనే ఇద్దరిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఇద్దరికీ బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, సిద్ధవటం ఎస్సై హారిక, హైవే పెట్రోలింగ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదంపై పోలీసులు విచారణ చేపట్టారు.

# పేదల కన్నీళ్లు అధికారులకు కనిపించడం లేదా?

## పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించుకున్న వారినే ఖాళీ చేయమనడం దారుణం

## 20 నిరుపేద కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయాలి: ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో దశాబ్దాలుగా నివసిస్తున్న 20 నిరుపేద కుటుంబాలను ఇళ్లు ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం దారుణమని, వారికి తక్షణమే న్యాయం చేయాలని ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ డిమాండ్ చేశారు. 1970లో రోడ్డు నిర్మాణం కోసం స్థలాన్ని ఖాళీ చేయాలని ప్రభుత్వం సూచించిన అనంతరం, 1984లో కరకంబాడి పరిధిలోని సర్వే నంబర్లు 118, 116లో నిరుపేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేశారని బాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను నమ్ముకుని పేదలు అప్పులు చేసి సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించుకున్నారని, విద్యుత్ కనెక్షన్లు పొందడంతో పాటు ఏళ్లుగా ఇంటి పన్నులు చెల్లిస్తూ అక్కడే నివసిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత ఇళ్లు ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు ఒత్తిడి చేయడం పేదల జీవితాలతో చెలగాటం ఆడటమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా, సమస్యను ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని విమర్శించారు. తమ వద్ద ఉన్న పట్టాలు, ఇంటి పన్నుల రశీదులు, విద్యుత్ బిల్లులు చూపించినా సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో 20 నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన డీఆర్వో నరసింహులు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాల ఆధారంగా ఇళ్లు నిర్మించుకుని, ఏళ్లుగా పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న పేద కుటుంబాల విషయంలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని బాలకృష్ణ కోరారు. ఇళ్లను ఖాళీ చేయించే చర్యలను నిలిపివేసి, అవసరమైతే భద్రమైన ప్రత్యామ్నాయ పునరావాసం కల్పించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించి 20 నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని బాలకృష్ణ కోరారు. పేదలకు న్యాయం జరిగే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడమే లక్ష్యం




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
అవసరంలో ఉన్న నిరుపేదలు, అనాథలు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఎం.పీ. చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ ఎం. నాగేంద్ర, ఎం. ఏ. పేర్కొన్నారు. ఎం.పీ. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నడవలేని బాలుడికి అవసరమైన వస్తువులను అందజేశారు. బాలుడి పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ ప్రతినిధులు స్పందించి, అతనికి అవసరమైన సామగ్రిని సమకూర్చి అందించారు. ఈ సందర్భంగా బాలుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సమయంలో తమ ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ ఎం. నాగేంద్ర మాట్లాడుతూ.. సమాజంలో ఆపదలో ఉన్న వారికి, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు తమవంతు సహాయంఅందించాలనే ఉద్దేశంతో ఎం.పీ. చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా వైద్య సహాయం అవసరమైన పేదలకు, దివ్యాంగులకు, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. సేవా కార్యక్రమాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర సేవా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత మంది నిరుపేదలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, సమాజ సేవలో ముందుకు సాగుతామని ఎం. నాగేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి లోని కోనేరులో పురాతన కాళికాదేవి విగ్రహం లభ్యం..!



ప్రజా భూమి ప్రతినిది, చంద్రగిరి:
చంద్రగిరి లోని స్వర్ణముఖి నది ఒడ్డున ఆనుకొని ఉన్న శ్రీ బ్రహ్మంగారి దేవాలయం ఆవరణలో ఉన్న కోనేరు మరమ్మత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో కోనేరులో పేరుకుపోయిన మట్టి వ్యర్థాలను తొలగిస్తుండగా ఉగ్రరూపం లోని కాళికాదేవి విగ్రహం బయటపడింది. విగ్రహం పురాతనమైనదా? పంచలోహాలతోనే తయారైందా? దాని చారిత్రక ప్రాధాన్యత ఏమిటనే విషయాలను సంబంధిత పురావస్తు, దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించాల్సి ఉంది. విగ్రహం లభ్యమైన విషయాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లారు. కోనేరు వద్ద విగ్రహం బయటపడిందన్న విషయం తెలుసుకున్న స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని ఆసక్తిగా పరిశీలించారు. ఇంతటి ఉగ్రరూపంలో ఉన్న పురాతన విగ్రహాన్ని ఇంతకుముందు తాము ప్రత్యక్షంగా చూడలేదని పలువురు స్థానికులు తెలిపారు. విగ్రహం లభ్యమైన నేపథ్యంలో అధికారులు వెంటనే ఆ ప్రదేశాన్ని పరిశీలించి, విగ్రహం చారిత్రక నేపథ్యం, నిర్మాణ కాలం తదితర వివరాలను అధికారికంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

## భీమవరం చిన్న రామాపురం సేసాపురం గ్రామాల వైపు ఏనుగుల గుంపు వచ్చే అవకాశం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలంలోని భీమవరం చిన్న రామాపురం శేసాపురం గ్రామాల వైపు ఏనుగుల సంచారంపై అటవీ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరిక జారీ చేశారు. భాకరాపేట ఘాట్ రోడ్డు దాటి ఏనుగుల గుంపు అటవీ ప్రాంతం వైపు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. ఏనుగుల గుంపు భీమవరం, చిన్నరామాపురం, శేషాపురం గ్రామాల వైపు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర గ్రామాల రైతులు, ప్రజలు రాత్రివేళల్లో అత్యవసరం అయితే తప్ప పొలాల వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. పంటలను కాపాడుకునేందుకు రాత్రివేళల్లో పొలాల వద్ద కాపలా ఉండే రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏనుగుల గుంపు కనిపించినా, వాటి కదలికలను గుర్తించినా వాటి దగ్గరకు వెళ్లకుండా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఏనుగులను తరిమే ప్రయత్నం చేయడం, వాటిని రెచ్చగొట్టడం వంటి చర్యలకు పాల్పడవద్దని అటవీ శాఖ అధికారులు ప్రజలను హెచ్చరించారు. ఏనుగుల సంచారం నేపథ్యంలో గ్రామాల పరిసర ప్రాంతాల్లో అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఆవుల పుష్పమ్మ భౌతికకాయానికి ఘన నివాళులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
ఆవుల వంశీ మాతృమూర్తి ఆవుల పుష్పమ్మ ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పుష్పమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగత ఆవుల పుష్పమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని వేదనను తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రార్థించారు.

## చిరంజీవి సంజనకు బలిజ సేవా ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.
సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట పట్టణానికి చెందిన కళ్యాణం శ్రీనివాసులు గారి కుమార్తె చిరంజీవి సంజన పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తూ, యోగానంద ఇన్‌స్టిట్యూట్‌లో ట్యూషన్ తీసుకొని 600 మార్కులకు 558 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా ఆమెను బలిజ సేవా ఫౌండేషన్ సభ్యులు అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థిని సంజన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యాభ్యాసానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు బలిజ సేవా ఫౌండేషన్ (దీూఫీ) తరఫున రూ.10,000 విద్యా ఫీజు సహాయాన్ని దీూఫీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, నాయుడుపేట బలిజ సంఘం అధ్యక్షులు పగడాల శివ ప్రదీప్ గారు మరియు హంస పృథ్వీచందు గారు సంజన కుటుంబ సభ్యులకు వారి నివాసం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితులు ఏ విద్యార్థి చదువుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో బలిజ సేవా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. సంజన ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి ముకుంద కలి చరణ్ (ప్రభుత్వ వెటర్నరీ డిపార్ట్‌మెంట్), తాటిపర్తి ఉమా మహేశ్వరి (యోగానంద ఇన్‌స్టిట్యూషన్ కరస్పాండెంట్), వక్కలక్కుల సునీతమ్మ, బారు హరి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ బలిజ సేవా ఫౌండేషన్ అందిస్తున్న సేవలను పలువురు అభినందించారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం

## ఎమోషనల్ ఫిట్‌నెస్‌తో సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి : డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు

## నిద్ర, పోషకాహారం, వ్యాయామం, ప్రాణాయామం.. ఆరోగ్యానికి మూల కారణం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్






ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరమని ప్రముఖ ప్రకృతి వైద్య ఆరోగ్యనిపుణులు మరియు ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక మహతి ఆడిటోరియంలో హెల్త్ కేర్ మరియు డిజిటల్ వెల్నెస్ పై ప్రముఖ ప్రకృతి వైద్య ఆరోగ్యనిపుణులు మరియు ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వైద్య ఆరోగ్యనిపుణులు మరియు ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక దృఢత్వం, డిజిటల్ వెల్‌నెస్‌పై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. తిరుపతిలో నిర్వహిస్తున్న రెండు రోజుల అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, వారి భవిష్యత్తుకు చక్కటి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. డిజిటల్ వెల్‌నెస్, ఎమోషనల్ ఫిట్‌నెస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వచ్చిన బాలకృష్ణను సభకు పరిచయం చేస్తూ, ఐఐటీ విద్యార్థులకు శిక్షణ అందించిన అనుభవం ఉన్న ఆయన సూచనలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు యోగా మాస్టర్ గా వ్యవహరిస్తున్న డాక్టర్ బైరి శ్రీనివాసరావును కూడా సభకు పరిచయం చేసి, విద్యార్థులకు యోగా, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించేందుకు వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ ప్రకృతి వైద్య ఆరోగ్య నిపుణులు డా. మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ప్రివెంటివ్ హెల్త్‌కేర్ మరియు డిజిటల్ వెల్‌నెస్ అంశాలపై నిర్వహిస్తున్న రెండు రోజుల అవగాహన సదస్సు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుత జీవనశైలి, కుటుంబం, సామాజిక పరిస్థితుల కారణంగా చిన్న వయసులోనే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఆధునిక జీవనశైలి ప్రభావంతో ఆరోగ్యకరమైన సాంప్రదాయ అలవాట్లకు దూరమవుతున్నందున ఊబకాయం, రక్తపోటు తదితర సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స పొందడం కంటే ముందస్తు ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టాలని, శారీరక ఆరోగ్యంతో పాటు ఎమోషనల్ ఫిట్‌నెస్, ఐక్యూ, ఆరోగ్యకరమైన మానవ సంబంధాల ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. సదస్సులో నిపుణులు అందించే సూచనలను రోజువారీ జీవితంలో అలవాట్లుగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్నతనం నుంచే జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండి, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన నిద్ర, తగినంత నీరు, సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన శారీరక వ్యాయామం, పరిశుభ్రమైన జీవనశైలి, ప్రశాంతమైన ఆలోచనలు, ప్రాణాయామం వంటి మంచి అలవాట్లను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. మానసిక దృఢత్వం పెంపొందించుకోవడం ద్వారా క్లిష్ట పరిస్థితులను ప్రశాంతంగా ఎదుర్కొని విజయాన్ని సాధించవచ్చని కలెక్టర్ అన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్న వయసు నుంచే అలవరుచుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు సూచించిన సూత్రాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పాటించి, ఆరోగ్యకరమైన మరియు విజయవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. రెండు రోజుల అవగాహన కార్యక్రమాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకుని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ పరీక్షకు పటిష్ట బందోబస్తు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు:
ఈ రోజు చిత్తూరు జిల్లాలో నిర్వహించనున్న నీట్ పీజీ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. చిత్తూరులో ఎస్ వి సెట్ కాలేజీ, పలమనేరు మదర్ థెరిస్సా కాలేజీ, కుప్పంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ, ద్రవిడియన్ యూనివర్సిటీలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నీట్ పీజీ పరీక్ష జరగనుంది. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 594 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షను ప్రశాంతంగా రాసి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి సవాలు కొత్త అవకాశాన్ని తీసుకురాగలదని, పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం సాధ్యమని సూచించారు.

విద్యార్థులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు

అభ్యర్థులు తమ నీట్ పి జి అడ్మిట్ కార్డు కలర్ ప్రింటవుట్‌తో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాస్‌పోర్ట్ వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావాలి. పరీక్షా కేంద్రానికి కనీసం ఒక గంట ముందుగానే చేరుకోవాలి. పరీక్షకు నీలిరంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుంది. సాంప్రదాయ, సాంస్కృతిక లేదా మత విశ్వాసాలకు సంబంధించిన వస్తువులు ధరించి వచ్చే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కనీసం రెండు గంటల ముందే చేరుకోవాలి. దీనివల్ల భద్రతా తనిఖీలను పూర్తి చేసి పరీక్షకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడవచ్చు.

పరీక్షా కేంద్రాల్లో నిషేధిత వస్తువులు

మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, పెద్ద కవర్లు, బ్యాగులు, చేతి గడియారాలు, జ్యువెలరీ తదితర వస్తువులను పరీక్షా కేంద్రంలోకి తీసుకురావడం నిషేధం. ఆహార పదార్థాలు, నీళ్ల బాటిళ్లు లేదా ఇతర ద్రవ పదార్థాలను కూడా అనుమతించరు. నిర్ణీత సమయం తర్వాత ఆలస్యంగా వచ్చే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. సాంప్రదాయ, సాంస్కృతిక లేదా మత విశ్వాసాలకు సంబంధించిన వస్తువుల్లో అనుమానాస్పద పరికరాలు ఉన్నట్లు గుర్తిస్తే వాటిని పరీక్షా హాలులోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ఎవరైనా పరీక్షా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఎంతో విలువైనదని, అందువల్ల నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసి విజయాన్ని సాధించాలని సూచించారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి ‘అమరావతి ఛాంపియన్‌షిప్’ పోటీలు

### క్రీడా రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని విస్తృతం చేసి, యువతలోని ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ‘అమరావతి ఛాంపియన్‌షిప్’ క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథులుగా, తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ముందుగా హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడా రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ క్రీడలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలు, సూచనల మేరకే రాష్ట్ర రాజధాని ‘అమరావతి’ పేరును ఈ ఛాంపియన్‌షిప్‌కు పెట్టినట్లు తెలిపారు. అమరావతి బ్రాండ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంతో పాటు రాష్ట్రంలోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు, జట్లకు అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడాకారుల ప్రతిభ, క్రమశిక్షణను అతిథులు అభినందించారు.




## స్పీకర్ అయ్యన్నపాత్రుడికి డిజిటల్ భగవద్గీత అందజేత





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు మరియు జగన్నాథం టీం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతికతతో రూపొందించిన డిజిటల్ భగవద్గీత ప్రత్యేకతను స్పీకర్‌కు వివరించి, భగవద్గీత ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథం టీం సభ్యులు మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవన విధానంలో యువత, విద్యార్థులు, ప్రజలకు భగవద్గీతలోని జ్ఞానం, జీవన విలువలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో డిజిటల్ భగవద్గీతను రూపొందించి ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధ్యాత్మికతతో అనుసంధానం చేసి భగవద్గీత సందేశాన్ని ప్రతి ఒక్కరికీ సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని వివరించారు. భగవద్గీత కేవలం ఆధ్యాత్మిక గ్రంథమే కాకుండా.. మనిషి జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహించేందుకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువతలో మంచి ఆలోచనలు, నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించడంలో గీతా సందేశం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డిజిటల్ రూపంలో భగవద్గీత అందుబాటులో ఉండటం వల్ల నేటి తరం స్మార్ట్‌ఫోన్, ఇతర డిజిటల్ పరికరాల ద్వారా ఎక్కడి నుంచైనా గీతా సందేశాన్ని తెలుసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిజిటల్ భగవద్గీత గురించి ఆసక్తిగా తెలుసుకుని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని పేర్కొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం స్పీకర్‌కు భగవద్గీతను అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, జగన్నాథం టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దామలచెరువు హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్....పాకాల సీఐ టి. చిన్న గోవిందు

## నేంద్రగుంట ప్లైఓవర్ వద్ద నిందితుల అరెస్ట్ చేసిన పాకాల పోలీసులు..! -నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల సీ.ఐ మీడియా సమావేశం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాకాల సీ.ఐ టి.చిన్న గోవిందు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు హత్య కేసులో నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేసేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా పాకాల పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు.మృతుడు ఆకుల కిరణ్ (33)కి నిందితులు నిఖిల్ (20),మహాసముద్రం రూపేష్ (20),పాకాల నరేష్ రెడ్డి (24)తో గతంలో పరిచయం ఉండేదని,ఈనెల 22వ తేదీ దామలచెరువు వైన్ షాప్ సమీపంలో కిరణ్‌ను నిందితులు తమ వెంట తీసుకెళ్లి,సమీపం లోని మామిడి తోటలో కలిసి మద్యం సేవించారు.అక్కడ వారి మధ్య గొడవ జరగడంతో కిరణ్‌ను అక్కడే వదిలి వెళ్లిపోయారు.అనంతరం నిందితులు కుక్కలపల్లి గ్రామం సమీపంలోని మామిడికాయల ర్యాంపు వద్ద మద్యం సేవిస్తుండగా,అదే రోజు రాత్రి సుమారు 7.00 గంటల సమయంలో కిరణ్ అక్కడికి వచ్చి తనను పిలవకుండా మద్యం సేవిస్తున్నారని వారితో గొడవపడ్డాడు.ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న ముగ్గురు నిందితులు కిరణ్ పై చేతులతో,కాళ్లతో దాడి చేసినట్లు,అనంతరం అతడిని ర్యాంపుపై నుంచి కిందకు తోసివేయడంతో తలకు తీవ్ర గాయాలైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. తీవ్రంగా గాయపడిన కిరణ్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటన పై తొలుత హత్యాయత్నం కేసుగా దర్యాప్తు ప్రారంభించగా,చికిత్స పొందుతూ కిరణ్ మృతి చెందడంతో కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు కొనసాగించారు.ప్రత్యేక బృందాలతో గాలింపు చేసి ముగ్గురు నిందితుల అరెస్ట్ చేశారు.ప్రత్యేక బృందాలు నిందితుల ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 29వ తేదీ ఉదయం సుమారు 8.30 గంటలకు నేంద్రగుంట ప్లైఓవర్ వద్ద ముగ్గురు నిందితులను పాకాల సీఐ టి.చిన్న గోవిందు అరెస్ట్ చేశారు.అనంతరం ముగ్గురు నిందితులను చట్టపరమైన ప్రక్రియలో భాగంగా రిమాండ్‌కు తరలించారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది.మద్యం లేదా ఇతర మత్తు పదార్థాల ప్రభావంలో హింసాత్మక చర్యలకు పాల్పడి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని,ప్రజలు వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోకుండా,ఏదైనా సమస్య తలెత్తినప్పుడు పోలీసులను ఆశ్రయించాలి.నేరాలకు పాల్పడే వారి పై సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడమే పోలీసు శాఖ లక్ష్యం అని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు పేర్కొన్నారు.

# జగన్ రెడ్డి-అబద్ధాలు మాత్రమే చెబుతారు!

## -డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాళహస్తి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ వాస్తవానికి విరుద్ధంగా ప్రవర్తించడం, అభూత కల్పనలో విహరిస్తూ అసత్య ప్రచారం చేయడం మరియు నమ్ముకున్న రక్త సంబంధీకులను నట్టేట ముంచడం ద్వారా లబ్ది పొందాలనుకునే జగన్ రెడ్డి అబద్ధాలు మాత్రమే చెబుతారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా శనివారం తొట్టంబేడు మండలం, కొత్తూరు గ్రామంలో ప్రజల వద్దకు వెళ్ళి ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క రెండేళ్ళ పాలనలో అందించిన సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కరపత్రాలను పంచి పెట్టడం జరిగింది. అందినకాడికి దోచుకోవాలన్న తలంపుతో ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి 2019 లో అధికారంలోకి వచ్చి, సియం అయిన జగన్ రెడ్డి తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 85% ఎగనామం పెట్టాడని, ఇలా అబద్ధాలు చెప్పడం ద్వారా అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి తెలిసిన విద్య అంతా మోసగించడమే అని ఆరోపించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు అటకెక్కించాడు, మెగా డియస్సీ మాట తప్పాడు, జాబ్ క్యాలెండర్ ఊసే లేకుండా చేశాడు, ఇద్దరు బిడ్డలకు అని చెప్పి ఒక్క బిడ్డకే ఇచ్చి మోసగించాడు,విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదని చెప్పి, తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై 32,000 కోట్ల భారం మోపిన మహా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. నాటి సియం జగన్ రెడ్డి కుట్ర పూరితమైన దురాలోచనతో తన హయాంలో పంచాయతీ రాజ్ చట్ట సవరణ చేయించకపోవడం వల్లనే 34 శాతం రిజర్వేషన్ జీవోను కోర్టు కొట్టివేసిందని, ఇలా చేయడం ద్వారా సుమారు 17,000 మంది బిసిలకు రాజ్యాంగబద్ధ పదవులు దూరం అయ్యాయని, అలాగే బిసి సబ్ ప్లాన్ నిధులు సుమారు లక్షా ఇరవై ఏడు వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించి, బిసిలకు ద్రోహం చేసిన ఘరానా మోసగాడు జగన్ రెడ్డి అని ఆరోపించారు. డియస్సీ మరియు ఏపిపియస్సీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించే కనీస జ్ఞానం కూడా లేని జగన్ రెడ్డికి డియస్సీ నియామక ప్రక్రియను విమర్శించే అర్హత లేదని,తమకే సొంతమైన అబద్ధపు ప్రచారంతో ఉపాధ్యాయ నియామకం పొందిన వారి ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు వెంకటేశ్వర్లు,భూపాల్,వెంకటేష్, గురు మూర్తి,ముని,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కారం రవీందర్‌రెడ్డి!

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ జనమాల గురవయ్య



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తిలోని శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వర స్వామివారిని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు, తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం మాజీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన వారికి సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనామాల గురవయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి, శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ మద్రు నారాయణరావు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

### విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ సమతుల్య ప్రగతి

స్వామివారి దర్శనం అనంతరం కారం రవీందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రగతి, ప్రజల బంధంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండూ గణనీయంగా పురోగతి సాధిస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం హైదరాబాద్ కేంద్రంగానే వ్యాపారాలు, పెట్టుబడులు సాగేవని, విభజన అనంతరం అమరావతి, విజయవాడ, గుంటూరుతో పాటు ఏపీలోని ఇతర జిల్లాలు సైతం ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని కొనియాడారు. రాష్ట్రాలు భౌతికంగా విడిపోయినా ప్రజలు, వ్యక్తులుగా వేరుపడలేదని, ఇరు రాష్ట్రాల ప్రజల మధ్య సోదరభావం నిరంతరం కొనసాగుతోందన్నారు. ఏపీకి చెందిన ఎందరో ప్రజలు, ఉద్యోగులు నేటికీ హైదరాబాద్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తున్నారని, వారిని తెలంగాణ ప్రజలు ఆత్మీయంగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే శ్రీకాళహస్తి క్షేత్రం ఎంతో అభివృద్ధి చెందిందని హర్షం వ్యక్తం చేశారు. తిరుమల, శ్రీకాళహస్తి వంటి ఏపీలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తెలంగాణ నుంచి భక్తుల రాక ఏటికేడు గణనీయంగా పెరుగుతోందని, రెండు రాష్ట్రాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడాలని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య కుటుంబ సభ్యులు. రఘు.సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన పేట బ్రదర్స్ మిత్ర బృందం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో పేట బ్రదర్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో 5 రోజులపాటు జన్మదిన వేడుకలు లో భాగంగా ఈరోజు మొదటి రోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిట్టత్తూరు హైస్కూల్ నందు మొక్కలు నాటిన జనసేన పార్టీ నాయకులు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో జనసేనాని జన్మదిన సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు,రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు నాయకులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, కల్లిపూడి వెంకటేష్, నాగరాజు,రాజేష్ రెడ్డి, మనీ, మహేష్,ఆరీఫ్, నవీన్,దివాకర్, ముని చంద్ర, జానీ వీర మహిళ శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత పాల్గొన్నారు

# ఇంటింటికి తెలుగుదేశం ఇంటింటికి మీ బొజ్జల



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 32 వ వార్డు 106వ బూతులో ఇంటింటి తెలుగుదేశం ఇంటింటికి మీ బొజ్జల ప్రచారం నిర్వహించారు కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన హామీలు ప్రజలకు చేరువవుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఇచ్చిన హామీలు కాకుండా మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ , టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ 32 వ వార్డు ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులురెడ్డి,బూత్ కన్వీనర్ ఎస్.కె షాబుద్దీన్, మీడియా కోఆర్డినేటర్ పాలవత్తి యశ్వంత్, 32 వ వార్డు అధ్యక్షుడు మునిరాజ యాదవ్,రాజారెడ్డి, రాకేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టిట్కో గృహాలు పొందని వారికి నగదు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, టిడ్కో గ్రుహాలు పొందని వారందరికీ విడతల వారీగా నగదును రీ ఫండ్ చేస్తామని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ స్పష్టం చేశారు. గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో గ్రుహాలు పొందని వారిలో కొందరికి నగదు చెక్కులు ఆయన చేతుల మీదుగా అందజేశారు.గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. పురపాలక సంఘం పరిధిలో టిడ్కో గ్రుహాల మంజూరు కోసం గతంలో నగదును చెల్లించి..గ్రుహాలు పొందని వారిని నగదు రీ ఫండ్ చేశారు.తొలి విడతలో 60 లక్షల రూపాయల నగదును చెక్కుల రూపంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్..లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ..గతంలో టిడ్కో గ్రుహాలు పొందేందుకు పలువురు నగదు చెల్లించారన్నారు. వైకాపా ప్రభుత్వంలో వారి గురించి పట్టించుకోలేదని, టిడిపి ప్రభుత్వం రాగానే చెల్లింపులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. నగదు చెల్లించి గ్రుహాలు పొందని వారందరికీ నగదును రీ ఫండ్ చేయడం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ప్రస్తుతం 60 లక్షల మొత్తాన్ని లబ్దిదారులకు అందజేయడం జరుగుతోందని పేర్కొన్నారు.అభివ్రుద్ధి, సంక్షేమం టిడిపి హయాంలోనే జరిగిందని ఆయన వివరించారు.ఇంకా పలువురు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ మల్లికార్జున రావు, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య,రహీమ్,మట్టం శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దేశంలో మంచి పరిపాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబ్ జాకీర్ హుస్సేన్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ మైనారిటీ నాయకుల సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబ్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మైనార్టీల హక్కులు, విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు దేశంలో బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకువస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కూడా కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరుగుతోందని విమర్శించారు. ప్రజల మధ్య ఐక్యతను కాపాడుతూ అన్ని వర్గాలకు సమాన న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు ఈ సమావేశంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురువం బాబు ,షేక్ బాషా,యూసఫ్, షేక్ ఫయాజ్, కరిముల్లా, రమేష్ రెడ్డి, జిల్లా, గౌస్ బాషా, షేక్ ఇబ్రహీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు మదన్ మోహన్ నాయుడు మృతి బాధాకరం -నివాళులర్పించిన గాలి.బ్రదర్స్



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని పొయ్యి కొత్తూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మదన్ మోహన్ నాయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని టీడీపీ నేతలు పేర్కొన్నారు.వివరాల్లోకి వెళితే.. మదన్ మోహన్ నాయుడు పని నిమిత్తం మోటారు వాహనంపై తిరుపతికి వెళుతుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ ను దాటబోయి ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన ఆయనను వెంటనే తిరుపతిలోని బాలాజీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ ఒక్కరోజు చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.అనంతరం ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామమైన పొయ్యి కొత్తూరు గ్రామానికి తీసుకువచ్చారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు లు గ్రామానికి చేరుకుని మదన్ మోహన్ నాయుడు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మదన్ మోహన్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని,ఈ విషయాన్ని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. “దేశ భాషలందు తెలుగు లెస్స” అనే నినాదంతో, మన మాతృభాష గొప్పతనాన్ని, మాధుర్యాన్ని, వైభవాన్ని విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని తెలుగు భాష పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగు పద్యాలు, పాటలు, ప్రసంగాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు వైభవంగా సాగాయి. చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ “భాష అనేది కేవలం భావాలను వ్యక్తపరిచే సాధనం కాదు... ఒక జాతి సంస్కృతిని, చరిత్రను, ఆత్మను తరతరాలకు అందించే వారధి” అని అన్నారు. తెలుగు భాషా వికాసానికి విశేష కృషిచేసిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు సేవలను విద్యార్థులకు వివరించారు. “మాతృభాషలో పలికే ప్రతి మాటలో మమకారం ఉంటుంది” అని తెలుగు భాష పట్ల తనకున్న ప్రేమను వ్యక్తపరిచారు.ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే తెలుగు భాషను ప్రేమించి, గౌరవించి, చక్కగా మాట్లాడటం, చదవడం, రాయడం అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ బాలాజీ, జోనల్ కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, లావణ్య, డీన్ త్రివేణి, ఇన్చార్జులు కల్పన, శ్రీహరి, వంశీ, వాసంతి, తెలుగు హెచ్.ఓ.డి సునీల్, తెలుగు ఉపాధ్యాయులు భారతి,ముని జ్యోతి ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.


# గ్రామాభివృద్ధికి సుస్థిర ప్రణాళికలే మార్గం -: ఏపీఎం మునెయ్య



ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల వెలుగు కార్యాలయంలో శనివారం గ్రామ సమాఖ్య నాయకులకు వి.పి.ఆర్.పి. (గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక)పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామ సమాఖ్య పరిధిలో సంఘ స్థాయిలో సభ్యురాళ్ల వారీగా వారికి అందాల్సిన కనీస హక్కులు, జీవనోపాధి అవకాశాలను గుర్తించి ప్రణాళికల్లో నమోదు చేసి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గ్రామ సమాఖ్య స్థాయిలో రూపొందించే ప్రణాళికలను ప్రభుత్వ వస్తువులు, సేవలు, వనరుల అభివృద్ధితో పాటు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలతో అనుసంధానం చేసి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలుగా రూపొందించాలన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామ సమాఖ్యల ప్రణాళికలను ఏకీకృతం చేసి అక్టోబర్ నెలలో నిర్వహించే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక గ్రామసభలో సమర్పించాలని తెలిపారు.గ్రామసభ ఆమోదం అనంతరం సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రణాళికలను అమలు చేయడం ద్వారా గ్రామాల సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సీసీలు పయని, వెంకటరత్నం, జీవ, శిక్షకులు విష్ణుప్రియ, రేణుక, అకౌంటెంట్లు హిమగిరిజ, శిరీషతో పాటు గ్రామ సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కమ్మవారిపాలెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కుంభాభిషేకం.. పాల్గొన్న కూరపాటి శంకర్ రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శంకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. కుంభాభిషేకాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తుల కోసం వివిధ ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు శంకర్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెంచు రామానాయుడు, తిరుపతి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్ చౌదరి, క్లస్టర్ ఇన్‌చార్జి ముని చంద్రనాయుడు, రవినాయుడు, మధునాయుడు, మనోహర్‌నాయుడు, మునిరాజా, కాటూరు శీనయ్య, తండా రమేష్, ఐటీడీపీ విజయ్, మునెయ్య, రాజేంద్రనాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గూడూరులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు పట్టణంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ నాయకుల ఫయాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ మైనార్టీ నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొని మైనార్టీల సమస్యలు, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నవాబ్ జాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మైనార్టీల హక్కులు, విద్య, ఉపాధి, సంక్షేమ



పథకాల అమలుపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురువం బాబు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకువస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో కూడా కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరుగుతోందని విమర్శించారు. ప్రజల మధ్య ఐక్యతను కాపాడుతూ అన్ని వర్గాలకు సమాన న్యాయం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ డా. షేక్ బాషా,రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రటరీ గుంతకల్లు యూసఫ్,రాష్ట్ర నాయకులు పంట శ్రీనివాసులు రెడ్డి,పూల చంద్ర శేఖర్, తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కరిముల్లా,తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ అధ్యక్షులు దాసరి రత్నం , తిరుపతి జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ రాజిక్, తిరుపతి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు స్వరూప్ నాయక్,గూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి గౌస్ బాషా, గూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గూడూరు పట్టణ లీగల్ సెల్ అధ్యక్షులు రషీద్, తిరుపతి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నార:

## అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో అవినీతి జరిగిందని నిరూపిస్తే పాలకమండలి చైర్మన్గా రాజీనామా చేస్తామని వాస్తవాలు తెలుసుకొని వైసీపీ నాయకులు మాట్లాడాలని గూడూరు శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ వాటం బెడు శివకుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాలకమండలి చైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేస్తున్నారని గతంలో ధర్మరాజ స్వామి దేవస్థానానికి చైర్మన్గా ఉన్న ఇద్దరు వ్యక్తులు వైసిపి పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్నారని గతంలో ఏం జరిగిందో ఇప్పుడు ఏం జరిగిందో తెలుసుకోవాలని,ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ బెదిరింపులు చేస్తే ఎవరు భయపడరని ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నామని గుడి వ్యవహారంలో అవినీతి జరిగిందని నిరూపిస్తే రాజీనామా చేస్తానని తెలిపారు వైసిపి ఇన్చార్జిని వాళ్ల పార్టీ వాళ్లే నమ్మడం లేదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. సమావేశంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



## వ్యాపారస్తులను ఎవరు ఇబ్బంది పెట్టడం లేదు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ శివకుమార్ మరియు ఈవో వ్యాపారస్తులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని వారికి ఎటువంటి ధనం వ్యాపారస్తులు ఇవ్వడం లేదని ఇటీవల కొంతమంది పాలక మండలి అసత్య ప్రచారాలు చేస్తున్నారని శ్రీకృష్ణ ధర్మరాజ స్వామి షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు సుధీర్ తెలిపారు . గూడూరు పట్టణంలోని శ్రీకృష్ణ ధర్మరాజు స్వామి దేవస్థానంలో ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు వ్యాపారస్తులు సుధీర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ లో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని చట్ట ప్రకారం బాడుగ చెల్లిస్తున్నామని ఆలయ చైర్మన్ శివకుమార్ లేదా ఈవో కి ఎటువంటి అదనపు డబ్బులు ఇవ్వడం లేదని వారు ఎప్పుడూ మమ్మల్ని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయలేదని అన్నారు కొంతమంది ఇటీవల అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆలయ అభివృద్ధికి చైర్మన్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు



## సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
సెప్టెంబర్ 12.న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధు బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కోర్టులో పోలీసులు మరియు న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించి, వివరాలను తెలియజేశారు. గూడూరు రెండవ పట్టణంలోని కోర్టులో ఏడవ అదనపు జిల్లా జడ్జి ఉత్తర్యుల మేరకు వచ్చే నెల సెప్టెంబర్ 12వ తేదీన న్యాయస్థాన ప్రాంగణంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధుబాబు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు పోలీసులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ లో పరిష్కరించుకో దగ్గ కేసులన్నింటిని సత్వరమే రాజీ చేయడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని,తమ విలువైన సమయాన్ని, ధనాన్ని వృధా చేసుకోకుండా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పార్వతయ్య, మహబూబ్ బాషా, సిఐలు, ఎస్ఐలు, మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి అమ్మాయికి స్వర్ణ పతకం


### తిరుపతిలో ఘనంగా అమరావతి ఛాంపియన్ షిప్ ముగింపు వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్
తిరుపతిలో శనివారం జరిగిన అమరావతి ఛాంపియన్ షిప్ క్లోజింగ్ సెర్మనీ ఘనంగా జరిగింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు,రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి,శాప్ చైర్మన్ రవినాయుడు,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన పత్తి నిత్య హాసిని అద్భుత ప్రతిభ కనబరిచింది. అండర్-17 బాలికల విభాగంలో షాట్ పుట్ పోటీలో బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది. ముఖ్య అతిథుల చేతుల మీదుగా నిత్య హాసిని గోల్డ్ మెడల్ అందుకుంది. స్వర్ణ పతకం సాధించిన నిత్య హాసినిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు,మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి శ్రీకాళహస్తి పేరు నిలబెట్టినందుకు ఆమెను కొనియాడారు. నిత్య హాసిని విజయం పట్ల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నారు. హాసినిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి శ్రీకాళహస్తి పేరు నిలబెట్టినందుకు ఆమెను కొనియాడారు. నిత్య హాసిని విజయం పట్ల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నారు.



## ఇంటి నుంచి పారిపోయిన బాలున్ని తల్లిదండ్రులకు అప్పజెప్పిన రేణిగుంట పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
శనివారం ఉదయం తిరుపతికి చెందిన ధనుష్, వయస్సు 10 సంవత్సరాలు, జీవకోనలోని శ్రీ సదీశ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. సరిగ్గా చదవడం లేదని తల్లిదండ్రులు మందలించడంతో కోపానికి గురైన బాలుడు, ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వచ్చాడు. మంగళం రోడ్డులో బాలుడు ఒంటరిగా ఉండటాన్ని తారకరామ నగర్కు చెందిన రామచంద్ర అనే ఆటో డ్రైవర్ గుర్తించి, వెంటనే రేణిగుంటపోలీసులకు అప్పగించాడు. రేణిగుంట పోలీసులు బాలుడి విచారించి తల్లిదండ్రులు ఎనుగుల శ్రీనివాసులు, రెడ్డెమ్మ వారికి మరియు పాఠశాల యాజమాన్యానికి సమాచారం అందించి, బాలుడిని సురక్షితంగా అతని తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాలుడి తల్లిదండ్రులు పోలీసులపై మరియు బాలుడిని గుర్తించి పోలీసులకు అప్పగించిన రామచంద్రపై సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



## నేతన్నల కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం

### - ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
గూడూరు పట్టణం : కూటమి ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న నేతన్న సేవలో పథకం కింద చేనేతలకు మునిసిపల్ కార్యాలయం నందు 80.75 లక్షల చెక్కును అందిస్తున్న.... డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...చేనేత కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. ఒక్కొక్క చేనేత కార్మికునికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుంది. వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుంది. నియోజకవర్గంలో దాదాపుగా 323 మంది చేనేత కార్మికులు ఉంటే వారందరికీ చేనేత సహాయాన్ని అందిస్తుంది. గత ప్రభుత్వం పట్టించుకున్న పాపానికి పోలేదు. కూటమి ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్ అందిస్తుందని అన్నారు. కావున గత ప్రభుత్వం లాగ మాటలు చెప్పి వదిలేసే ప్రభుత్వం కాదు కూటమి ప్రభుత్వం చేతలలో చేసి చూపిస్తుందని అన్నారు.



## తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రైన్బో స్కూల్




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రైన్బో స్కూల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా నిర్వహించారు. మాతృభాష తెలుగు గొప్పతనం, మాధుర్యం, తెలుగు భాషకు మన సంస్కృతి, సంప్రదాయాల్లో ఉన్న ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాషపై అవగాహన కల్పించేలా స్కిట్స్, పాటలు, పద్యాలు, రైమ్స్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. తమ మాటలు, పాటలు, ప్రదర్శనల ద్వారా తెలుగు భాషను ప్రేమించడం, గౌరవించడం, పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని చక్కగా తెలియజేశారు. చిన్నారుల ప్రతిభ, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. మాతృభాషపై విద్యార్థుల్లో మరింత గౌరవం, అభిమానం పెంపొందించేలా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమానికి ప్రోత్సాహం అందించిన రైన్బో స్కూల్ చైర్మన్ అత్తావుల్లా ఖాన్, ప్రిన్సిపాల్ షహేర్ బానులకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. "తెలుగు మన భాష మాత్రమే కాదు.. మన సంస్కృతి, మన సంప్రదాయం, మన గుర్తింపు. తెలుగును మాట్లాడుదాం.. ప్రేమిద్దాం.. భావితరాలకు అందిద్దాం" అనే నినాదంతో వేడుకొలను విజయవంతం చేశారు.

## శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి కార్యదర్శిగా గీత -అభినందించిన నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా హిందూపురంకు చెందిన సీనియర్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్ గీత నియమితులయ్యారు. సుదీర్ఘ కాలంగా పార్టీ అభ్యర్థి కోసం ఆమె చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం గీతను జిల్లా కార్యదర్శిగా నియమించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా అందరి సహకారంతో కృషి చేస్తారని తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా బిజెపి నేతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా జిల్లా కార్యదర్శిగా గీత నియమితులైనట్లు తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి గౌడ్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు అనిత తదితరులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.



## గూడూరు ప్రాస్పరో స్కూల్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

- తెలుగు పండితులకు ఘన సన్మానం - కిరీటాలు, స్వీట్ బాక్సులు అందజేత
- తెలుగు భాష మధురమైంది, అత్యుత్తమైంది: డైరెక్టర్ దశరథ రామిరెడ్డి
- శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలులి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,
లిగూడూరు ప్రాస్పరో ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు డైరెక్టర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ బి. దశరథ రామిరెడ్డి మాట్లాడుతూ, తెలుగు భాష చాలా మధురమైనదని, అన్ని భాషలలోకి అత్యుత్తమమైనదని అన్నారు. తెలుగు భాషా అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగు భాషా అభివృద్ధికి కృషి చేస్తున్న తెలుగు సిబ్బందిని, పండితులను వేదికపైకి ఆహ్వానించి కిరీటం పెట్టి, స్వీట్ బాక్సులు ఇచ్చి ఘనంగా సత్కరించారు. తెలుగు సిబ్బంది తరపున వారు మాట్లాడుతూ, తమను ఇంత ఘనంగా గౌరవించిన యాజమాన్యానికి, డైరెక్టర్లు దశరథ రామిరెడ్డి, శంకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రాస్పరో యాజమాన్యం తెలుగు భాషకు ఇస్తున్న ప్రాధాన్యతకు భాషా బిడ్డలమంతా రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు కవులు, కళాకారుల వేషాలలో, గేయ నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపల్ ఆంటోనీ, వైస్ ప్రిన్సిపాల్ నౌకోటి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించాలి

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం
విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించాలని సమగ్ర శిక్ష అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. శనివారం కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సిఆర్సి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని పెంపొందించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఎస్ఎల్డిపి, ఐ గాట్ కర్మయోగి, దీక్ష తదితర ఆన్లైన్ కోర్సులను పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ టీవీ, ట్యాబ్లను ఉపయోగించి బోధన చేయాలని పేర్కొన్నారు. క్లస్టర్ సమావేశాలను సద్వినియోగం చేసుకుని తరగతి గదిలో బోధన అభ్యసన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మార్కొండయ్య నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తారకరామానగర్ లో,గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి
రేణిగుంట.
గంజాయి, మాదకద్రవ్యాల వినియోగానికి యువత బానిసలు కారాదని రేణిగుంట పోలీసులు అవగాహనకార్యక్రమన్ని నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో,సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువతకు గంజాయి, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం,కుటుంబం,భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని అధికారులు సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,స్థానికులు,యువత పాల్గొన్నారు.



# సాధన, సన్మార్గమే విజయతీరాలు..!!

### ఎంబీయూ స్నాతకోత్సవంలో దిగ్గజాల దిశానిర్దేశం..3600 మందికి డిగ్రీలు, రాజీవ్ శుక్లా, పరేష్ మైథిలకు గౌరవ డాక్టరేట్లు..

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి :
మోహన్ బాబు విశ్వవిద్యాలయం 3వ స్నాతకోత్సవ వేడుకలు వర్సిటీ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియంలో శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. విశ్వవిద్యాలయ ఛాన్సలర్, ప్రముఖ సినీ నటులు డాక్టర్ ఎం. మోహన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు చెన్నైకి చెందిన డాక్టర్ ఎం.జి.ఆర్. ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఛాన్సలర్ డాక్టర్ ఎ. సి. షణ్ముగం ముఖ్య అతిథిగా, బి.ఏ. జి. ఫిల్మ్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాధ ప్రసాద్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ రంగాలలో విశేష సేవలందించిన రాజ్యసభ సభ్యులు, బీసీసీఐ ఉపాధ్యక్షులు రాజీవ్ శుక్లాకి, అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ వాటర్ కలర్ ఆర్టిస్ట్ పరేష్ మైథి కి విశ్వవిద్యాలయం తరపున వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎం. మోహన్ బాబు చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేశారు. ఈ స్నాతకోత్సవంలో వివిధ కోర్సులు పూర్తి చేసుకున్న 3,600 మందికి పైగా యుజి, పిజి విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ




ప్రో-ఛాన్సలర్ మంచు విష్ణు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటితో విద్యార్థుల జీవితంలో అసలైన ప్రయాణం ప్రారంభమైందని, సమాజం విసిరే సవాళ్లను ఎదుర్కొని విజేతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా "మాతా, పితా, గురు, దైవం" అనే నాలుగు సూత్రాలను ఎప్పటికీ మరవకూడదని, తల్లిదండ్రుల త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. వేదికను అలంకరించిన ప్రముఖుల సాధనలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ, నాటి ఇంజనీరింగ్ కళాశాల స్థాయి నుండి నేడు విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందే వరకు దాదాపు 25,000 మందికి పైగా విద్యార్థులు ఇక్కడ చదువుకుని కలెక్టర్లుగా, ప్రభుత్వ అధికారులుగా, రాజకీయ నాయకులుగా సమాజంలో ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడటం ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం చదువు మాత్రమే కాకుండా క్రమశిక్షణ, మర్యాద, నిజాయితీలు ఉన్నప్పుడే విద్యకు పరిపూర్ణత చేకూరుతుందని చెప్పారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు ఓర్చి, ఆశలతో చదివిస్తున్నారని, వారి త్యాగాలను గుర్తుంచుకుని ఎప్పుడూ సన్మార్గంలోనే పయనించాలని హితవు పలికారు. వాహనం నడిపేటప్పుడు సరైన దారిలో వెళ్తేనే ప్రమాదాలు జరగనట్లే, జీవితంలో కూడా సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని చెబుతూ విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.?ముఖ్య అతిథిగా హాజరైన బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్, ఎంపీ రాజీవ్ శుక్లామాట్లాడుతూ, విద్యారంగానికి మోహన్ బాబు అందిస్తున్న సేవలను, మంచు విష్ణు నటనలోని ప్రతిభను కొనియాడారు. విశ్వవిద్యాలయంలో 51 శాతం మంది విద్యార్థినులు ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, ఒక మహిళ విద్యావంతురాలైతే ఆమెకు విద్యే నిజమైన శక్తిగా మారుతుందన్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం మాటలను గుర్తుచేసుకున్నారు. కేవలం తరగతి గది మార్కులే కాకుండా వ్యక్తిత్వ వికాసం, అదనపు నైపుణ్యాలను పెంపొందించుకోవడమే నిజమైన విజయానికి మార్గమని సచిన్ టెండూల్కర్, లతా మంగేష్కర్ వంటి దిగ్గజాల జీవితాలను ఉదాహరణగా చూపిస్తూ గ్రాడ్యుయేట్లకు దిశానిర్దేశం చేశారు.?ఈ వైభవంగా జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ఎంబియు వైస్-ఛాన్సలర్ డాక్టర్ పి. వెంకటరమణ, రిజిస్ట్రార్ సారథి, ఇతర ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి



# సమస్యల నిలయంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాల

## -సొంత భవనం లేక నాలుగు గదుల్లో తరగతులు -విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## -పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులు అనేక సమస్యల నడుమ విద్యను అభ్యసిస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన ప్రభుత్వ ఐటిఐ కళాశాల పీడీఎస్‌యూ కమిటీని 17 మందితో ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా అబ్దుల్లా, చరణ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఆరు ట్రేడ్లలో మొదటి, రెండో సంవత్సరం కలిపి సుమారు 200 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఇంతమంది విద్యార్థులకు సరిపడే సౌకర్యాలు లేకపోవడం దారుణమన్నారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో శ్రీకంఠపురంలోని ప్రభుత్వ పాఠశాలలో కేవలం నాలుగు గదుల్లోనే ఐటిఐ కళాశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ గదులు విద్యార్థులకు సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తరగతి గదుల్లో ఉన్న బెంచీలు సైతం సరిగా లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఐటిఐ విద్యలో ప్రాక్టికల్స్ ఎంతో కీలకమైనప్పటికీ, ప్రాక్టికల్స్ నిర్వహించేందుకు సరైన గదులు లేకపోవడంతో ప్రభుత్వం సమకూర్చిన యంత్రాలు నిరుపయోగంగా ఉండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తాగునీరు, బాత్రూమ్‌లు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని తెలిపారు. కళాశాల పరిశుభ్రతను పట్టించుకునే వారు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని బాబావలి డిమాండ్ చేశారు. కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, అప్పటివరకు విద్యార్థులు ప్రాక్టికల్స్ నిర్వహించుకునేందుకు పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఒక షెడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న 'తల్లికి వందనం' నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఐటిఐలో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ పట్టణ నాయకులు అనుదీప్, వలిసాబ్, ఆకాష్, అభివర్ధన్‌తో పాటు ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి విద్యతో అనుసంధానం కల్పిస్తూ, ప్రతిభావంతులైన క్రీడాకారులకు శిక్షణ, ప్రోత్సాహకాలతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా స్పోర్ట్స్ కోటాను సమర్థవంతంగా అమలు చేయాలి : రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

క్రీడల అభివృద్ధికి విద్యతో అనుసంధానం కల్పించడంతో పాటు క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా స్పోర్ట్స్ కోటాను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక ఎన్.వి యూనివర్సిటీ ఆడిటోరియం నందు జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్ షిప్ 2026 ముగింపు కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర క్రీడలు మరియు రవాణా శాఖ మంత్రి ఎం. రాం ప్రసాద్, రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి రవీంద్ర, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్.పి. ఎల్.సుబ్బ రాయుడు, శాప్ ఎం.డి భరణి, తిరుపతి ఎం.ఎల్.ఎ ఆరణి శ్రీనివాసులు, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ డైరెక్టర్లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాననసభ స్పీకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత తరం పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ తల్లిదండ్రులు చదువుకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. చదువు-- క్రీడలను సమన్వయం చేస్తే పిల్లల భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే క్రీడల పట్ల ఆసక్తి మరింత పెరుగుతుందని తెలిపారు. తాను కూడా వాలీబాల్ క్రీడాకారుడినని, జిల్లా స్థాయిలో ఆడినట్లు గుర్తుచేశారు. ప్రతి హైస్కూల్‌లో అందుబాటులో ఉన్న స్థలాన్ని వినియోగించుకుని రన్నింగ్ ట్రాక్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి అవసరమైన చోట వాకింగ్, రన్నింగ్ ట్రాక్‌లుగా అభివృద్ధి చేయాలని అన్నారు.




క్రీడలు ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి, దేశ ప్రతిష్టకు దోహదపడతాయని స్పీకర్ పేర్కొన్నారు. రాష్ట్ర క్రీడలు మరియు రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గత 15 రోజులుగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో సుమారు 2.5 లక్షల మంది క్రీడాకారులతో వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, ఫైనల్స్‌ను తిరుపతిలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్ర మం విజయవంతం కావడానికి సహకరించిన స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా యంత్రాంగం, పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ తో పాటు అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, విశాఖపట్నం, అమరావతి, తిరుపతిని క్రీడా అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి నుంచే క్రీడా ప్రతిభను గుర్తించి, మెరుగైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది క్రీడాకారులు పాల్గొనడం సంతోషకరమన్నారు. గతంలో రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలు నిర్వహించే స్థాయిలో మౌలిక వసతులు ఉండేవని, రాష్ట్ర విభజన అనంతరం క్రీడా రంగం నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో క్రీడా రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... భారతదేశానికి ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలు సాధించే సత్తా రాష్ట్ర యువ క్రీడాకారుల్లో ఉందని, అమరావతి ఛాంపియన్‌షిప్‌లో క్రీడాకారులు ప్రదర్శించిన ప్రతిభ, పట్టుదల, గెలుపు కోసం చేసిన పోరాటం తనలో ఎంతో నమ్మకాన్ని కలిగించిందని తెలిపారు. గత నెల రోజులుగా క్రీడాకారులు ఎంతో కష్టపడి సాధన చేసి పోటీల్లో పాల్గొన్నారని, వారి కృషికి ఫలితంగా నేడు బహుమతులు అందుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ఈ కార్యక్రమంలో ప్రసంగాల కంటే క్రీడాకారులను అభినందించడమే ముఖ్యమని అన్నారు. ఒలింపిక్స్‌లో భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించడం ఒకప్పుడు ఎంతో కష్టమనే భావన ఉండేదని, అయితే అమరావతి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న క్రీడాకారుల ప్రతిభను ప్రత్యక్షంగా చూసిన తర్వాత ఆ భావన పూర్తిగా తొలగిపోయిందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు ప్రదర్శించిన ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణ, గెలుపు కోసం చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతో పాటు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే స్థాయికి ఎదుగుతారనే నమ్మకం తనకు కలిగిందన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ విజయవంతానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ, జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల సహకారం కీలకమని తెలిపారు. నాలుగు రోజులపాటు 16 వేల మందికి పైగా క్రీడాకారులు, కోచులు, మేనేజర్లు, తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను సమీకరించి నియోజకవర్గ స్థాయిలో క్రీడా మైదానాలు, శిక్షణా సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమ విజయానికి కృషి చేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, కోచులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ క్రీడా రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని రవి నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాకీ క్రీడా కారిణి రజని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, హస్తకలల చైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, ప్రజాప్రతినిధులు జె బి శ్రీనివాస్, సామంచి శ్రీనివాస్, కూటమి నాయకులు, అమరావతి ఛాంపియన్ 2026 క్రీడాకారులు, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, కోచ్ లు, డి ఎస్ డి ఓ లు, పి ఈ టి లు శాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఆర్ డి టి సేవలు మరువలేనివి

## 22 మంది మహిళలకు ఆటోరిక్షాలు అందజేసిన ఆర్డీటీ

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురము

జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) వారి సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ డి టి నందు ఆ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన 22 ఆటో లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) చేపట్టిన ఆటో డ్రైవింగ్ కార్యక్రమంలో 22 మంది మహిళలకు ఆటోరిక్షాలను అందజేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. నెల రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో మహిళలకు ఆటో డ్రైవింగ్‌తో పాటు లెర్నర్స్ లైసెన్స్ పొందేందుకు అవసరమైన సహాయాన్ని ఆర్డీటీ అందించింది. శిక్షణ కాలంలో ఆర్డీటీ వారికి వసతి, భోజన సదుపాయాలను కల్పించింది.



డ్రైవింగ్‌తో పాటు వాహన నిర్వహణ, రహదారి భద్రత, ప్రథమ చికిత్స వంటి అంశాల్లోనూ శిక్షణ ఇచ్చారు. మహిళలు ఆటోల ద్వారా స్వతంత్రంగా జీవించేందుకు అవసరమైన వ్యక్తిగత, జీవన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకునేలా ఆర్డీటీ సహకరించింది. ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన 22 మంది మహిళలు ఐదు జిల్లాల్లోని 17 మండలాలకు చెందినవారు. వీరిలో చాలామంది స్థిరమైన ఆదాయం లేని కుటుంబాల నుంచి వచ్చారు. కొందరు మహిళలు తమ కుటుంబాలకు తామే ప్రధాన ఆధారంగా ఉంటున్నారు. మహిళలకు ఆటోలు అందజేయడం వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది. ఒక మహిళకు అవకాశం కల్పిస్తే దాని ప్రభావం ఆమె కుటుంబాన్ని దాటి సమాజంపై కూడా ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలతో మరింత మంది మహిళలు ముందుకు రావడానికి స్ఫూర్తినిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ వ్యవస్థాపకురాలు అన్నే ఫెర్రర్, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్, మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ఎంపీ అంబిక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం







అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కింద మంజూరైన రూ.14,01,495/- విలువైన చెక్కులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎంపీ అంబికా దృష్టికి తీసుకురావడంతో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఆరోగ్య పరిస్థితి మరియు ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

## చెరువు కట్ట వద్ద రోడ్డుపైనే కారులో మంటలు..



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం సమీపాన చెరువు కట్ట పైన కర్ణాటక నుంచి వస్తున్న కారు లో మంటలు చెలరేగగా కారులో ఉన్నవాళ్లు సురక్షితంగా బయటికి వచ్చారు. శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. ఒక్కసారిగా కారులో చెలరేగిన మంటలు పూర్తిగా దగ్ధమైన కారు అప్రమత్తమైన ప్రయాణికులు కారులో నుంచి వెంటనే దిగిపోవడంతో తప్పిన పెను ప్రమాదం. ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# కేజీబీవీ పాఠశాల విద్యార్థినిల కు వైద్య పరీక్షలు

## -వైద్య అధికారి డాక్టర్ శంకర్ నాయక్




ప్రజాభూమి, శింగనమల

శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శంకర్ నాయక్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థినులను వైద్య పరీక్షలు పరీక్షించారు జ్వరం, గొంతునొప్పి, స్కిన్ ఇచ్చింగ్ , కడుపునొప్పి తదితర రుగ్మతలతో ఉన్నవారిని పరీక్షించి మందులు పంపిణీ చేయడమైనది. రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్స్ ద్వారా మలేరియా జ్వరానికి సంబందించి 11 మంది విద్యార్థినులను పరీక్షించడమైనది. ఎవరికీ మలేరియా లేదు అని నిర్ధారించడం జరిగినది. అదే విధంగా అక్కడ ఉపయోగించే త్రాగు నీటి శాంపిల్ ను సేకరించడమైనది. విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార మరియు నీటి కలుషితం వల్ల తలెత్తే జబ్బుల గూర్చి తెలియజేశారు. ఎంపి హెచ్ ఓ చంద్రశేఖర రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రమణయ్య, హెల్త్ ప్రొఫెసర్ కౌసర్, ఏఎన్ఎం తస్నీం మరియు ఆశాలు. కేజీబీవీ ఎస్ఓ గీతా రాణి, వారి సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా తరిమెల గ్రామంలో వైద్యాధికారి డా. శంకర్ నాయక్‌తో పాటు పి హెచ్ సి పర్యవేక్షక సిబ్బంది మరియు ఆశాలు తో కలసి డ్రైనేజ్ బ్లాక్ ల దగ్గర నీటి నిల్వ కారణంగా దోమలు విజృంభించే అవకాశం వున్న ప్రాంతాలలో ఆంటీ లార్వా కార్యక్రమంలో భాగంగా అబేట్ అపరిశుభ్రత కారణంగా అంటు వ్యాధులు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించడమైనది. గ్రామంలోని ప్రజలు కీటక జనిత వ్యాధులు అయిన డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా ఫాగింగ్ చేయించడం మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ ను శుభ్రపరచు నిమిత్తం 1 లేదా 2 రోజులలో తగిన చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయితీ డెవలప్మెంట్ అఫీసర్ కు సమస్యను తెలియ పరచడమైనది. వైద్యాధికారి గ్రామంలో టైఫాయిడ్ జ్వరం బారిన పడిన గృహాన్ని సందర్శించి వారికి తగిన సూచనలు సలహాలను ఇవ్వడమైనది.

## శింగనమల క్రాస్ లో అన్నదాన కార్యక్రమం



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండల పరిధి మరువకొమ్మ క్రాస్ లో శ్రీ ఋషిశృంగమహాముని జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం, నిర్వహిస్తున్నారు ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం జె రాంచరణ్ యాదవ్ నిర్వహిస్తున్నారు. 61వారాలు అన్నదానం కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ఇన్ని రోజులు అన్నదానానికి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈరోజు అన్నదానం చేయించిన దాత సి బండమీద పల్లి గ్రామానికి చెందిన లింగమయ్య అన్నదానానికి సహకరించారు ఈ కార్యక్రమంలో వాహనదారులు చుట్టుపక్కల గ్రామల ప్రజలు బాటసారులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం బ్రాహ్మణపల్లి రోడ్డు లోని శ్రీకర్ కళ్యాణమండపం లో విరూపాక్షి పార్వతి, బసవరాజు ల కుమారుడు. లోకేష్, సింధు ల వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవానికి పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి , ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణభూమి ఫర్టిలైజర్స్ ను ఆకస్మిక తనిఖీ

## జిల్లా వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి


## మండల వ్యవసాయ అధికారి ఎన్ అన్వేష్ కుమార్



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం లోని బండమీద పల్లి గ్రామం లోని స్వర్ణభూమి ఫర్టిలైజర్స్ ఆర్గానిక్ ఎరువుల తయారీ కర్మాగారాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించటం జరిగింది. పలు రిజిస్టర్లు, ల్యాబోరేటరీ, తనిఖీ చేయటం జరిగింది. స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలి, తయారీ ఎరువుల వివరాలు క్రమంతప్పకుండ అధికారులకు తెలపాలని, మండల వ్యవసాయ అధికారి తయారు అయిన ఎరువు నమూనా లు తీసి ల్యాబ్ కి పంపాలని ఆదేశించటం జరిగింది. ఇందులో జిల్లా వ్యవసాయ సంచాలకుల కార్యాలయ వ్యవసాయ అధికారులు వంశీ కృష్ణ, రాకేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ పాల్గొన్నారు.

## పులివెందుల సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ విజిట్



ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయధికారి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. జి .రామ గోపాల్ సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు పులివెందుల జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ ఎం చంద్రశేఖర్ రెడ్డి గ పాల్గొన్నారు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప ను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, డి శివరాజ ఎస్ మహేశ్వర కోర్ట్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు ఖైదీలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం , ఆగష్టు 30, 2026


# రెడ్‌క్రాస్ సేవలను మరింత విస్తృతం చేసి ప్రజలకు చేరువ చేయాలి



**జిల్లాలోని అన్ని కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో యూత్, జూనియర్ రెడ్‌క్రాస్ ఏర్పాటు**

**సీపీఆర్, ప్రథమ చికిత్సపై పీఈటీలకు ప్రత్యేక శిక్షణ**

**రెడ్‌క్రాస్‌కు భూమి, బ్లడ్ బ్యాంక్ పరికరాల సమకూర్పునకు చర్యలు**

**ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజలకు అత్యవసర సమయాల్లో అండగా నిలిచేలా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి, జిల్లాలో రెడ్‌క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు సీపీఆర్, ప్రథమ చికిత్స వంటి ప్రాణరక్షణ శిక్షణలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శనివారం కలెక్టరేట్లోని పీజీ ఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక కార్యకలాపాల నివేదిక, ఆడిట్ ఖాతాలు, ఆదాయ-వ్యయ వివరాలను సమ ర్పించి ఆమోదిం చారు. రానున్న ఆర్థిక సం వత్సరానికి సంబంధించిన బడ్జెట్, కార్యాచర ణ ప్రణాళికపై చర్చించి ఆమోదం తెలిపారు. అనం తరం రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలకు విశేషంగా సహకరించిన వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరానికి రెడ్‌క్రాస్‌కు లభించిన అవార్డు, మెడల్ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదని, రెడ్‌క్రాస్‌లోని ప్రతి సభ్యుడు, వాలంటీర్, సిబ్బం ది సమిష్టి కృషికి లభించిన గుర్తింపుగా భావిం చాలని అన్నారు. అవార్డును ఒక ప్రతిని ధిగా కలెక్టర్‌కు అందజేసినప్పటికీ, అది మొత్తం రెడ్ క్రాస్ బృందానికి చెందుతుందని పేర్కొన్నారు.

**యూత్, జూనియర్ రెడ్‌క్రాస్ ఏర్పాటు**

జిల్లాలోని అన్ని కళాశాలల్లో యూత్ రెడ్‌క్రాస్‌ను, అన్ని ఉన్నత పాఠశా లల్లో జూనియర్ రెడ్‌క్రాస్‌ను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు సంబం ధించి పాఠశాల స్థాయిలో కార్య క్రమాలు చురుగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచిం చారు. జూనియర్ రెడ్‌క్రాస్ ఏర్పా టు, ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై పీఈటీలకు శిక్షణ అందించేందుకు మచిలీపట్నం, ఉయ్యూరు, గుడి వాడ ప్రాంతాల్లో మూడు ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచిం చారు. ఈ వర్క్‌షాప్‌ల ద్వారా పీఈటీలకు జూనియర్ రెడ్‌క్రాస్ ఏర్పాటు విధానం, ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై అవసరమైన శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో గోల్డెన్ అవర్‌లో సరైన సీపీఆర్, ప్రథమ చికిత్స అందించడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. రెడ్‌క్రాస్ ద్వారా అం దించే ఒక్క శిక్షణ కూడా భవిష్యత్తులో ఒక ప్రాణాన్ని కాపాడేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

**రెడ్‌క్రాస్‌కు భూమి, బ్లడ్ బ్యాంక్ పరికరాల సమకూర్పు**

మచిలీపట్నంలో డీఎంహెచ్ఓ కార్యాలయం పక్కన, అదేవిధంగా అలాగే చల్లపల్లి సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్‌కు భూమి కేటాయింపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.బ్లడ్ బ్యాంక్‌కు అవసరమైన పరికరాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా ఎన్‌హెచ్‌పీసీ నుంచి సమకూర్చేందుకు ఎంపీ సహకరించేందుకు అంగీకరించినట్లు సమావేశంలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను కలెక్టరేట్ నుంచి సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు మండలాల వారీగా షెడ్యూల్ రూపొందించి విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు, సేవా సంస్థల సహకా రంతో రక్తదాన శిబిరాలను విస్తృతంగా నిర్వహించేలా సమన్వయం చేయాలని ఆదేశించారు.సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ ఎస్ పోతురాజు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డి.ఆర్.కె. ప్రసాద్, కార్యదర్శి శంకర్‌నాథ్ భవిరి, కోశాధికారి పడమట సుకుమార్, డిఇఓ యువి సుబ్బారావు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ సతీష్, కమిటీ సభ్యులు, రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా ముగిసిన పవిత్రోత్సవాలు

**పాత యాగశాలలో అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతి, పవిత్ర మార్జనము అమ్మవారి సేవలో పాల్గొన్న ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వీకే శీనా నాయక్**

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో గత మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్న 'శ్రీ పరాభవ నామ సంవత్సర వార్షిక పవిత్రోత్సవాలు' శనివారం నాటితో శాస్త్రోక్తంగా, వైభవంగా ముగిశాయి.ముగింపు రోజైన శనివారం ఉదయం 9:30 గంటలకు కొండపై ఉన్న పాత యాగశాలలో ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు, వేద పండితుల ఆధ్వర్యంలో పవిత్రోత్సవాల ముగింపు క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాత యాగశాలలో వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ యజ్ఞ పరిసమాప్తిని సూచిస్తూ వేద పండితులు మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం యాగశాలలో పూజించిన పవిత్ర జలాలతో దేవ తామూర్తులకు, ఆలయ ప్రాంగణానికి సంప్రోక్షణ చేస్తూ శాంతి మార్జనము, ఆశీర్వచనం నిర్వ హించారు. ఆలయంలో తెలిసీ తెలియక జరిగే దోషాల నివారణార్థం, లోక కళ్యాణార్థం ఈ పవిత్రోత్సవాలను ఆనవాయితీ ప్రకారం వైదికంగా నిర్వహించినట్లు వైదిక కమిటీ తెలిపింది.పూర్ణాహుతి కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, కోట రవి కుమార్, వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మ ఆశీర్వచనం అందజేసి, తీర్థప్రసాదాలు మరియు శేషవస్త్రాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర బాబు,ఆలయ వైదిక కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషితో జిల్లాలో రహదారులకు కొత్త వెలుగు

**33.20 కి.మీ. మేర రోడ్ల అభివృద్ధికి రూ.55.70 కోట్లు**

**రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు**

**శ్రీకాకుళం జిల్లాలో రూ.55.70 కోట్లతో రోడ్ల విస్తరణ, అభివృద్ధి**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి ఫలితమే**

**కేంద్ర రహదారుల నిధి నుంచి అనుమతులు సాధించిన మంత్రి**



ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం:

జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టెక్కలి, నరసన్నపేట సహా, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో దెబ్బతిన్న కీలక రహదారుల పునర్నిర్మాణానికి భారీగా నిధులు తీసుకురావడంలో ఆయన విజయం సాధించారు. మంత్రి అచ్చెన్నాయుడు నిరంతర కృషి, పట్టుదలతో ప్రతిపాదించిన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా ముందస్తు అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.డోల-పొలాకి-నౌపడ రహదా రికి పూర్వవైభవం జిల్లాలోని అత్యంత ప్రాధాన్యత కలిగిన డోల-పొలాకి-నౌపడ రహదారి విస్తరణ, బలోపేతం పనులకు నిధులు కేటాయించారు. ఈ పనులను రెండు విభాగాలుగా చేపడుతున్నారు: మొదటి విడత (నరసన్నపేట/శ్రీకాకుళం పరిధి): కిలోమీటర్ 0/0 నుండి 17/0 వరకు మొత్తం 13.00 కిలోమీటర్ల పరిధిలోని రహదారి పనులకు రూ. 25.20 కోట్లు (రూ. 2,520 లక్షలు) మంజూరయ్యాయి. రెండో విడత (టెక్కలి/శ్రీకాకుళం పరిధి): కిలోమీటర్ 17/0 నుండి 37/200 వరకు మిగిలిన 20.20 కిలోమీటర్ల పరిధిలోని రోడ్డు పనులకు రూ. 30.50 కోట్లు (రూ. 3,050 లక్షలు) కేటాయించారు.మొత్తంగా డోల-పొలాకి-నౌపడ మార్గంలో 33.20 కిలోమీటర్ల పొడవైన రహదారి విస్తరణ కోసం రూ. 55.70 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.మంత్రి అచ్చెన్నాయుడికి కృతజ్ఞతలుకేంద్ర రహదారుల నిధి (సి ఆర్ ఐ ఎఫ్) స్కీమ్ ద్వారా నిధులు సమీకరించి, ఈ ముఖ్యమైన రహదారుల పనులకు జీవో (జీవో ఆర్టీ నం. 459, రవాణా, రహదారులు, భవనాల శాఖ, తేదీ: 28-08-2026) విడుదలయ్యేలా చేసిన మంత్రి అచ్చెన్నాయుడికి జిల్లా ప్రజలు, ఆయా ప్రజాప్రతినిధులు, వాహనదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే తీరప్రాంత గిరిజన, మత్స్యకార గ్రామాలతో పాటు నరసన్నపేట, టెక్కలి, నౌపడ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగవుతుందని, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు స్థానిక వ్యాపార, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఎంతో ఊతం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేశారు.

## నందమూరి హరికృష్ణకు నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి హరి కృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయ కులు మాట్లాడుతూ.. నందమూరి హరికృష్ణ తెలుగుదేశం పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయ మని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో చైతన్య రథసారథిగా వ్యవహరిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావును ప్రజల్లోకి తీసుకెళ్లడంతో హరికృష్ణ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ చేపట్టిన చైతన్య రథయాత్రలో హరికృష్ణ చూపిన అంకితభావం, పట్టుదల, ప్రజలతో మమేకమైన తీరు పార్టీ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నందమూరి హరికృష్ణ సేవలను పార్టీ శ్రేణులు ఎప్పటికీ స్మరించుకుంటాయని తెలిపారు.నందమూరి హరికృష్ణ ఆశయాలు, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయన కు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

## మాతృభాషకు సముచిత పీఠం..

## తెలుగు భాషా పరిరక్షణకు..కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

**విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు**

**సెప్టెంబర్ మొదటి వారంలో 'నంది నాటకోత్సవాల'పై కీలక ప్రకటన:మంత్రి కందుల దుర్గేష్**

**తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు 163వ జయంతి సందర్భంగా**

**19 మందికి 'తెలుగు భాషా పురస్కారాలు' ప్రదానం**

**పురస్కార గ్రహీతలకు రూ. 25,000 నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం బహూకరణ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :

సెప్టెంబర్ మొదటి వారంలో నంది నాటకోత్సవాల నిర్వహణపై కీలక ప్రకటన చేస్తామని, ఏడాది లోనే వీటిని కూటమి ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహిస్తుందని సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.విజయవాడ గవర్నర్ పేటలోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్వరాజ్ మైదానంలో ఉన్న డా. బీ. ఆర్. అంబేద్కర్ కళావేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామమూర్తి పంతులు 163వ జయంతి (తెలుగు భాషా దినోత్సవం) వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ 19 మంది ప్రముఖులకు 'తెలుగు భాషా పురస్కారాలు-2026' అందజేశారు. పురస్కార గ్రహీతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో పాటు రూ. 25,000 నగదు బహూకరించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రజలు మాట్లాడే భాషకు విద్యా సాహిత్య రంగాల్లో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడు తూ.. గ్రంథాలకే పరిమితమైన తెలుగును ప్రజాక్షేత్రంలోకి తెచ్చిన మహోన్న తుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు అని కొని యాడారు. కందుకూరి, గురజాడ, గిడుగుల కృషి వల్లే వ్యావ హారిక భాష ఉద్యమం రూపుదిద్దుకుందన్నారు. సవర భాషకు లిపిని రూపొందించి, బ్రిటిష్ ప్రభుత్వం తనకు ఇచ్చిన పారితోషికాన్ని సైతం ఆదివాసీల విద్యాభివృద్ధికి వెచ్చించిన త్యాగధ నుడు, సంఘసంస్కర్త గిడుగు అని గుర్తుచేశారు. తెలుగు భాషా పురస్కారాల ఎంపికకు సంబం ధించిన జి.ఓ ను కూడా తెలుగులోనే జారీ చేయ డం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు మాతృభాషకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాలో వ్యావహారిక భాషా సంఘాల ఏర్పాటు కు సాంస్కృతిక శాఖ తరఫున పూర్తి సహకారం ఉంటుందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని అధికార భాషా సంఘం చైర్మన్‌కు సూచించారు. ఇంగ్లీష్, హిందీ నేర్చుకోవడం అవసరమే అయినా, మాతృభాషను మరువకూడదని పిలుపునిచ్చారు. కన్నతల్లి పాలతో పెరిగిన బిడ్డను మాతృభాషతో, పోత పాలతో పెరిగిన బిడ్డను ఆంగ్లంతో పోలుస్తూ ప్రాథమిక విద్య తెలుగులోనే సాగాలని నొక్కిచెప్పారు. ప్రతి ఏటా ఉగాది, కందుకూరి, తెలుగు భాషా పురస్కారాలను క్రమం తప్పకుండా ప్రదానం చేస్తామని వెల్లడించారు. పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్ మాట్లాడుతూ.. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'గా గుర్తింపు పొందిన తెలుగు భాషకు అగ్రతాం బూ లం ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తెలుగులో రాయడం, మాట్లాడడం, చదవడాన్ని ప్రోత్సహించినప్పుడే గిడుగు రామమూర్తి పంతులు ఆశయాలను నెరవేర్చినట్లవుతుందని అన్నారు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో పని చేస్తుండటం వల్ల తనకూ తెలుగు భాషపై గౌరవం మరింత పెరిగిందన్నారు. గిడుగు రామ మూర్తి పంతులు సాగించిన వ్యావహారిక భాషా ఉద్యమ ఫలితంగానే నేడు సామాన్య ప్రజలకు కూడా భాష ఎంతో చేరువైందని కొనియాడారు. సాంస్కృ తిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ.. తెలుగు భాషా పరిరక్షణకు, ఉనికికి కృషి చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కోరారు. గిడుగు జీవితాంతం చేసిన పోరాట ఫలమే నేడు మనం చదువుకుంటున్న సాహిత్యం, కావ్యాలు'




పాఠ్యాంశాలని స్పష్టం చేశారు. భాషా వికాసానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపా లకృష్ణ మాట్లాడుతూ.. తెలుగు భాషకు పూర్వవైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నాటక రంగం ద్వారానే భాష ప్రజల హృదయాలకు మరింత చేరువైందని, త్వరలోనే నంది నాటకోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం చైర్మన్ పూల త్రివిక్రమ్ రావు మాట్లాడుతూ.. వాడుక భాషా పరి వ్యాప్తికి గిడుగు రామమూర్తి పంతులు తమ జీవితాన్ని ధారపోశారన్నారు.కందుకూరి, గురుజాడ, గిడు గులతో పాటు సీపీ బ్రౌన్, పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ వంటి మహనీయులు తెలుగుకు అందించిన సేవలు అనన్యమైనవని గుర్తుచేశారు. 'ఐ లవ్ విజయవాడ' వంటి నామఫలకాలు తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించారు. ప్రతి ఇంట్లో తెలుగు వినిపించాలని, సభా సంఘాల ఏర్పా టుకు కార్యా చరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు.

**పుస్తకావిష్కరణ & పురస్కార గ్రహీతలు:**

ఈ వేడుకలో గిడుగు వేంకట రామమూర్తి పంతులు మునిమనవడు నాగేశ్వరరావు రచించిన 'కావ్య మల్లికలు' పుస్తకాన్ని మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. తెలుగు భాషా పురస్కారాలు అందుకున్న జంధ్యాల కనకదుర్గ, చందలూరి నారాయణరావు, యు.భూదేవి, కె.పుష్ప, ముత్తేవి రవీంద్రనాథ్, బాలాంతపు వెంకట రమణ, అబ్దుల్ హకీమ్ జాని, ఎస్.వి. రాఘవేంద్ర రావు, పి.విజయ్ కుమార్, బొగ్గవరపు మాల్యాద్రి, చిలుకూరి శ్రీనివాసరావు, నాగసూరి వేణుగోపాల రావు, జంధ్యాల శరత్ బాబు, కోయి కోటేశ్వర రావు, కే.వి.ఎల్.ఎన్. శర్మ, ఎం.రామకృష్ణ, వీవీఐటీయూ పుస్తక ప్రచురణ సంస్థ, వేమూరి శ్రీనివాస్, కొల్లి రమావతి లు మాట్లాడు తూ.. భాషా వికాసానికి కృషి చేస్తున్న తమను గుర్తించి పురస్కా రాలు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్‌కు, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు కళావేదికకు విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ కు వివిధ జానపద నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళా వేదిక ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలుగు తల్లి విగ్రహానికి మంత్రి కందుల దుర్గేష్ పూలమాలవేసి నమస్కరించారు..కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, మండలి వెంకటకృష్ణారావు అధికార భాష సంఘం చైర్మన్ పూల త్రివిక్రమ రావు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జానపద అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, గిడుగు వెంకట రామమూ ర్తి పంతులు ముని మనవడు నాగేశ్వరరావు తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**మండలి వెంకట్రామ్ రూ.10వేలు ఆర్థిక సహాయం**

**టీ.కొత్తపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో రూ.55వేలు ఆర్థిక సహాయం**

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

జనసేన పార్టీ కార్యకర్త కుటుంబానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచారు. మండల పరిధిలోని టీ.కొత్తపాలెం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త బండ్రెడ్డి బాలకృష్ణ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి జనసేన ఆధ్వ ర్యంలో సహాయం చేశారు. బాలకృష్ణ కుటుంబ సభ్యులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించి, తనవంతుగా వారి కుటుంబానికి రూ.10,000లు ఆర్థిక సహాయం అందచేశారు. టీ.కొత్తపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో గ్రామ యువకులు రూ.55వేలు ఆర్థిక సహాయం సమీకరించి అందచేశారు. యుక్త వయసులో దాతృత్వం చూపిన యువ కులను వెంకట్రామ్ అభినందించారు. బాలకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం గ్రామంలో లేబాక కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యు లను మండలి వెంకట్రామ్ పరామర్శించారు. మండల పరిధిలోని నాలి గ్రామంలో మాజీ సర్పంచ్, మత్స్యకారుల సొసైటీ మాజీ అధ్యక్షులు కొప్పనాతి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను వెంకట్రామ్ పరామర్శించారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సాను భూతి



తెలిపారు. దిండి గ్రామంలో ఇటీవల ప్రమాదంలో దిమిటి వెంకటేశ్వరమ్మ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను వెంకట్రామ్ పరామర్శించారు. ఆయన వెంట నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు (చినబాబు), జనసేన పార్టీ మండల నాయకులు బండ్రెడ్డి హరి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, నంగే గడ్డ మాజీ సర్పంచ్ బావిరెడ్డి వెంకటేశ్వరావు, ఎంపీ టీసీ పోల్లాటి ధనుంజయరావు, మాజీ ఎంపీ టీసీ కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, తోట కొండ లు, కట్టా శ్రీనివాసరావు, లోయ రామా రావు, లోయ మస్తాన్, లోయ శ్రీనివాసరావు, చింతా సోంబాబు, కారాని రాంకుమార్, విశ్వనాధపల్లి వీరబాబు, కొప్పనాతి వెంకటేశ్వరరావు, సైకం నాగార్జున, వడ్లమూడి రామకృష్ణ, రేమాల నరసింహారావు, భోగాది బాల, విశ్వనాధపల్లి నాంచారయ్య, బండ్రెడ్డి శేషగిరిరావు, లేబాక నవీన్, చలమలశెట్టి నానీ, భోగాది కరుణాకర్, బండ్రెడ్డి శ్యాం, బండ్రెడ్డి దినేష్, మెండు గోపీ, బండ్రెడ్డి తేజ, బండ్రెడ్డి నిఖిల్, బండ్రెడ్డి బబ్లు, తోట గోపి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## సోములగూడెంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

మండలంలోని సోములగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహర్ రావు అధ్యక్షతన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడా దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, 100 మీటర్ల పరుగు పందేలు నిర్వహించారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు స్ఫూర్తి పెరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మనోహర్ రావు తెలిపారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధముగా ఈ పాఠశాల నుండి జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో మూడు సార్లు పాల్గొని మడకం సురేఖ రజతం పతకం, బంధం సరిత రెండు సార్లు పాల్గొని కాంస్యం పతకాన్నీ, బీరబోయిన శ్రావణి ఒక్క సారి పాల్గొనడం జరిగింది. వీరికి పాఠశాల బృందం ప్రత్యేక అభినందిస్తూ వారిని సన్మానించారు. తెలుగు భాషా దినోత్సవంలో భాగంగా తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులచే పద్య పఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తెలుగును మాతృభాషగా గౌరవించాలని, మాట్లాడాలని, చదవాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి



చాట్రాయి మండలంలోని తుమ్మ గూడెం గ్రామంలో ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాలలో తెలుగు భాష దినోత్సవవేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంపా వెంకటరావు తెలియజేసినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మాతృ భాష నందు పట్టు కలిగి ఉండటం వలన మిగతా భాషల్లో కూడా అర్థం చేసుకోవడం ఈజీగా ఉంటుందని అందుకే మాతృభాషను ఐదు తరగతుల వరకు ఉంచాలని ప్రభుత్వానికి తెలియజేసినారు. ప్రాథమిక విద్య మాతృ భాషలోనే కొనసాగాలని జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతృభాష అని,బిడ్డ కూడా మొదటి భాష తల్లి దగ్గరే నేర్చుకుంటుందని తెలియజేసినారు. వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు రామ్మూర్తి తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచ్చానాన్ని అన్ని ప్రజల వాడుక భాషలో తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోనే భాషలో ఉన్న అందాన్ని వీలును తెలియజేపిన మహనీయుడు. అని అన్నారు ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలపురుషుడు బహు భాషా శాస్త్రవేత్త,చరిత్ర కారుడు.సంఘసంస్కర్త,హేతువాది శిష్ట జనా వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషి చేసిన అచ్చ తెలుగు చిచ్చరపిడుగు గిడుగు రామమూర్తి. అని అన్నారు.పండితులకే పరిమితైన సాహిత్య సృష్టి, సృజనాత్మక శక్తి వున్న ప్రతి ఒకరికి వీలైంది అని చెప్పినారు.అందుకే గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామని అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జరుపుకుంటామని క్రీడలు ఆడటం వల్ల విద్యార్థుల్లో మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని తద్వారా విద్యార్థులలో చదువు యందు ఆసక్తి ఉంటుందని ప్రధానోపాధ్యాయులు గంప వెంకట్రావు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ . హసీనా, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# ఆత్మహత్యలకు ఆలవాలంగా మారిన చించినాడ బ్రిడ్జి

- భార్యాభర్తల ఆత్మహత్యలో భర్త డెడ్ బాడీ లభ్యం, భార్య డెడ్ బాడీ కోసం గాలింపు
- పట్టించుకోని పాలకులు అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ– తూర్పుగోదావరి జిల్లా దిండి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి ఆత్మహత్యలకు ఆలవాలంగా మారిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రెండు రోజుల క్రితం అప్పుల కారణంగా ఆర్థిక ఇబ్బందులతో మూడేళ్ల పిల్లవాడిని గట్టుపై వదిలేసి, చించినాడ బ్రిడ్జిపై నుంచి గోదాట్లోకి దూకిన దొడ్డ సాయి, శిరీషలలో దొడ్డ సాయి మృతదేహం లభ్యమైనట్లు తెలిసింది. ఇంకా శిరీష మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. కాగా మూడేళ్ల పిల్లవాడిని పిల్లవాడు నానమ్మ ఇల్లు వేల్పూరుకు తీసుకెళ్లినట్లు తెలిసింది. ఏటా ఇలాంటి ఆత్మహత్యలు ఎన్నో జరుగుతున్న వారి ప్రాణాల గురించి అటు అధికారులు కానీ ఇటు పాలకులు గాని పట్టించుకోకపోవడం దురదృష్టకరమైన విషయమని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏ ప్రభుత్వము వచ్చినా ఎంతసేపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చి ఓట్ల లబ్ధి కోసం చూసుకుంటున్నారు తప్ప ఇక్కడ ఎన్నో ప్రాణాలు పోగొట్టుకుంటున్న అభాగ్యుల గురించి ఎవరు ఆలోచించట్లేదు. కనీసం బ్రిడ్జికి ఇరువైపులా గోడ ఎక్కి దూకడానికి వీలులేని విధంగా గోడ ఎత్తును పెంచితే సరిపోతుందని, లేదంటే రాత్రులందు గస్తీ ఏర్పాటు చేయాలని పలువురు సూచిస్తున్నారు. కావున మరికొందరు ఈ బ్రిడ్జి వద్ద ప్రాణాలు పోగొట్టుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని పాలకులను, అధికారులను తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

# దళితులు ఐక్యంగా పోరాడాలి

ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి

చాట్రాయి మండలంలోని దళిత నాయకుల ఆత్మీయ సమావేశం శనివారం గడ్డం రమేష్ రెడ్డి ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి దళిత నాయకుడు తేళ్లూరి శేఖర్ అధ్యక్షత నిర్వహించగా ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశంలో దళిత నాయకులు నక్క రాము మాట్లాడుతూ దళితులు అందరూ అభివృద్ధి చెందాలని గ్రామాలలో ఉన్న దళితుల సమస్యలు పరిష్కరించుకోవడం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు. దళిత నాయకుడు తేనేటి కిరణ్ బాబు మాట్లాడుతూ దళితులు రాజకీయంగా, ఆర్థికంగా,, సామాజికంగా, సంక్షేమ రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. మండల దళిత నాయకుడు



గార్లపాటి మా రేష్ మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో దళితులు గెలుపు దిశగా పయనించాలని దళితుల సమస్యలు అన్నీ కూడా రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి దృష్టికితీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా మనము ముందడుగు వేయాలని అన్నారు. 59 ఉప కులాల ఉన్నటువంటి దళితులు అందరూ ఐక్యమై మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలని మనమే నాయకులుగా ఎదగాలని వేరే నాయకులను ఆశ్రయించవద్దని ఏ సమస్య వచ్చినా దళిత ఐక్యవేదిక నాయకత్వంలో పరిష్కరించుకోవాలని అన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి అనేక పార్టీ నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తున్నామని కానీ మనకు సరైన గుర్తింపు లేదని దళితుల కేవలం ఓట్లు వేయడానికి కాదని సీట్లు కూడా గెలుచుకుని అధికారాన్ని చేపట్టే దిశగా పయనించాలని అన్నారు. పార్టీలకతీతంగా రాజకీయంగా ఎదగాలని విద్య ,వైద్య ,సంక్షేమ రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మ జ్యోతిరావు పూలే ,డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ వారు ఇచ్చిన స్ఫూర్తితో కార్యక్రమాలు చేపట్టి మనమందరం నాయకులుగా ఎదగాలని అన్నారు.

ఈ సమావేశంలో కోటా జోషి, కొమ్ము సుజాన్ రావు, కొమ్ము ఆనందం, మోదుగు ముత్తయ్య, కొమ్ము ప్రసాద్, దుర్గం పుల్లారావు మాట్లాడారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మ జ్యోతిరావు పూలే ,డాక్టర్ బాబు జగజీవనరామ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో దళిత నాయకులు యువకులు 100 మంది పైగా పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ, రసధునిసాహితీ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచనల పోటీలు...బహుమతి ప్రధానోత్సవం.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బి. ఆర్. ఎమ్. వి. ఉన్నత పాఠశాల నందు సహకారం తో...రసధుని, మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్యర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు సీనియర్ విభాగంలో 8,9 తరగతులకు "తెలుగుభాషా మాధుర్యం", జూనియర్ విభాగంలో 6,7 తరగతులకు "పోతన, వేమన, దేవరకొండ బాలగంగాధరతిలక్" అంశాలపై వ్యాసరచన పోటీలను శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి ఎన్.వి.ఎస్. గంగాధరశర్మ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందచేసారు. ఈ తెలుగుభాషా దినోత్సవ సభకు రసధుని ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం స్వాగతంపలుకగా, కొట్టి భాస్కరరావు అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిధులుగా బి. ఆర్.ఎమ్.వి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్.శివలీల, బిసి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. సూర్యకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యవక్త విశిష్ట కవి, రచయిత మామిడిశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలుగుభాష కేవలం మనం మాట్లాడుకునే భాష మాత్రమే కాదని, మనసంస్కృతి,సాంప్రదాయం, మన చరిత్ర, మనభావోద్వేగాలకు ప్రతిరూపమన్నారు. ప్రతిసంవత్సరం ఆగష్టు 29వ తేదీన తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతి రోజున తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాషను పండితుల గ్రాంధిక భాషనుండి సామాన్యులకుఅర్ధమయ్యే వ్యవహారిక భాషవైపు తీసుకురావడానికి గిడుగువారు గొప్ప ఉద్యమంచేసి సఫలికృతులయ్యారు. అందుకేమనభాష ఇంత తియ్యగా, సుందరంగా, వినసొంపుగా ఉంటుందన్నారు. నన్నయ్య, తిక్కన, యర్రాప్రగడ వంటి మహాకవుల నుండి శ్రీనాధుడు,పోతన, అన్నమయ్య, వేమన, శ్రీకృష్ణదేవరాయలు,గురజాడ, శ్రీశ్రీవంటి మహనీయులను తెలుగుభాష అక్కున చేర్చుకుందని వివరించారు. వేదికను అలంకరించిన వి.వి.ఎస్.ఎన్. రాజు, కోలాటి పెద్దిరాజు, జక్కుల నాగేశ్వరరావు, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు అనిశెట్టి వెంకటేశ్వర రావు, గిడుగు శ్రీనివాసరావు సంయుక్త నిర్వహణ లో అతిథులను, ముఖ్యవక్తను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కలిదిండి వెంకటపతి వర్మ, జి ఎస్ ఎన్ మూర్తి,భట్టిప్రోలు సత్యనారాయణ, వామన మూర్తి, ఉపాధ్యాయులు నిర్మలా రాణి, దక్షిణమూర్తి, రోజా, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# రావికంపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు ఏమైంది?

- చట్టాల గురించి ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి?
- ఉపాధ్యాయులు చేసే ఆగడాల రోజురోజుకి శృతి మించుతున్నాయా?
- ఈ పాఠశాలలో అవునవే సమాధానాలు వస్తున్నాయి

ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

గత నెలలో 24, 25 తారీకులలో సంఘటన గుర్తు చేస్తున్నాయి. నాడు ఉపాధ్యాయుడు ఆడపిల్లలను అసభ్యంగా చూడడమే కాకుండా వివిధ ప్రాంతాలలో నొక్కుతూ ఉండడంతో పదో తరగతి పిల్లలందరూ ఊకోమ్మడిగా ఉపాధ్యాయునిపై తిరుగుబాటు చేశారు. ఆ మాస్టారు మా క్లాస్ కి వస్తే బాయ్ కట్ చేస్తామని హెచ్చరించి పరిస్థితి నెలకొంది. గతంలో కూడా ఉపాధ్యాయుడు వేరే పాఠశాలలో ఇదే విధంగా వ్యవహరించడం ఇక్కడికి ట్రాన్స్ఫర్ అయినట్లు సమాచారం. ఆ నేపథ్యంలో మిగిలిన మహిళ ఉపాధ్యాయులు తక్షణము ఆయనను క్లాస్ మార్చి వేరే క్లాస్ కి పంపించారు. ఇంత జరిగినా ఆ పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయులు ఉమ్మడి భీమరాజుకి ఏమి పట్టినట్లు వ్యవహరించారు. అమ్మాయిలు తల్లిదండ్రులు కూడా వచ్చి ఉపాధ్యాయుని హెచ్చరించిన ఏమీ చేయలేని పరిస్థితిలో ఆయన ఉండిపోయారు. అదే రోజున ఒక ఉపాధ్యాయుడు మగ పిల్లలు పైన చేయి చేసుకోవడంతో మనస్థాపంతో ఉరి వేసుకున్నట్లు తెలియ వచ్చింది.

**"ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడి భీమరాజు వివరణ "**

ప్రధానోపాధ్యాయుడు ఉమ్మడి భీమరాజు వివరణ ప్రకారం ఆరోజు జరిగిన సంఘటన యదార్థమేనని తనకు అనారోగ్యంగా ఉండడం చేత టాబ్లెట్ వేసుకొని పాఠశాలలోనూ నిద్రించానని ఆయన చెప్పారు. ఆ ఉపాధ్యాయుని పదో తరగతి నుండి 9వ తరగతి పిల్లలకు మార్చడం కూడా తనకు తెలియదని చెప్పారు. వీటన్నిటి పైన పై స్థాయి అధికారులకు నివేదిస్తానని చెప్పారు.జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్ ఆధ్వర్యంలో, తడికల



పూడి మహిళా ఎస్.ఐ. వల్లి పద్మ మరియు వారి సిబ్బంది రావికంపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.జంగారెడ్డిగూడెం డిఎస్పి వెంకటేశ్వర్లు ఇన్స్పెక్టర్ ఎం.వి. సుభాష్ మార్గదర్శకత్వంలో, తడికలపూడి మహిళా ఎస్.ఐ. వల్లి పద్మ మరియు పోలీస్ సిబ్బంది రావికంపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విద్యార్థులకు సమాజంలో రక్షణ కల్పించే కొత్త చట్టాల గురించి మరియు వాటి అమలు తీరును వివరించారు. మహిళలు మరియు విద్యార్థుల రక్షణార్థం రూపొందించిన 'శక్తి యాప్' గురించి, అలాగే అత్యవసర సహాయం కోసం 'సైబర్ క్రైమ్', 'డయల్ 112' మరియు '181' నంబర్ల ప్రాముఖ్యతను తెలియజేసి, వాటిని ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ జీవితంలో చదువుకునే ముఖ్యమైన తొలి 20 సంవత్సరాలు కష్టపడి, బాధ్యతాయుతంగా తలదించుకుని ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టి కష్టపడితే, ఆ తర్వాత వచ్చే 80 సంవత్సరాలు సమాజంలో తలఎత్తుకుని గౌరవప్రదంగా జీవించవచ్చని విద్యార్థులకు హితబోధ చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని, చెడు వ్యసనాలు మరియు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఏది ఏమైనా పిల్లల కన్నా ముందు ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కార్మిక సంక్షేమం కోసం సీఐటీయూను గెలిపించాలి



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

కుశలవ పరిశ్రమలో ఈ నెల 31న జరిగే గుర్తింపు ఎన్నికల్లో కార్మిక సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూను గెలిపించాలని కుశలవ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్వీడీ ప్రసాద్, యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు డీవీ కృష్ణ కోరారు. శనివారం ఫ్యాక్టరీ వద్ద జరిగిన ఎన్నికల ప్రచార గేటు సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కార్మికుల వేతనాల పెంపు, సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించి, యాజమాన్య నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి హక్కుల సాధనకు కృషి చేశామని తెలిపారు. పరిశ్రమలో కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయించామని, భవిష్యత్తులో మెరుగైన వేతన ఒప్పందం కోసం సీఐటీయూను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలతో ప్రలోభపెట్టే ప్రయత్నాలను కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశానికి యూనియన్ అధ్యక్షులు అయ్యప్ప అధ్యక్షత వహించగా సీఐటీయూ నాయకులు జి.రాజు, పి.పెద్దిరాజు, కేవీకేఎస్ ప్రసాద్, బీఎన్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పరిశీలనకు ప్రత్యేక ప్రచార దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించనున్నట్లు నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు తమకు సంబంధించిన పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని 18 సంవత్సరాలు నిండిన అర్హులైన పౌరులు రేపు ఫారం–6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫారం–6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు ఆగస్టు 30 చివరి తేదీ కావడంతో అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సంబంధిత బూత్ స్థాయి అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సబ్ కలెక్టర్ వినూత్న సూచించారు..

## కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు సెప్టెంబర్ 2న పరీక్షలకు హాజరుకావాలి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

నరసింగపాలెం గ్రామంలో జూలై 29 నుంచి ఆగస్టు 7 వరకు ఖండబట్టు వారి సహకారం తో శంకర్ నేత్రాలయ, చెన్నై వారి ఆధ్వర్యం లో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు సెప్టెంబర్ 2న ఉదయం 8 గంటలకు గ్రామంలో జరిగే వైద్య పరీక్షలకు తప్పనిసరిగా హాజరుకావాలని వైద్యులు అలెగ్జాండర్ అలెక్స్ తెలిపారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్లు చేయించు కున్న వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకుని పరీక్షలకు హాజరై కార్యక్రమా నికి సహకరించాలని ఆయన కోరారు.

## నూజివీడులో తెలుగు భాషా దినోత్సవం, నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

తెలుగు భాషా దినోత్సవం, నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నూజివీడు శ్రీ శారద పాఠశాల విద్యార్థులు పట్టణంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి బయలుదేరిన విద్యార్థులు పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీగా సాగి, చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో మానవ హారం నిర్వహించారు. తెలుగు భాషను కాపాడుకుందాం, మాతృభాషను గౌరవిద్దాం, క్రీడల్లో చురుగ్గా పాల్గొందాం అనే సందేశాలను విద్యార్థులు నినాదాల ద్వారా ప్రజలకు తెలియజేశారు.అనంతరం తెలుగు భాష గొప్పతనం, క్రీడల ప్రాధాన్యతను చాటిచెప్పే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ శారద విద్యాసంస్థల చైర్మన్ కుప్పాల శంకర్రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను ఎప్పటికీ మరవకూడదని అన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనం, మన సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్యం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు తెలుగు భాషను చదవడం, రాయడం, మాట్లాడడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.అలాగే నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వివిధ క్రీడల్లో దేశానికి ఎన్నో పతకాలు సాధించిన క్రీడాకారులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని, క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యతో పాటు భాష, సంస్కృతి, క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి శ్రీ శారద విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని చైర్మన్ కుప్పాల శంకర్రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

సాయి స్ఫూర్తి ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రక్కిలంక ఆటోనగర్‌లో కార్మికులు, ఆటో కార్మికుల కుటుంబ సభ్యులకు, పోలిస్ సిబ్బంది కి ఉపయోగపడేలా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.
ఈ శిబిరంలో జనరల్ వైద్య పరీక్షలతో పాటు ఈసీజీ, బీపీ, షుగర్, చిన్నపిల్లల వైద్యం, ఎముకల వ్యాధులకు సంబంధించిన నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన మందులను కూడా ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్. జగదీశ్, డా. డి. రామారావు, డా. మౌనిక, ఆస్పత్రి సీఈవో గుడా విజయరాజు, మేనేజింగ్ పార్టనర్ సుధీర్‌తో పాటు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## కోలాహలంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

కళాశాల విద్యార్థులు వ్యక్తిగత క్రమశిఓణ కలిగి ఉండి, సోషల్ మీడియా కు, మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కరిబండి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ పి మురళి అన్నారు. తాళ్లపూడి లోని కరిబండి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ని ఎస్‌కే ఎస్ఎం డిగ్రీ, ఎస్‌జిఆర్ అండ్ ఎస్ఎస్‌కే జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల కు సీనియర్ విద్యార్థులు కొలహాలంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో కనువిందు చేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ కరిబండి త్రినాథ స్వామి, ప్రిన్సిపాల్ పి మురళి, వైస్ ప్రిన్సిపాల్ డి.మాధవరావు, అధ్యాపకులు పాపారావు, ఎం. సత్యనారాయణ, రాజ్‌పాల్, సత్య, నాగబాబు, రాజువర్ధన్, అమరేంద్ర, గీత, శ్రావంతి, రాధ లక్ష్మి, పద్మ కుమారి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సారా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడి

-1,200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మండలం రాగోలపల్లి రెవెన్యూ పరిధిలో సారా తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో తాళ్లపూడి పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ టి. రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన ఆరు బెల్లపు ఊట డ్రమ్ములను గుర్తించి, సుమారు 1,200 లీటర్ల బెల్లపు ఊటను పారబోసి ధ్వంసం చేశారు. అలాగే సారా తయారీకి వినియోగించే 25 కిలోల అమ్మోనియాను కూడా స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ టి.రామకృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పెద్దేవం జెడ్పీ హైస్కూల్‌లో

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

పెద్దేవం గ్రామంలోని జి.ఎస్.రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ క్రీడలను ప్రతి ఒక్కరూ తమ జీవనంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని, విద్యార్థులు క్రీడాకారులుగా, క్రీడాకారిణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మూడు ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు సాధించిన మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాల నుంచి ఐదుగురు క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన పీఈటీ అంబటి సూర్య మనోజ్ఞను జోడాల వెంకట్ దంపతులు శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, రమాదేవి, సూర్య మనోజ్ఞ, శాంతికుమారి, మధులతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మండలము జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అన్నవరములో ఈ రోజు గిడుగు రామమూర్తి చిత్రపఠానికి సీనియర్ తెలుగు టీచర్ శ్రీమంప్రగలక్ష్మీ, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు దుర్గా మల్లేశ్వరరావు పూల మాలంకృతము చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని విజయకుమారి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి గూర్చి, తెలుగుభాషకు చేసిన సేవలు గూర్చి వివరించారు. గిడుగురామమూర్తి పేరుమీద తెలుగుభాషాదినోత్సవము జరుపుకుంటారని తెలిపారు. అలాగే హాకీమాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవము సంధర్ధముగా ప్రతిసంవత్సరము ఆగష్టు 29 క్రీడా దినోత్సవము, మరియు తెలుగు భాషాదినోత్సవము జరుపుకుంటామని ప్రధానోపాధ్యాయని విజయ కుమారి తెలిపారు. యం.వి.రమణ టీచర్ మాట్లాడుతూ వ్యవహారిక భాషాఉద్యమ నాయకుడుగా కీర్తించారు.' సవర భాషను ప్రవేశపెట్టారు. గిరిజనులతో మమేకమై వారికి కూడా ఒక భాష ఉంటుందని ప్రపంచానికి తెలియచేశారు. గురజాడ అప్పారావు మరియు గిడుగు వెంకటరామమూర్తిలను జివి స్కేర్ అని పిలిచేవారని తెలిపారు. తెలుగుభాషా వికాసానికి కృషి చేసిన మహనీయుడు అని తెలిపారు. గొప్పవిద్యావేత్త, రచయిత, సంఘసంస్కర్త గా పేరు గాంచినాడు అని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు నాగేంద్రరావు,నాగరాజు,దుర్గామల్లేశ్వర రావు, జయకుమారి, ,యం వి.రమణ, కృష్ణ కుమారి వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర పాల్గొన్నారు.

## నీటి కోసం బిందెలతో రోడ్డెక్కిన గట్టు వాసులు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గట్టు ప్రాంతంలో గత మూడు నెలలుగా తాగునీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానికులు శనివారం బిందెలు చేతబూని ఆగిరిపల్లి ప్రధాన కూడలిలోని స్టేట్ బ్యాంక్ సమీపంలో ధర్నాకు దిగారు. "నీళ్లు లేకుండా ఎలా బతకాలి.. మాకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. గతంలో జూన్ 7వ తేదీన 'ప్రజా భూమి' పత్రికలో గట్టు ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యపై వార్త ప్రచురించినప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని స్థానికులు తెలిపారు. నూజివీడు డీఎస్పీ ప్రసాద్, ఆగిరిపల్లి ఎస్సై నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రెండు రోజులు సమయం ఇవ్వాలని, సోమవారం సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నచ్చజెప్పడంతో స్థానికులు ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, బహిరంగంగా ధర్నాకు దిగడం సరికాదని, ఇలాంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు

## పీలేరు ఎస్‌కేఆర్ ఆసుపత్రిలో రోగి మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: దుబ్బా శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి-పీలేరు

పీలేరు పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రైవేట్ ఆసుపత్రిలో కిడ్నీలో రాళ్ల సమస్యతో చికిత్స కోసం చేరిన కె. సురేంద్ర (42) ఆపరేషన్‌కు తీసుకెళ్లిన కొద్దిసేపటికే మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్ డిమాండ్ చేశారు. కేవీపల్లె మండలం ఎంవీపల్లె పంచాయతీ జాంద్రపేటకు చెందిన కె. సురేంద్ర ఈ నెల 26న చికిత్స కోసం పీలేరులోని ఎస్‌కేఆర్ ఆసుపత్రిలో చేరారని, ఆపరేషన్ కోసం ఆసుపత్రి సిబ్బంది రూ.35 వేల నగదు తీసుకున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆగస్టు 27న ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లిన కొద్దిసేపటికే సురేంద్ర ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారని తెలిపారు. అయితే సురేంద్ర స్పృహ తప్పారని చెబుతూ మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ఎస్వీఐఎంఎస్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు అక్కడి వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సురేంద్ర మృతికి అసలు కారణం ఏమిటి, ఆపరేషన్‌కు ముందు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారా, అనస్థీషియా ఇచ్చిన వ్యక్తి అర్హత కలిగిన నిపుణుడేనా, ఆపరేషన్ సమయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఆసుపత్రిలో తగిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందన్నారు.
రోగి ఆరోగ్య పరిస్థితి విషమించిన వెంటనే కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం అందించారా, సురేంద్రను ఎలాంటి పరిస్థితుల్లో తిరుపతికి తరలించారు, ఆసుపత్రిలో ఆపరేషన్ మరియు అనస్థీషియా కు సంబంధించిన అన్ని నిబంధనలు పాటించారా అనే అంశాలపై అధికారులు క్షుణ్ణంగా విచారణ జరపాలని కోరారు. అలాగే ఆసుపత్రి లైసెన్సులు, వైద్య సిబ్బంది అర్హతలు, అత్యవసర వైద్య సదుపాయాలు, ఆపరేషన్ మరియు అనస్థీషియా రికార్డులను పరిశీలించాలని అన్నారు. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటనలో నిజాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని శ్రీకాంత్ అన్నారు. వైద్య నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులైన వైద్యులు, సిబ్బంది, ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా, బాధ్యత నిర్ధారణ అయిన పక్షంలో చట్టప్రకారం తగిన నష్టపరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నమయ్య జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది అర్హతలు, అత్యవసర సదుపాయాలు మరియు అనుమతులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని దుబ్బా శ్రీకాంత్ కోరారు. ఈ ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున ఫిర్యాదు చేసి, అవసరమైన ఉన్నతస్థాయి విచారణకు కోరనున్నట్లు తెలిపారు.

## కాలికామాత విగ్రహం విషయంలో హిందూ భక్తుల మనోభావాలను గౌరవించాలి

### చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా తీరుపై భక్తుల ఆవేదన





ప్రజా భూమి ప్రతినిధి-చంద్రగిరి

చంద్రగిరి మండలంలోని బ్రహ్మంగారి కోనేరు సమీపంలో కాలికామాత పంచలోహ విగ్రహం లభ్యమైనట్లు సమాచారం వెలువడిన నేపథ్యంలో, ఆ విగ్రహానికి సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా తీరుపై హిందూ భక్తులు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని పలువురు పేర్కొన్నారు. హిందూ దేవతా విగ్రహాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనే సమయంలో అక్కడి ఆచారాలు, సంప్రదాయాలు, భక్తుల మనోభావాలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ముఖ్యంగా దేవతా విగ్రహం వంటి పవిత్రమైన అంశానికి సంబంధించిన కార్యక్రమంలో పాదరక్షలు ధరించి పాల్గొనడం సరైన పద్ధతేనా? అనే ప్రశ్నను పలువురు భక్తులు లేవనెత్తుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు ఏ మతానికి చెందిన వారైనా సరే, అన్ని మతాల విశ్వాసాలు, ఆచారాలు మరియు భావోద్వేగాలను గౌరవిస్తూ వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై సంబంధిత పార్టీ నాయకత్వం, అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సందర్భాల్లో అన్ని వర్గాల మనోభావాలను గౌరవించే విధంగా కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## మాతృభాషా పరిరక్షణకు నడుం బిగిద్దాం!

### తోడతర జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా మాతృభాషా, క్రీడా దినోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి-తవణంపల్లి

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం మాతృభాషను పరిరక్షించుకోవడంతో పాటు విద్యార్థుల్లో మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతో అవసరమని తోడతర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాతుంబి పేర్కొన్నారు. తవణంపల్లె మండలం తోడతర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ మాతృభాష, క్రీడలు విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని నిత్య ఆత్మ వంటిది" అని పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం గిడుగు వెంకట రామమూర్తి పంతులు చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వ్యావహారిక భాషోద్యమ పితామహుడిగా గిడుగు రామమూర్తి పంతులు కీర్తించబడుతున్నారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలుగు భాష పరిరక్షణ, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సిద్దిక్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రసంగాలు, వ్యాసరచన, పద్యపఠనం, నృత్య ప్రదర్శనలు నిర్వహించి సభికులను అలరించారు. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లవకుమార్, విజయ భాస్కర్ రెడ్డి, వెంకటరమణ, భార్గవి, సిద్దిక్, కనకసభాపతి తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

- ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ



ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె

స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఎన్ఎస్ఎస్, వ్యాయామ విభాగాలు, మై భారత్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషశ్రీ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని, తెలుగు భాష ఔన్నత్యానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ విజయాలను, క్రీడల ప్రాధాన్యాన్ని తెలియజేశారు. విద్యార్థులు తెలుగు భాష, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా పోటీలు, క్విజ్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. సాజియా బేగం, అకడమిక్ కోఆర్డినేటర్ ఎస్. నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎ. కుమార్ రాజా, జనార్దన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మై భారత్ కోఆర్డినేటర్ సుబ్బయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

- విద్యార్థులకు నగదు బహుమతులు



ప్రజా భూమి ప్రతినిధి-చక్రాయపేట

మండలంలోని ఉప్పలవాండ్లపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. అనంతరం మండల ఎంపీడీవో శివారెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం విశిష్టతను వివరించారు. దేశ భాషలందు తెలుగు లెస్స అనే గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మండల పరిధిలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు తెలుగు తల్లి, గిడుగు రామమూర్తి చిత్రాలను చిత్రలేఖనం ద్వారా ఆకట్టుకునేలా చిత్రీకరించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ మాస్టర్ కేవీ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.